మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130


నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★


**ఎల్ఆర్ఎస్‌పై ఫీ రాయితీ గడువు ముగిసింది!**

• రాయితీ పొడిగింపుపై రేపు నిర్ణయం

లోపలి పేజీల్లో

**జిహెచ్‌ఎంసిలో నేటి నుంచి ఎర్లీబర్డ్ పథకం**

• ముందస్తు ఆస్తిపన్ను చెల్లిస్తే పన్నులో 5 శాతం రాయితీ


సంపుటి 08, సంచిక: 121 | మంగళవారం | 01-04-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00



## హెచ్‌సిఎ- ఎస్ఆర్‌హెచ్ వివాదం
# విజిలెన్స్ విచారణ

• ఫ్రీ పాస్ టికెట్లపై ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బంది పెడితే చర్యలు • సిఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక

ప్రజాపక్షం/హైదరాబాద్

ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ల ఫ్రీ పాస్ టికెట్ల విషయంలో సన్‌రైజర్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యాన్ని ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ), సన్ రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసిన హెచ్‌సిఎ పై సీరియస్ అయ్యారు. ఈ అంశంపై ఇప్పటికే వివరాలు సేకరించిన సిఎం.. దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. దర్యాప్తు తర్వాత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇలాంటి తరువాయి 2లో

## బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం
# చీఫ్‌గా ఐజి రమేష్



• డిజిపి జితేందర్ ఉత్తర్వులు జారీ
• 90 రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

బెట్టింగ్ యాప్స్‌పై సిఎం ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డిజిపి డాక్టర్ జితేందర్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను నియమించారు. ఈ మేరకు డిజిపి జితేందర్ అందుకు సంబంధించి ఉత్త ర్వులను సోమవారం జారీ చేశారు. ఇప్పటికే బెట్టింగ్‌కు సంబంధించి పంజగుట్ట, మియాపూర్ పోలీసు స్టేషన్‌లలో నమోదైన రెండు కేసులను సిట్‌కు బదిలీ కానున్నాయి. అదేవిధంగా సిట్ చీఫ్‌గా ఐజి రమేష్, సభ్యులుగా ఎస్‌పి, అదనపను ఎస్‌పిలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, చంద్రకాంత్, శంకర్‌లకు నియమించా రు. బెట్టింగ్స్ యాప్స్ వ్యవహారంపై రానున్న 90 రోజుల్లో ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయాలని డిజిపి జితేందర్ సిట్ బృందాన్ని ఆదేశించారు. కేసుల దర్యాప్తునకు అవసరమైన ఇతర అధికారులను సిట్ ఎంపిక చేసుకోనుంది. అందులో తరువాయి 2లో

## హీటెక్కిన హెచ్‌సియు
# భూవివాదం



• యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన
• రంగంలోకి దిగిన పోలీసులు
• పరస్పర విరుద్ధంగా విద్యార్థుల వాదనలు, ప్రభుత్వ జిఒలు

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములు అమ్మాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా గత కొంత కాలంగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. యూనిర్సిటీ క్యాంపస్ లోపలే ప్రతీ రోజూ విద్యార్థులు తెలుపుతున్న నిరసనలు తాజాగా తారాస్థాయికి చేరాయి. జెసిబిలు క్యాంపస్ లోపలికి రావడం, వివాదాస్పద భూముల్లో చెట్లను తొలగించేందుకు సిద్ధమవ్వడంతో ఆదివారం విద్యార్థులు అడ్డుకున్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీగా చేరుకున్న విద్యార్థులు జెసిబిలను వెనక్కు పంపే ప్రయత్నం చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. విద్యార్థులను బలవంతంగా అదుపులోకి తీసుకుని, పోలీసు వాహనాల్లో మాదాపూర్ పోలీ స్టేషకు తరలించారు.

**వివాదానికి కారణాలేంటి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సియు)భూముల వివాదంపై విద్యార్థుల వాదనలు ఒకలా ఉంటే, ప్రభుత్వం జిఒలు, నిర్ణయాలు తరువాయి 2లో



### టిజిఐఐసి ప్రకటనను ఖండించిన హెచ్‌సియు

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టిజిఐఐసి చేసిన ప్రకటనను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఖండించింది. ఈ మేరకు హెచ్‌సియు రిజిస్ట్రార్ ప్రకటన విడుదల చేశారు. 2024 జులైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని, ఇప్పటి వరకు భూమి ఎలా ఉందన్నదానిపై ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని అన్నా రు. హద్దులకు అంగీకరించినట్లు టిజిఐఐసి చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు భూమి సరిహద్దులు గుర్తించలేదు. దీనిపై హెచ్‌సియుకు సమాచారం ఇవ్వలేదు. ఆ భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని చాలా కాలంగా కోరుతున్నాం. భూమి కేటాయించడంతోపాటు పర్యావరణం, జీవ వైవిద్యాన్ని కాపాడాలని మరోసారి కూడా ప్రభుత్వాన్ని కోరతాం అని హెచ్‌సియు రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

# ఆ 400 ఎకరాలు ప్రభుత్వ భూమే

• ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదు • ఆ భూమి యజమాని తానేనని న్యాయస్థానం ద్వారా తెలంగాణ ప్రభుత్వం నిరూపించుకుంది • వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవు • అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదు • ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన

ప్రజాపక్షం / హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్య హక్కు తనదేనని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. '2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుంది. ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు లేదు. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదు. ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుత ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల (రియల్ ఎస్టేట్) ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు'' అని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

**కొన్ని మీడియా సంస్థల్లో తప్పుడు ప్రచారం.. వాస్తవాల వెల్లడి**

కంచె గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25 లోని 400 ఎకరాల భూమికి సంబంధించి కొన్ని మీడియా తరువాయి 2లో




03

**రెడ్‌క్రాస్ సొసైటీ సేవలకు చెదలు!**

• రాష్ట్రంలో సేవను పక్కనబెట్టి పదవుల కోసం పాకులాట...
• మూడేళ్లుగా అచేతనావస్థలో రెడ్‌క్రాస్ కార్యకలాపాలు
• చైర్మన్ పదవి మరోమారు పొడిగింపునకు ప్రయత్నాలు



03

**ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీలు పెంపు**

• నేటి నుంచి అమల్లోకి రానున్న పెరిగిన ఛార్జీలు
• కిలోమీటరుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు పెంపు
• ఓఆర్ఆర్‌పై టోల్ వసూలు చేస్తోన్న ఐఆర్‌బి ఇన్‌ఫ్రా

**ప్రార్థనలు చేస్తూనే 700 మంది సజీవ సమాధి**

05


## రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

• ద్రోణి ప్రభావంతో పలు చోట్ల వడగండ్ల వానలు
• హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక
• ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన అధికా రులు

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికా రులు హెచ్చరించా రు. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నా రు. మంగళవారం నుంచి వచ్చే నాలుగు రోజులు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని తరువాయి 2లో



## సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు

• ఏప్రిల్ నుంచి జూన్ వరకు నమోదు
• మధ్య, తూర్పు, వాయువ్య ప్రాంతాల్లో హీట్‌వేవ్
• భారతీయ వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరిక

**న్యూఢిల్లీ :** ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశవ్యాప్తంగా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు భారతీయ వాతావరణ శాఖ (ఐఎండి ) సోమవారం తీవ్ర హెచ్చరిక చేసింది. మధ్య, తూ ర్పు, వాయువ్య ప్రాంతాల్లో హీట్‌వేవ్ మరింత ఎక్కువగా ఉంటుందని ఐఎండి పేర్కొన్నది. పశ్చిమ, తూ ర్పు భారతంలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నార్మల్‌గా ఉంటాయని ఐఎండి తరువాయి 2లో



## ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మారణహోమాన్ని ముగించాలి



• మూడు 'సి'లు దేశ విద్యావ్యవస్థను వెంటాడుతున్నాయి
• కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఉద్ఘాటన

**చండీగఢ్ :** మోడీ ప్రభుత్వ విద్యా విధానాన్ని కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తీవ్రంగా విమర్శించారు. దాని ప్రధాన ఎజెండా అధికార కేంద్రీకరణ, వాణిజ్యీకరణ, ప్రైవేట్ రంగానికి పెట్టుబడులను అవుట్‌సోర్సింగ్ చేయడం, పాఠ్య పుస్తకాల మతతత్వీకరణ (3సి) అని ఆరోపించారు. ఈ మూడు 'సి'లు నేడు భారతీయ విద్యను వెంటాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఈ 'మారణ హోమం' ముగియాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ ఒక వ్యాసంలో ఉద్ఘాటించారు. హైప్రొఫైల్ జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020 ప్రవేశపెట్టడం వల్ల భారతదేశ చిన్నారులు, యువత విద్య పట్ల తీవ్ర ఉదాసీనతతో ఉన్న ప్రభుత్వ వాస్తవికతను దాచిపెట్టిందని ది హిందూలో 'ఈ రోజు భారతీయ విద్యను వెంటాడే '3సి' లు అనే వ్యాసం లో సోనియాగాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వ ట్రాక్ రికార్డ్ విద్యలో మూడు ప్రధాన ఎజెండా అంశాలను విజయవంతంగా అమలు చేయడంపై మాత్రమే శ్రద్ధ వహిస్తుందని నిరూపితమైందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో అధికార కేంద్రీకరణ విద్యలో పెట్టుబడులను ప్రైవేట్ రంగానికి వాణిజ్యీకరణ, అవుట్‌సోర్సింగ్ చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు, సంస్థల మతతత్వీకరణ' చేయడమే అని ఆమె అన్నారు. గత 11 సంవత్సరాలుగా 'అదుపులేని కేంద్రీకరణ' ఈ ప్రభుత్వ పనితీరుకు ప్రధాన గుర్తింపుగా ఉందని, అయితే అత్యంత హానికరమైన పరిణామాలు విద్య రంగంలోనే ఉన్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర తరువాయి 2లో

## స్వతంత్ర గుర్తింపు, కార్యకలాపాలకు ప్రాధాన్యం

**సిపిఐ(ఎం) 24వ మహాసభకు ముందు సందేశంలో ప్రకాశ్ కారత్ వక్కాణింపు**

(పరిశీలకుడు)



కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) 24వ జాతీయ మహాసభ ఏప్రిల్ 2 నుంచి 6వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలో జరుగనుంది. మహాసభ తేదీలు, ప్రదేశం నిర్ణయమైనాక సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిలు సీతారాం ఏచూరి 2024 సెప్టెంబర్‌లో మరణించిన కారణంగా ప్రధాన కార్యదర్శి లేకుండానే పార్టీ మహాసభ జరుపుకుంటోంది. అయితే పూర్వ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్‌ను 'సమన్వయకర్త' గా కేంద్ర కమిటీలు నియమించినందున ఆయన సార ధ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 'పార్టీ స్వతంత్ర బలం పెంచుకోవటం అవసరం, అత్యంత కీలకం' అనే అంశంపై మహాసభ చర్చిస్తుంది. 'పార్టీ స్వతంత్ర బలం వృద్ధి చెందనిదే బిజెపి—ఆర్ఎస్ఎస్ శక్తులను సమర్ధవంతంగా ఎదుర్కోలేము' అని ప్రకాశ్ కరాత్ తమ పత్రిక 'పీపుల్స్ డెమొక్రసీ'లో రాసిన సందేశంలో పేర్కొన్నారు.'హిందూత్వ నయా ఉదారవాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు విజయవంతం కావటానికి సిపిఐ(ఎం), వామపక్షపార్టీల సొంతబలం పెరగటం అవసరం' అని సిపిఐ(ఎం) పార్టీ కాంగ్రెస్‌కు మహాసభ సమర్పించే ముసాయిదా రాజకీయ తీర్మా నం పేర్కొన్నట్లు కరాత్ తమ సందేశంలో ఉట్టంకించారు. కేరళలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ప్రాముఖ్యత, అది ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గూర్చి ప్రస్తావించిన కరాత్, ఒకప్పుడు సిపిఐ (ఎం)కి అత్యంత బలమైన పశ్చిమ బెంగాల్‌లో సిపిఐ(ఎం)ని పునరుజ్జీవింపజేసే ప్రణాళిక గూర్చి ఏమీ వెల్లడించలేదు. బెంగాల్‌లో రెండు దశాబ్దాలకుపై గా సాగించిన అధికారాన్ని 2011లో తృణమూల్ కాంగ్రెస్‌కు కోల్పోయిన తదుపరి సిపిఐ(ఎం) ఓటింగ్ శాతం ప్రతి ఒక్క ఎన్నికకూ తగ్గుతూ కనీస స్థాయికి పడిపోయింది. తృణమూల్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో కలిసి పోటీచేసినా వ్రతం చెడ్డా ఫలితం దక్కని చందమైంది. అందువల్ల రాష్ట్రంలో సిపిఐ(ఎం) అనుసరించాల్సిన పంథాపై రాష్ట్ర పార్టీలో ఏకాభిప్రాయం తరువాయి 2లో





### ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎదు రుకాల్పులు
## దంతెవాడలో మహిళా మావోయిస్టు హతం

• దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుకగా గుర్తింపు • ఆమె తలపై ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలలో కలిపి రూ.45 లక్షల రివార్డు • వివరాలు వెల్లడించిన దంతెవాడ ఎస్‌పి గౌరవ్ రాయ్ • జనగామ జిల్లా కడవెండిలో విషాద ఛాయలు

ప్రజాపక్షం/భద్రాచలం / దంతెవాడ

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎద రు కాల్పుల్లో ఓ మహిళా మావోయి స్టు నేత మృతి చెందా రు. దంతెవాడ బిజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని నెల్గడ, ఇకెలి, టెల్నార్ గ్రామాల మధ్య ఉన్న అట వీ కొండర్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈమె దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు, తరువాయి 12లో

## వివాహితపై సామూహిక అత్యాచారం

**నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేట గ్రామంలో ఘటన**

ప్రజాపక్షం/ఊర్కొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయందగ్గర వివాహితపై ఎనిమిదిమంది సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈవిషయంపై అదనపు ఎస్‌పి సిహెచ్‌రాజేశ్వర్‌తో కలిసి నాగర్‌కర్నూల్ ఎస్‌పి వైభవ్‌గైక్వాడ్ రఘునాథ్ సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఊర్కొండ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఊర్కొండపేట దేవాలయం సమీపంలో సామూహిక అత్యాచారం తరువాయి 12లో

## ఆస్తిపన్ను వసూళ్లలో జిహెచ్‌ఎంసి రికార్డు

• మొదటిసారి రూ.2 వేల కోట్ల మైల్ రాయిటిన వైనం
• సోమవారం రాత్రి 8 గంటల వరకు రూ.2028 కోట్లు
• గత సంవత్సరం రూ.1918 కోట్లు
• జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ ఇలంబర్తి

ప్రజాపక్షం/హైదరాబాద్




తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి)కు కాస్త ఊరట లభించింది. ఆస్తిపన్ను వసూళ్లలో గతంలో ఉన్న రికార్డులను బ్రేక్ చేసింది. 2024—25 ఆర్థిక సంవత్సరానికిగాను ఏకంగా రూ.2028 కోట్లు వసూలయ్యింది. జిహెచ్‌ఎంసి 2024—25 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న రూ.2వేల కోట్ల లక్ష్యానికి చేరుకుంది. మార్చి నెలలోనే దాదాపు రూ.495 కోట్లు ఆస్తిపన్ను ద్వారా జిహెచ్‌ఎంసికి సమకూరింది. జిహెచ్‌ఎంసి చరిత్రలోనే రూ.2 వేల కోట్ల మైల్ రాయిని దాటం మొదటిసారి కావ డం విశేషం. గత సంవత్సరం రూ.1918 కోట్లు వసూలైంది. ఆస్తిపన్ను వసూళ్ల కోసం జిహెచ్‌ఎంసి తరువాయి 12లో

## మళ్ళీ అధ్యక్షుడినవుతా

• అందుకు మార్గాలున్నాయ్ • నేను జోక్ చేయడం లేదు : ట్రంప్



**వెస్ట్‌పామ్ బీచ్ :** 'జోక్ కాదు, మళ్ళీ దేశాక్షుడినవుతా, అందుకు తగిన మార్గాలున్నాయి' అని అమెరికా అధ్యక్షుడు డోనాల్ ట్రంప్ అన్నా రు. అమెరికా రాజ్యాంగ సవరణ ప్రకారం ఆ దేశంలో ఏ పార్టీకి చెందినవారైనా రెండుసార్లు మాత్రమే అధ్యక్షపదవీ బాధ్యతలు చేపట్టేందుకు అవకాశం ఉంది. కానీ తాను మూడోసారి కూడా దేశాధ్యక్ష పదవిని అధిష్టించి ప్రజలకు సేవ చేసేందుకు ప్రయత్నం చేస్తానని ట్రంప్ తాజాగా ప్రకటించారు. 22వ సవరణ ప్రకారం మూడోసారి పదవీ బాధ్యతలు చేపట్టేందుకు ఎవరికీ అవకాశం లేదని రాజ్యాంగం అడ్డుకున్నాసరే అందుకు తగిన మార్గాలు నాదగ్గర ఉన్నాయి అని ట్రంప్ అన్నారు. వెస్ట్‌పామ్ బీచ్‌లోని తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## 23 మందితో సిరియా కొత్త మంత్రివర్గం



**డమాస్కస్ :** సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ షారా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వంలో ఒక మహిళ సహా 23 మంది మంత్రులు ఉన్నారు. ఐతే అల్ షారా ఈ మంత్రివర్గంలో ప్రధానమంత్రి బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మంత్రివర్గంలో ఉన్నవారంతా టెక్నోక్రాట్లు, మాజీ అస్సాద్ ప్రబుత్వ వ్యతిరేకులు. సిరియాలో మైనారిటీ వర్గాలు కూడా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించారు. క్రైస్తవ మతానికి చెందిన ఏకైక మహిళామంత్రి సోషల్ ఎఫైర్స్, కార్మిక వ్యవహారాలను చూస్తారు. ఈ కొత్త మంత్రివర్గంలో ఖుర్దులు ఎవరూ లేరు. ఈశాన్య సిరియాలోని ఖుర్దిష్ అటాన మీతో అల్‌షారా ప్రభుత్వానికి మార్చి 10న ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఖుర్దిష్ పౌరులను, సైనిక సంస్థలను దేశంలో ఒకభాగంగా కలుపుకోవాల్సి ఉంటుంది. ఒప్పందం జరిగిన తర్వాత కూడా ఖుర్దిస్టులకు మంత్రివర్గంలో చోటు లభించలేదు. దీంతో సిరియాలో అస్థిరపరిస్థితులను కొత్త ప్రభుత్వం చక్కబెట్టగలదా?లేదా? అనే విషయంపై మధ్యాసియా వ్యవహారాల నిపుణుడు రుస్లాన్ సులేమానోవ్ తీవ్ర సందేహం వ్యక్తం చేశారు.

## లీపెన్‌కు ఐదేళ్ళు రాజకీయ బహిష్కరణ!



**పారిస్ :** ఫ్రాన్స్‌లో పచ్చిమితవాద నేషనల్ ర్యాలీ (ఆర్ఎన్) పార్టీ నాయకురాలు మెరైన్ లీపెన్ (57) నిధుల దుర్వినియోగం కేసులో దోషిగా తేలారు. సోమవారం ఉదయం ఆమె పారిస్‌లో కోర్టు ఎదుట హాజరయ్యారు. నేషనల్ ర్యాలీ పార్టీకి నిధులు సమకూర్చడంకోసం ఆమె యూరోపియన్ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు నిజమని రుజువయ్యాయి. దీనిఫలితంగా ఐదేళ్ళపాటు ఆమెను రాజకీయ జీవితం నుండి బహిష్కరించే అవకాశం ఉంది. 2027లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆమెకు అర్హత లేకపోవచ్చు. ఇప్పటికే ఫ్రాన్స్‌లో మూడుసార్లు అమె అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. యూరోపియన్ పార్లమెంటుకోసం ఖర్చుచేసేందుకు సమకూర్చిన నిధులను ఆమె తన సొంతదేశం ఫ్రాన్స్‌లో తన ఆర్ఎన్‌పార్టీకోసం దుర్వినియోగం చేశారు. ఈ కేసులో ఆమెతోపాటు మరో 24 మంది పార్టీ నాయకులు కూడా ఈ కేసులో సహనిందితులుగా ఉన్నారు. లీపెన్‌కు కేవలం 2.50 లక్షల పౌండ్ల జరిమానా, జైలు జీవితం మాత్రమే కాకుండా, ఐదేళ్ళు రాజకీయ జీవిత బహిష్కారం కూడా విధించాల్సి ఉంటుందని ప్రాసిక్యూటర్లు గత ఏడాది పేర్కొన్నారు. ఐతే ఆమెకు ఎంత శిక్ష పడుతుందన్న విషయం ఇంకా ఖరారు చేయలేదు. గత ఏడాది జరిగిన విచారణ సందర్భంగా తాను ఎలాంటి నిధుల అవకతవకలకూ పాల్పడలేదని లీపెన్ కోర్టులో వాదించారు. గత ఏడాది నవంబరులో ఈ కేసులో వాదోపవాదాలు ముగిశాయి. తనకు నిజంగా శిక్ష ఖరారైతే అది తనకు రాజకీయ మరణమే అవుతుందని ఆనాడే లీపెన్ వ్యాఖ్యానించారు. 2011, 2015 సంవత్సరాలలో ''ప్రపంచాన్ని ప్రభావితం చేసిన 100 మంది ప్రముఖుల జాబితాలో లీపెన్ కూడా స్థానం సంపాదించుకున్నారు. 30 ఏళ్ళ వయసులోనే ఆమె రీజినల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2017,2022 లలో అధ్యక్ష పదవికోసం ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌పై పోటీపడి ఓడిపోయారు. ముస్లింలు ఫ్రాన్స్ వీధులను ఆక్రమించి ప్రార్థనలు చేస్తున్నారంటూ ఈ పరిస్థితిని రెండో ప్రపంచ యుద్ధంలో నాజీల ఆక్రమణగా అభివర్ణించడంతో ఆమె ఒక్కసారిగా ప్రపంచం దృష్టికి వచ్చారు.

# రియాద్‌లో మరో విడత అమెరికా – రష్యా చర్చలు

వీలైతే మళ్ళీ ట్రంప్– పుతిన్ ఫోన్ సంభాషణ

ట్రంప్ హెచ్చరికపై రష్యా ప్రతిస్పందన







**మాస్కో :** అమెరికా–రష్యా ఆర్థిక సంబంధాలను విస్తృతం చేసుకోవడంతోపాటు ఉక్రేన్ యుద్ధ సమస్యపై ఏప్రిల్ 15వ తేదీ తర్వాత సౌదీ అరేబియా నగరం రియాద్‌లో మరో విడత చర్చలు జరుగుతాయని రష్యా అధికార ప్రతినిధులు ప్రకటించారు. ఉక్రేన్‌తో కాల్పుల విరమణకు అంగీకరించకపోతే రష్యా నుండి చమురు దిగుమతి చేసుకునే దేశాలపై భారీగా 50 శాతం మేరకు సుంకాలు విధిస్తామని, తన మన అనే భేదం లేకుండా అన్ని దేశాలపైనా సుంకాలభారం వేస్తామని ట్రంప్ రెండు రోజులక్రితం హెచ్చరించారు. పుతిన్‌పై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని వార్తలు వెలువడిన తర్వాత రష్యా అధికార ప్రతినిధులు దీ్మత్రీ పెస్కోవ్, కిరిల్ దీ్మత్రియేవ్‌లు స్పందించారు. ట్రంప్ హెచ్చరికపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దీ్మత్రీ పెస్కోవ్ సోమవారంనాడు స్పందిస్తూ, ''ఆ పనిమీదే ఉన్నాం, ప్రాథమికంగా అమెరికాతో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను పరిష్కరించుకునే పనిలో ఉన్నాం, గతంలో అమెరికా ప్రభుత్వాధినేత వైఖరివల్ల రష్యాతో సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి, వాటిని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉంది, ఉక్రేన్‌లో శాంతి ప్రక్రియతోపాటు అనేక కోణాలలో వివిధ అంశాలకు సంబంధించిన సమస్యలపై మేం పనిచేస్తున్నాం'' అని పెస్కోవ్ చెప్పారు. మీలైతే రెండు దేశాధినేతలమధ్యా మరో విడత ఫోన్ సంభాషణ జరుగుతుంది, ప్రత్యక్ష చర్చలు కూడా జరుగుతాయి'' అని పెస్కోవ్ చెప్పారు. ''ఈ విషయంలో మీకు చెప్పదగినంత కీలక సమాచారం మా దగ్గర లేదు, ఎందుకంటే ఈ వ్యవహారాలో చాలా సంక్లిష్టత ఉంది, అందువల్ల ఈ ప్రక్రియ చాలా ఆలస్యం అవుతోంది, అవసరమైతే ట్రంప్‌తో పుతిన్ మళ్ళీ ఫోన్‌లో మాట్లాడతారు'' అని పెస్కోవ్ చెప్పారు. అదేవిధంగా రష్యా ప్రత్యక్ష పెట్టుబడుల నిధి (ఆర్‌డిఐఎఫ్) సి ఇ ఓ కిరిల్ దీ్మత్రియేవ్ సోమవారంనాడు 'ఇజ్వెస్తియా' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రష్యాలో ఉన్న అమూల్యమైన ఖనిజ సంపదను వెలికితీసేవిషయంపై అమెరికా చూపిస్తున్న ఆసక్తికి రష్యా కూడా మద్దతు తెలియజేసిందన్నారు. రష్యాలోని మారుమూల ప్రాంతాలలో ఉన్న ఈ అమూల్య నిక్షేపాలను వెలికితీసేందుకు భారీస్థాయిలో పెట్టుబడులు అవసరం అవుతాయి. రష్యాలో ఉన్న అమూల్యమైన ఖనిజవనరుల వెలికితీత ప్రాజెక్టులపై అమెరికా–రష్యా చర్చలు ప్రారంభించాయని దీ్మత్రియేవ్ చెప్పారు. బలమైన ఒప్పందాలు చేసుకునేందుకు అమెరికా కంపెనీలు ఇప్పటికే ఆసక్తి చూపించాయని ఆయన అన్నారు.రష్యాలో ఖనిజనిక్షేపాలను వెలికితీసే ప్రాజెక్టులపట్ల ట్రంప్ ఇప్పటికే చాలా ఆసక్తి చూపించారు. ఐతే ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళేందుకు మధ్యలో ఉన్న ఆటంకాలను కూడా తొలగించుకోవాల్సిన అవసరం ఉందని కూడా ఆయన అన్నారు. ఈ సహకారాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు అనేక ఆటంకాలు వస్తున్నాయి. ఇందులో ముఖ్యమైనది రష్యాపై విధించిన ఆంక్షలు, ఉక్రేన్‌కు రష్యా తన సహకారాన్ని కొనసాగిస్తూ ఉండటం. ఇక రెండో అంశంరష్యాలో డిపాజిట్లు చేసేందుకు అమెరికా కంపెనీలకు ఆ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం. ఇక మూడో ముఖ్యమైన అంశం ఈ విధమైన ప్రాజెక్టులు ఎంతో ఖరీదైనవికాగా, వాటిని అమలు చేయడానికి సుదీర్ఘసమయం కూడా పడుతుందని ఆయన అన్నారు.

## ఆయుధాలు వదిలేస్తే గాజా నుండి వెళ్ళనిస్తాం

హమాస్ నేతలకు నేతన్యాహూ హెచ్చరిక



**గాజా :** ఆయుధాలు వదిలేస్తే హమాస్ నాయకులు సురక్షితంగా గాజా నుండి బయటకు వెళ్ళేందుకు సహకరిస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నేతన్యాహూ ప్రకటించారు. ఐతే ముందుగా హమాస్ ఉగ్రవాదులు ఆయుధాలు స్వాధీనం చేయాలని, మిగిలిన బందీలను విడుదల చేయాలని షరతు విధించారు. హమాస్ నాయకులమధ్య విబేదాలు మొదలయ్యాయనీ, కొందరు యుద్ధం చేయాలనీ, మరికొందరు యుద్ధం చేయకూడదనీ వాదులాడుకుంటున్నారనీ, హమాస్‌పై ఇజ్రాయెల్ చేసిన సైనిక ఒత్తిడి బాగా పనిచేసిందని నేతన్యాహూ అన్నారు. హమాస్ నాయకులందరూ ఆయుధాలు అప్పగించి సురక్షితంగా గాజా నుండి బయటకు వెళ్ళిపోయేందుకు మేం సహకరిస్తాం, గాజా స్ట్రిప్‌కు సాధారణ భద్రత కల్పిస్తాం, ఆ బాధ్యతలు మేం తీసుకుంటాం, డోనాల్డ్ ట్రంప్ చెప్పిన ప్రణాళిక అమలు చేసేందుకు సహకరిస్తాం అని నేతన్యాహూ చెప్పారు. తాము చేస్తున్న సైనిక,దౌత్యపరమైన ఒత్తిడి బాగా పనిచేస్తోందన్నారు. అదేవిధంగా రఫాను ఖాళీ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 18న కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించి తిరిగి యుద్ధం ప్రారంభించింది. గాజాలోకి ఆహారం రానియ్యకుండా అడ్డుకుంది. ఇదిలా ఉండగా, గాజాలో గడచిన 48 గంటల్లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో సుమారు 80 మంది మరణించారు. ఒక్క ఆదివారంనాడు జరిపిన దాడుల్లోనే 64 మంది పాలస్తీనియన్లు మరణించారు. దక్షిణ గాజా రఫా సమీపంలో ఎమర్జెన్సీ సహాయ బృందాలకు చెందిన వాహనం ఇజ్రాయెల్ దాడుల్లో దగ్ధమైన వారం తర్వాత పాలస్తీనా రెడ్‌క్రెసెంట్ సొసైటీ సభ్యులు దానిని స్వాధీనం చేసుకున్నారు. ఆందులోంచి 15 మంది మృతదేహాలను వెలికితీశారు. వీరిలో ఒక ఐక్యరాజ్యసమితి ఉద్యోగి కూడా ఉన్నారు.

## కార్యకలాపాలకు ప్రాధాన్యత
(మొదటి పేజీ తరువాయి)

లేదు. ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి ఎదిగి మతోన్మాద రాజకీయాలతో తృణమూల్ కాంగ్రెస్‌ను సవాలు చేస్తూ ఉండగా, సిపిఐ(ఎం) శాసనసభలో ప్రాతినిధ్యమేలేని స్థితి బాధాకరమైంది. ఈ పరిస్థితుల్లో పార్టీని పునరుజ్జీవింపజేయటం సులభమైన పనికాదు. పార్టీలో పూర్తి ఏకాభిప్రాయంతో, ఇతర వామపక్ష పార్టీలను కలుపుకుని నెమ్మదిగా, నిలకడగా ముందుకు సాగాలి. ఈ క్రమంలో బిజెపి–ఆర్ఎస్ఎస్ మతోన్మాద–ఫాసిస్టు తరహా విధానాలను, పోకడలను సరిగ్గా అంచనా వేయటం కూడా అవసరం. పశ్చిమ బెంగాల్‌ను బట్టే త్రిపుర వామపక్ష రాజకీయాలు ఉంటాయి. అందువల్ల బెంగాల్‌లో సిపిఐ(ఎం) రాజకీయ పంథాకు కచ్చితమైన మార్గదర్శకం చూపగలిగింది పార్టీ కాంగ్రెస్సే. పార్టీ బలోపేతం కావాలంటే పునాదివర్గాల్లో పనిచేయాలని కరాత్ అన్నారు. రాజకీయ పంథాపై ఏకీభావం, సంపూర్ణ విశ్వాసం లేనప్పుడు పడికట్టు పదాలతో కూడిన తీర్మానాలు ఫలితమివ్వవు.ఎన్నికల అవగాహనలు, అలయెన్స్‌ల అవసరాన్ని కరాత్ నిరాకరించలేదు. అయితే ''స్వతంత్ర రాజకీయ ప్రచారాందోళనపై అధిక శ్రద్ధ పెట్టాలి. పార్టీ ప్లాట్‌ఫాం(రాజకీయ పంథా) చుట్టూ ప్రజా సమీకరణలు నిర్వహించాలి. ఎన్నికల అవగాహనలు, లేదా పొత్తుల పేరుతో మన స్వతంత్ర రాజకీయ గుర్తింపును మసకబారనీయకూడదు''అని కారత్ అన్నారు.ఇండియా బ్లాక్ వంటి లౌకిక ప్రతిపక్ష శక్తుల విశాల వేదిక కొనసాగింపుకోసం పార్టీ కృషి చేస్తుందని కారత్ చెప్పారు.''మేము ఎల్లప్పుడూ ప్రజల సమస్యలకోసం పోరాడుతాం. అయితే బిజెపి మరొక బూర్జువా రాజకీయ పార్టీ వంటిది కాదన్నది కూడా మాకు తెలుసు. అది ప్రజలను విభజించే భావజాలంతో పనిచేస్తున్నది. దాన్ని ఓడించటానికి మేము సైద్ధాంతిక పోరాటం జరపాలి'' అన్నారు పోలిట్‌బ్యూరో సభ్యుడు జి.రామకృష్ణన్.

## అధిక ఉష్ణోగ్రతలు
(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. కనిష్ట ఉష్ణోగ్రతలు అనేక ప్రాంతాల్లో సాధారణం కన్నా అధికంగా ఉండనున్నట్లు భారతీయ వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు .. ఉత్తర, ఈశాన్య భారత్‌లోని కొన్ని ప్రాంతాలతో పాటు సెంట్రల్ ఇండియా, వాయువ్య భారతంలో రెండు లేదా నాలుగు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రత దినాలు నమోదు కానున్నట్లు తెలిపారు. సాధారణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు భారత్‌లో నాలుగు నుంచి ఏడు హీట్‌వేవ్ డేస్ ఉంటాయని, ఈసారి ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు చెప్పారు. వాయువ్య ప్రాంతంలో ఈసారి హీట్‌వేవ్ రోజుల సంఖ్య రెట్టింపు కానున్నట్లు ఐఎండి అధికారి తెలిపారు. రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, చత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో పాటు కర్నాటక ఉత్తర ప్రాంతంలో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఈ వేసవి కాలంలో దేశవ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ పెరగనున్నట్లు మహాపాత్ర తెలిపారు. హీట్‌వేవ్ అధికంగా ఉండే కారణంగా.. ఈ సీజన్‌లో సుమారు 10 శాతం వరకు విద్యుత్తు డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. గత ఏడాది మే 30వ తేదీన దేశవ్యాప్తంగా 250 గిగావాట్ల వినియోగం జరిగిందని, ఇది 6.3 శాతం ఎక్కువ అని తెలిపారు.

## విజిలెన్స్ విచారణ
(మొదటి పేజీ తరువాయి)

చర్యలను ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. దీంతో ఈ అంశంపై విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి విచారణ చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా.. ''పన్నెండేళ్లుగా హెచ్‌సిఎతో కలిసి పనిచేస్తున్నాం.. కానీ, గత రెండు సీజన్ల నుంచి తమకు చాలా వేధింపులు ఎదురవుతున్నాయి. ఒప్పందం ప్రకారం ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరిగే సమయంలో హెచ్‌సిఎకు 10శాతం (3900) కాంప్లిమెంటరీ టికెట్లు కేటాయిస్తున్నాం.. 50సీట్ల సామర్థ్యం ఉన్న ఎఫ్12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు కూడా ఇస్తున్నాం. కానీ, ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమే అని పేర్కొంటూ, అదనంగా మరో బాక్స్‌లో 20 టికెట్లు కేటాయించాలని అడిగారు. దీనిపై తర్వాత మాట్లాడుకుందామని చెప్పినా వినడం లేదు. టికెట్లు ఇస్తేగానీ బాక్స్‌లు తెరవమంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు భరించడం మా వల్ల కాదు.. హైదరాబాద్ నుంచి వెళ్లిపోతాం'' అంటూ ఇటీవల సన్ రైజర్స్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ లేఖ విడుదల చేశారు. తాజాగా దీనిపై సిఎం రేవంత్ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు. కాగా, ఈ ఐపిఎల్ సీజన్లో భాగంగా ఇప్పటి వరకు హైదరాబాద్లో రెండు మ్యాచులు జరిగాయి. మొదటి మ్యాచ్లో సన్ రైజర్స్ జట్టు విజయం సాధించగా, రెండో మ్యాచ్‌లో ఓటమి పాలయ్యింది. ఇంకా నాలుగైదు మ్యాచులు హైదరాబాద్ మైదానం వేదికగా జరగాల్సింది ఉంది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హైచ్, హెచ్‌సిఎ మధ్య వివాదం చోటుచేసుకోవడం హాట్ టాపిక్గా మారింది.ఇదిలావుండగా ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం అధికారిక ఈమెయిల్స్ నుంచి హెచ్‌సిఎ అధికారిక ఈమెయిల్‌కు ఎలాంటి మెయిల్స్ రాలేదు, సోషల్ మీడియాలో, కొన్ని వెబ్సైట్లలో ప్రచారమవుతున్న వార్తల్లో వాస్తవం లేదని హెచ్‌సిఎ ఒక ప్రకటనలో తెలిపింది.

## భూవివాదం (మొదటి పేజీ త రువాయి)

మరోలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కంచె గచ్చిబౌలిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సియు) ఏర్పడినప్పుడు 2300 ఎకరాల భూములు యూనివర్సిటీ పరిధిలో ఉండేవి. ఆ తరువాత కాలంలో కొంత మేర ఆక్రమణలు పోగా ప్రస్తుతం యుజిసి లెక్కల ప్రకారం ప్రస్తుతం 1800 ఎకరాల భూములు మాత్రమే ఉన్నాయి. అయితే అందులో తాజాగా 400 ఎకరాలు తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ఇక యూనివర్సిటీకి మిగిలేది 1400 ఎకరాల భూములు మాత్రమే. ఈ భూముల్లో మష్ రూమ్ రాక్ వంటి రెండువేల సంవత్సరాల క్రితం చరిత్రాత్మక ఆనవాళ్లతో పాటు, జీవవైవిధ్యానికి ప్రతీకగా నిలిచిన ఈ భూములను ప్రభుత్వం ఐటీ సంస్థలకు కేటాయిచడం సరికాదంటూ విద్యార్థి సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు, ఇటీవల ఈ భూములు తెలంగాణ రాష్ట్ర మౌళిక సదుపాయాల సంస్థకు (టిజిఐఐసి) కేటాయిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒను రద్దు చేయాలంటూ యూనివర్సిటీ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హెచ్‌సియూకి పక్కనే ఆనుకుని ఉన్న ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రైవేట్ సంస్థలకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయ పోరాటం చేసి తిరిగి తెలంగాణ ప్రభుత్వం దక్కించుకుందని తెలిపా రు. భూముల వేలం, అక్కడ చేపట్టబోయే అభివృద్ధి పనులతో యూనివర్సిటీకి ఎలాంటి నష్టం వాటిల్లదన్నా రు. అభివృద్ధికి పనులకు ఇచ్చిన భూమిలో చె రువు లేదని స్పష్టం చేశా రు. అవసరం అయితే మరోసారి హెచ్‌సియూ భూములపై ప్రభుత్వం పున: పరిశీలన చేస్తుందని హామీ ఇచ్చా రు.

## చీఫ్‌గా ఐజి రమేష్ (మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక నిపుణులు, న్యాయ నిపుణులు, ఆడిటర్లు, ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను సిఐడి సిఐడి డిజి అనుమతితో సిట్ ని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది.కాగా, బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన 11 మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, సినిమా హీరోలు, హీరోయిన్‌లపై ఇటీవలే పంజాగుట్ట, మియాపూర్ పోలీసులు కేసులు నమోదు చేసి నోటీసులు అందజేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే నోటీసులు అందుకున్న పలువురు సెలబ్రిటీలు తమపై నమోదైన కేసులు కొట్టివేయాంటూ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా.. ధర్మాసనం వారిపై ఎఫ్ఐఆర్ ను కొట్టివేసేందుకు, దర్యాప్తుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. విచారణలో పిటిషనర్లు పోలీసులకు సహకరించాలని.. చట్ట ప్రకారం దర్యాప్తు కొనసాగించాలంటూ పోలీసులకు కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆన్లైన్ బెట్టింగ్ అంతర్జాతీయ నేరంగా మారిందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఈ నెల 26న అసెంబ్లీ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆన్లైన్ బెట్టింగ్, రమ్మీ పట్ల కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొబోతున్నట్లుగా వెల్లడించారు. బెట్టింగ్ యాప్స్ నిరోధానికి, నిషేధించేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర డిజిపి జితేందర్ బెట్టింగ్ యాప్స్ సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల బెట్టింగ్ యాప్స్ బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఆ 400 ఎకరాలు ప్రభుత్వ భూమే
(మొదటి పేజీ త రువాయి)

సంస్థల్లో వచ్చిన తప్పుదోవ పట్టించే కథనాలు తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టిజిఐఐసి) దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన వాస్తవాలు ప్రజల ముందుంచుతున్నట్లు తెలిపింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వేనంబర్ 25లోని 400 ఎకరాల భూమిని 2004, జనవరి 13వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధికి ఐఎంజి అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు మెమో నంబర్ 39612/ఎస్ఎస్ఎన్ /వి(2) 2003 ప్రకారం కేటాయించింది. ఐఎంజి అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ తన ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006 నవంబరు 21న నాటి రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెంబర్ 111080/ఎస్1/2003 ప్రకారం ఆ కేటాయింపును రద్దు చేసి ఎపి యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ శాఖకు దానిని కేటాయించింది. ఈ భూమి కేటాయింపులపై ఐఎంజి అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో 2006లో రిట్ పిటిషన్ నంబర్ 24781/2006 దాఖలు చేసింది. ఈ న్యాయపోరాటం సుదీర్ఘ కాలం కొనసాగింది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో (రిట్ పిటిషన్ నంబర్ 24781/2006) హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా 2024 మార్చి 7వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పును ఐఎంజి అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (సి) నంబర్ 9265/2024 ద్వారా సవాల్ చేసింది. ఈ పిటిషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడింది. 2024 మే 3వ తేదీన సుప్రీంకోర్టు ఐఎంజి అకడమీస్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది. టిజిఐఐసి విజ్ఞప్తి మేరకు శేరిలింగంపల్లి మండలం డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ రెవెన్యూ రికార్డుల ప్రకారం కంచె గచ్చిబౌలి సర్వే నెంబర్ 25లోని 400 ఎకరాలు కంచ అస్తబల్ పోరంబోకు సర్కారీ (అంటే ప్రభుత్వ భూమి ) అని నిర్ధారించారు. ఆక్రమణలకు గురికాకుండా తర్వాత అభివృద్ధి పనులకుగానూ ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని వారు సూచించారు. 2022, సెప్టెంబరు 14న జారీ చేసిన జిఓఎంఎస్ నంబర్ 571, రెవెన్యూ (అస్సైన్1) శాఖ ప్రకారం భూకేటాయింపులకు సంబంధించిన కొత్త విధానం ఆధారంగా కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలిచి హక్కులు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఐ అండ్ సి విభాగం 2024 జూన్ 19న సూచించింది. ఐటి, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు తమకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టిజిఐఐసి 2024 జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి హక్కులను టిజిఐఐసికి బదలాయిస్తూ 2024 జూన్ 24న ఉత్తర్వులు జారీచేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి 2024 జులై 1వ తేదీన టిజిఐఐసికి అప్పగించారు. తద్వారా 400 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనంలో ఉంది. కొన్ని మీడియాల్లో తప్పుడుగా వస్తున్నట్లు అటవీ భూమిగా లేదని రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టం చేసింది.

**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అధికారులతో సమన్వయంతోనే హద్దుల గుర్తింపు**

తమకు కేటాయించిన 400 ఎకరాల భూమికి సంబంధించిన ఉమ్మడి హద్దుల గుర్తింపునకు తమ అధికారులకు సహకరించాలని కోరుతూ టిజిఐఐసి సైబరాబాద్ జోనల్ మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు 2024 జులై 4వ తేదీన లేఖ రాశారు. టిజిఐఐసి అధికారులు తమ బృందంతో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌ను 2024 జులై 7వ తేదీన వ్యక్తిగతంగా కలిసి తమ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను ఆయనకు వివరించారు. సర్వే నిర్వహణ విషయంపై టిజిఐఐసి జోనల్ మేనేజర్ 2024 జులై 18న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ మెయిల్ registrar@uohyd.ac.inకు మెయిల్ చేశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ సమ్మతితోనే 2024 జులై 19న యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజినీర్, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ సమక్షంలో సర్వే జరిగింది. అదే రోజు హద్దులు నిర్ధారించారు. టిజిఐఐసి అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల్లో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. కొన్ని మీడియాల్లో వీటి విషయంలో తప్పుడు వార్తలు వస్తున్నాయి.

**రాళ్ల అమరిక, చెరువుల పరిరక్షణ**

''ఆ భూమిలో చేసిన సర్వేను పరిశీలించిన టిజిఐఐసి తాము చేసే లేఅవుట్‌లో మష్రూమ్ రాక్స్‌తో పాటు ఇతర రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను హరిత స్థలాలుగా (గ్రీన్ స్పేస్) పరిరక్షించాలని ప్రణాళిక సిద్ధం చేసింది. తర్వాత మాస్టర్ ప్లాన్‌లో ఆ ప్రాంతంలో సుస్థిరాభివృద్ధికి సమగ్ర పర్యావరణ యాజమాన్య ప్రణాళిక (ఈఎంపి) తయారు చేయాలని నిర్ణయించింది. పైన పేర్కొన్న అంశాలను గమనిస్తే టిజిఐఐసి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూములు ఆక్రమించలేదని, ఇప్పుడు ఉన్న జల వనరులు (లేక్స్), రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను దెబ్బతీయడం లేదని స్పష్టమవుతోంది. ఆ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకునేందుకు 2025 ఫిబ్రవరి 28న టిజిఐఐసి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్ఎఫ్‌పి) జారీ చేసింది. ప్రపంచస్థాయి ఐటి మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది'' ముఖ్యమంత్రి కార్యాలయం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేసింది.

## మారణహోమాన్ని ముగించాలి
(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాలలో విద్యా మంత్రులతో కూడిన సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (సిఎబిఇ) సెప్టెంబర్ 2019 నుండి సమావేశం కాలేదని ఆమె ఎత్తిచూపారు. ఎన్ఇపి–2020 ద్వారా విద్యలో ఒక నమూనా మార్పును స్వీకరించి అమలు చేస్తున్నప్పటికీ, ఈ విధానాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించడం సముచితమని ప్రభుత్వం ఒక్కసారి కూడా భావించలేదని ఆమె పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఉన్న అంశంపై కూడా తన సొంత వాదనను తప్ప మరెవరి గళాన్ని కూడా పట్టించుకోకూడదనే ఏకైక దృఢ సంకల్పానికి ఇది నిదర్శనమని ఆమె తన వ్యాసంలో వ్యాఖ్యానించారు. చర్చలు జరపకుండా బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తుంది మండిపడ్డారు. సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ) కింద వారికి రావాల్సిన గ్రాంట్లను నిలిపివేయడం వేస్తూ మోడల్ స్కూల్స్ పిఎం శ్రీ (లేదా పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వాలను బలవంతం చేయడం ఈ ప్రభుత్వం చేసిన అత్యంత అవమానకరమైన చర్యలలో ఒకటి సోనియా గాంధీ అన్నారు. 2025 నాటి యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ముసాయిదా మార్గదర్శకాలను క్రూరమైనవిగా ఆమె పేర్కొన్నారు, వారు స్థాపించిన, నిర్వహిస్తున్న, ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలలో వైస్‌ఛాన్సలర్ల నియామకం నుండి రాష్ట్ర ప్రభుత్వాలను పూర్తిగా తొలగించారని ఆమె పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఛాన్సలర్‌గా నియమించబడిన గవర్నర్ల ద్వారా రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో వైస్‌ఛాన్సలర్ల ఎంపికలో కేంద్ర ప్రభుత్వం దాదాపు ఏకస్వామ్య అధికారాన్ని ప్రదర్శిస్తోందని ఆమె ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను వ్యాపారీకరణ చేయడం ఎన్ఇపికి పూర్తిగా అనుగుణంగా జరుగుతోందని తీవ్రంగా విమర్శించారు. దేశంలోని పేదలను ప్రభుత్వ విద్య నుండి బలవంతంగా బయటకు నెట్టబడ్డారని, దీంతో ఖరీదైన, తక్కువ నియంత్రణ కలిగిన ప్రైవేట్ పాఠశాల వ్యవస్థ చేతుల్లోకి వెళ్లారని ఆమె పేర్కొన్నారు. ఉన్నత విద్యలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గత బ్లాక్‌గ్రాంట్ వ్యవస్థకు బదులుగా ప్రభుత్వం ఉన్నత విద్యా ఫైనాన్సింగ్ ఏజెన్సీ (హెచ్ఇఎఫ్ఎ )ని ప్రవేశపెట్టిందని ఆమె అన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ మూడవ ప్రాధాన్యత మతతత్వంపై ఉందని, ఇది విద్యా వ్యవస్థ ద్వారా ద్వేషాన్ని బోధించడం, పెంపొందించడం అనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భారతీయ జనతా పార్టీ దీర్ఘకాల సైద్ధాంతిక ప్రాజెక్ట్ యొక్క నెరవేర్పు అని రాజ్యసభ ఎంపి అన్నారు. పాఠశాల పాఠ్యాంశాలకు వెన్నెముక అయిన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) పాఠ్యపుస్తకాలను భారతీయ చరిత్రను శుభ్రపరిచే ఉద్దేశ్యంతో సవరించారని ఆమె ఆరోపించారు. మహాత్మా గాంధీ హత్య, మొఘల్ భారతదేశంపై విభాగాలను పాఠ్యాంశాలు, వాటికి తోడూ భారత రాజ్యాంగ ప్రవేశికను పాఠ్యపుస్తకాల నుండి తొలగించారని మండిపడ్డారు.

## నాలుగు రోజులు వర్షాలు
(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. మంగళవారం నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడకు ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే సూచనలున్నాయన్నారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు కురుస్తాయని హెచ్చరించారు. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామన్నారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్లగొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయనే అంచనాలు ఉన్నాయన్నారు. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు చెప్పారు. గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశామన్నారు. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.

## హెచ్‌సియు భూములపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సియు) భూములపైన రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం చేస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం అనిచివేతకు పాల్పడుతోందని మండిపడ్డారు. హెచ్‌సియుకు చెందిన కొందరు విద్యార్థులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌ను సోమవారం కలిశారు. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల పోరటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగి, ఒక కాంక్రీట్ జంగల్‌గా మారిందని తెలిపారు. పశ్చిమ హైదరాబాద్‌కు ఊపిరి నిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ,దాని చుట్టూ ఉన్న ప్రాంతాలేనని వివరించారు. ఢిల్లీ తరహా భవిష్యత్‌లో పశ్చిమ హైదరాబాద్‌లో ఊపిరి పీల్చుకోవడమే కష్టమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, అందుకే హెచ్‌సియు చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే కాపాడితే, భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుందని ఆయన తెలిపారు. నాలుగు వందల ఎకరాల స్థలాన్ని విక్రయించే ముందు జరిగే పర్యావరణ నష్ట ప్రభావాన్ని అధ్యయనం చేయాలని విద్యార్థులు అడుతున్నారని తెలిపారు. 2003లో ఐఎంజి భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల నిమ్మితం నాలుగు వందల ఎకరాల స్థలానిన కేటాయించారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆస్తులను అమ్మడం అప్పులను తీసుకురావడమే తమ ఎజెండాగా పెట్టుకున్నట్టు ప్రజలు నిర్ణయిస్తారన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హెచ్‌సియుకు రెండుసార్లు వచ్చి వెళ్లారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపైన అరాచకాలకు పాల్పడుతుంటే, పర్యావరణంపైన ఇంత అక్రమంగా వ్యవహరిస్తుంటే ఆయన ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. హెచ్‌సియు భూములకు సంబంధించిన విషయాన్ని తాము కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తసుకెళ్తామని, అలాగే ఈ అంశాన్ని రాజ్యసభలో తమ పార్టీకి చెందిన ఎంపిలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారని కెటిఆర్ హామీ ఇచ్చారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## 3వ తేదీ నుంచి రాష్ట్రంలో 14 కొత్త ఎక్సైజ్ స్టేషన్ల ప్రారంభం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 14 కొత్త ఎక్సైజ్ స్టేషన్లను ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ఎక్సైజ్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజానికి ఈ స్టేషన్లు ఏప్రిల్ 1వ తేదీన పారంభం కావాల్సి ఉండగా జిహెచ్‌ఎంసి పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాయిదా పడింది. ఎప్రిల్ ఒకటికి బదులుగా 3వ తేదీన వీటిని ప్రారంభించనున్నారు. గండిపేట అమీన్పూర్ ఎక్సైజ్ స్టేషను ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి చేతుల మీదుగా ప్రారంభిస్తారు. హైదరాబాద్, రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్లో 13 స్టేషన్లు, వరంగల్ రూరల్ లో ఒక కొత్త ఎక్సైజ్ స్టేషన్ల అందుబాటులోకి రానున్నాయి.

కొత్త పోలీస్ స్టేషన్ల ను ప్రారంభించడానికి జిహెచ్‌ఎంసిలో ఎన్నికల కోడ్ ఉన్నందున అనుమతులు తీసుకున్న అనంతరం ఈనెల ఏప్రిల్ 3 కొత్త పోలీస్ స్టేషన్లో ప్రారంభానికి ఉత్తర్వులు జారీ చేశారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ సేవలకు చెదలు!

- రాష్ట్రంలో సేవను పక్కనబెట్టి పదవుల కోసం పాకులాట
- మూడేళ్లుగా అచేతనావస్థలో రెడ్‌క్రాస్ కార్యకలాపాలు
- చైర్మన్ పదవి మరోమారు పొడిగింపునకు ప్రయత్నాలు

ఇ.చంద్రశేఖర్




దాదాపు 160 ఏళ్ల చరిత్ర, 190 దేశాల సభ్యత్వం కలిగిన ప్రతిష్టాత్మక 'రెడ్ క్రాస్ సొసైటీ' సేవలు తెలంగాణ రాష్ట్రంలో క్రమంగా ప్రాముఖ్యతను కోల్పోతున్నాయి. ''మానవత్వం, నిష్పాక్షికత, తటస్థత, స్వతంత్రత, స్వచ్ఛంద సేవ, ఐక్యత, సార్వత్రికత'' లక్ష్యంగా ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు రాష్ట్రంలో గాడి తప్పుతున్నాయి. గత మూడేళ్లుగా రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అచేతనావస్థలో ఉన్నాయని సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఇందుకు పూర్తిగా సేవాభావంతో కూడిన రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖలో గత కొన్నేళ్లుగా అవకతవకలు, నిధుల దుర్వినియోగం, పదవుల కోసం పాకులాట తదితర వ్యవహారాలు కారణమని అంటున్నారు. కొంతమంది అధికారులు సేవా మార్గాన్ని పక్కనబెట్టి పదవుల కోసం పాకులాడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ కార్యకలాపాలను మరింత మెరుగుపర్చాలనే లక్ష్యంగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారిని సొసైటీకి చైర్మన్‌గా నియమించారు. అయినా సొసైటీ కార్యకలాపాలు గాడిన పడకపోగా మరింత దిగజారాయని సాక్షాత్తూ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సిబ్బంది చర్చించుకుంటున్నారు. స్వచ్ఛందంగా సేవ చేయాల్సిన సొసైటీలో చైర్మన్ సహా పలువురు అధికారులు తమ హోదాలను, నిధులను ఇష్టానుసారంగా ఉపయోగిస్తున్నారని, మరోవైపు సొసైటీలో ఆర్థిక అరాచకం జరుగుతున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ఇంత పెద్ద ప్రజా సేవా సంస్థ అయిన రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ గత మూడేళ్లుగా ఆడిట్ రిపోర్ట్‌ను సమర్పించకపోవడమే ఇందుకు నిదర్శనం. సొసైటీ కార్యకలాపాలను సమీక్షించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన మేనేజింగ్ కమిటీ సమావేశం కూడా జరగకపోవడం, కనీసం ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే ఫైనాన్స్ కమిటీని నియమించలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమౌతుంది. రెడ్‌క్రాస్ అంటే పూర్తిగా సేవాభావంతో సేవలు అందించాలి. ప్రస్తుతం చైర్మన్‌గా సొసైటీ మొత్తం సొంత ఆస్థి మాదిరిగా భావిస్తూ మేనేజింగ్ కమిటీ ఆమోదం లేకుండానే తనకు కావాల్సిన ఒక వ్యక్తిని సొసైటీ కోశాధికారిగా నియమించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక రిటైర్డ్ ఐఎఎస్ అధికారి సొసైటీ డ్రైవర్లను, సిబ్బందిని, నిధులను తన వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని, ఇందుకు సొసైటీ కోశాధికారిగా ఉన్న వ్యక్తి కూడా వంతపాడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రెడ్‌క్రాస్ తెలంగాణ శాఖ కార్యకలాపాలపై రెడ్‌క్రాస్ జాతీయ శాఖ అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇందుకు ''రెడ్‌క్రాస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రస్తుత చైర్మన్ నేతృత్వంలో కార్యకలాపాలు దాదాపు నిరాశాజనకంగా ఉన్నాయి'' అని ఇటీవల రెడ్‌క్రాస్ జాతీయ శాఖ ప్రధాన కార్యదర్శి ఒక అంతర్గత సమావేశంలో వ్యాఖ్యానించినట్టు తెలిసింది.

**చైర్మన్ పదవీ కాలాన్ని పొడిగించవద్దు :**
రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రస్తుత చైర్మన్‌పై మేనేజింగ్ కమిటీ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత చైర్మన్ తన మూడేళ్ల కాలంలో ఎలాంటి చెప్పుకోదగిన కార్యకలాపాలు చేపట్టలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి చైర్మన్ నిర్లక్ష్య నిర్వహణ, అధికార దుర్వినియోగం కారణంగా రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు కుంటుపడ్డాయని, ముఖ్యంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో రెడ్ క్రాస్ బిల్డింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఆగిపోయిందని మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. చైర్మన్, ఆయన సన్నిహితుల చర్యల వల్ల రాష్ట్రంలో రెడ్‌క్రాస్ సేవా, అభివృద్ధి కార్యక్రమాలు దాదాపు ఆగిపోయాయయని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న చైర్మన్ తప్ప గవర్నర్ ఎవరిని నియమించినా తమకు అభ్యంతరం లేదని వారు స్పష్టం చేస్తున్నారంటే ఆయనపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమౌతుంది. అయినప్పటికీ ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్‌క్రాస్ చేపట్టిన ప్రాజెక్టుల పూర్తి కోసం తన పదవీ కాలాన్ని మరొక ఏడాది పొడిగించాలని గవర్నర్ వద్ద పైరవీ చేసుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుత చైర్మన్ పదవీ కాలాన్ని పొడిగిస్తే రెడ్‌క్రాస్ సేవలు మరింత కుంటుపడే పరిస్థితి ఏర్పడుతుందని మేనేజింగ్ కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ప్రస్తుత చైర్మన్ పదవీ కాలాన్ని పొడిగించవద్దని మేనేజింగ్ కమిటీ (ఒక్క కోశాధికారి మినహా) మొత్తం గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.




## ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీలు పెంపు

నేటి నుంచి అమల్లోకి రానున్న పెరిగిన ఛార్జీలు
కిలోమీటరుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు పెంపు
ఓఆర్ఆర్‌పై టోల్ వసూలు చేస్తోన్న ఐఆర్‌బి ఇన్‌ఫ్రా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్‌కు మణిహారంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)పై టోల్ ఛార్జీలు పెంచుతూ నిర్వహణ సంస్థ ఐఆర్‌బి ఇన్‌ఫ్రా లిమిటెడ్ నిర్ణయించింది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఔటర్ టోల్ ఛార్జీలను స్వల్పంగా పెంచుతున్నట్లు ఐఆర్‌బి లిమిటెడ్ సంస్థ వెల్లడించింది.
పెరిగిన ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. వివిధ రకాల వాహనాలను ఆరు కేటగిరిలుగా విభజించి టోల్ ఛార్జీలను నిర్ణయించారు. వివిధ వాహనాలకు కిలోమీటరుకు 10 పైసల నుంచి 70 పైసల వరకు ఛార్జీలు పెరిగాయి. కారు, జీపు, లైట్ మోటార్ వాహనాలకు కిలోమీటరుకు 10పైసలు పెంచారు. దీంతో ప్రస్తుతం ఉన్న ఛార్జీ రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. మినీ బస్, ఎల్‌సివిలకు 20 పైసలు పెంచారు. ఈ వాహనాలకు కిలోమీటరుకు ఛార్జీ రూ.3.77 నుంచి రూ.3.94కు పెరుగుతుంది. డబుల్ యాక్సిల్ బస్సులకు కిలోమీటరుకు రూ.6.69 నుంచి రూ.7కు పెంచారు. భారీ వాహనాలకు రూ.15.09 నుంచి రూ.15.78 కి పెంచారు. ఓఆర్ఆర్‌పై ఐఆర్‌బి ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేస్తోంది.
హెచ్‌ఎండిఎ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జిసిఎల్) నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్‌ను ఐఆర్‌బి సంస్థ 30 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్ ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్ ధరలను పెంచింది. కొత్త టోల్ రేట్లు, నెలవారీ, రోజువారీ పాసులకు సంబంధించిన ఛార్జీల వివరాలను హెచ్‌ఎండిఎ వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చని సూచించింది. పెంచిన కొత్త ఛార్జీలను నేటి నుంచి అమల్లోకి రానున్నట్లు ఐఆర్‌బి ప్రకటించింది.

## నేడు సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్న.. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, బిసి ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణలో బిసిల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2వ తేదీ ఢిల్లీలో బిసి సంక్షేమ సంఘాలు మహాధర్నాకి పిలుపునిచ్చిన విషయం తెల్సిందే. ఢిల్లీలో బిసి సంఘాల మహాధర్నాలో పాల్గొని, సంఘీభావం తెలపనున్న ఎఐసిసి అగ్రనేత ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఎఐసిసి నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఇతర మంత్రులు, బిసి ఎంఎల్‌ఎలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్య, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపిలు తెలంగాణ శాసనసభలో ఇటీవల బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చేసిన చట్టాన్ని 9వ షెడ్యూల్ చేర్చాలని ఏప్రిల్ 2, 3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలు చెప్పి, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ మంత్రుల బృందం కోరనుంది.
ఏప్రిల్ 2, 3 తేదీల్లో ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బిసి రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నారు.

## భిన్న మతాలు, విభిన్న కులాల
# సమ్మేళనమే భారతదేశం

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమష్టిగా అడ్డుకుందాం
రాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బిజెపికి లేదు
మోదీ నిర్ణయాలతో ముస్లిం హక్కులకు ప్రమాదం
రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** అనాది నుంచి మతసామరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమతాలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి, రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభిన్న కులాల సమ్మేళనమే భారతదేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు.
పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకాత్ వంటి నియమాలు పేదవాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలి తీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు.
రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యాంగ పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఎస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి.సత్యనారాయణాచారి పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపడమే లక్ష్యంగా..
# సన్నబియ్యం పంపిణీ

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా భోజనం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ చౌకధరల దుకాణంలో శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్ఒ రాములు, ఆర్డీఒ రవి, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

**యువత ఉపాధి కోసమే రాజీవ్ యువ వికాసం పథకం**
**పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం ఎంపిక**
తెలంగాణ రాష్ట్రంలో యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు రాజీవ్ యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మీడియాతో మాట్లాడారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఆయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, ఎన్‌ఎస్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నాయని సంపత్‌రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్ అప్పం కిషన్ బుర్ర కొమరయ్య అంబాల శ్రీనివాస్, ఎన్‌ఎస్‌సిఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్, నాయకులు రంజిత్ మహేందర్ బీర్తి పృథ్వీరాజ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హెచ్‌సియు భూముల అమ్మకాలపై..
# ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందే

సిఎం వద్ద విద్యాశాఖ, యూనివర్సిటీ భూములు అమ్మడానికేనా?
విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం
ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో భూములను చదును చేస్తున్న జెసిబిల అడ్డుకోవడానికి, భూములను రక్షించుకోవడానికి వెళుతున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అడ్డుకొని ఇష్టానుసారంగా అరెస్ట్ చేయడం సరికాదని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజాపాలనలో విద్యార్థులపై ఉక్కు పాదం మోపడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మకాలపై మొండిపట్టుకు పోకుండా యూనివర్సిటీలో ఉన్నతమైన ప్రమాణాలు, పరిశోధనలతో, నాణ్యమైన విద్యాతో దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ప్రత్యేకమైన గుర్తింపు దక్కించుకుందని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధన కేంద్రాలు, ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తే వందలాది ఎకరాల భూమి అవసరం ఉంటుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకుని ఇలా యూనివర్సిటీ భూములు అమ్మడం సిగ్గుచేటన్నారు. భూములు అమ్మడానికే రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్నాడని విమర్శించారు. ప్రభుత్వ ఏడో గ్యారెంటీ యూనివర్సిటీ భూమి అమ్మడమేనా అని ప్రశ్నించారు. విద్యార్థులు ఉండే యూనివర్సిటీలో వందలాది పోలీసులతో పాలన చేయడం దుర్మార్గమన్నారు. ఇది ప్రజాపాలన కాదని, పోలీసుల పాలనగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలన్నారు. వెంటనే వర్సిటీ భూముల అమ్మకాల నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జిసిసి

ఎఐ, డేటా అనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్
ఈ ఏడాది చివరి నాటికి ప్రారంభం
నాలుగేండ్లలో 2300 ఉద్యోగ అవకాశాలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్‌గార్డ్ నెలకొల్పే తొలి జిసిసి ఇదే కావటం విశేషం. వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సిఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సిఇఒ సలీం రాంజీ, ఐటి డివిజన్ సిఐఒ, ఎండి నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జిసిసి ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జిసిసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్లాన్ చేస్తోంది. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జిసిసి ఏర్పాటుకు ముందుకురావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా హైదరాబాద్ను ప్రపంచ స్థాయి జిసిసి గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.

ప్రజాపక్షం
మంగళవారం, ఏప్రిల్ 01

# మోహన్‌లాల్‌కు తప్పని తిప్పలు

మన దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ ఎదుర్కొంటున్న సవాళ్లకు తాజా ఉదాహరణ సుప్రసిద్ధ మళయాళ నటుడు మోహన్ లాల్ నటించిన 'ఎంపురాన్' సినిమాకు ఎదురవుతున్న ఇబ్బందులు. ఇది గతంలో అత్యంత ప్రజాదరణ పొందిన పాన్ ఇండియా చిత్రం 'లూసిఫర్' కు సీక్వెల్. రైతుల సమస్యలను సినిమాటిక్‌గా చర్చించిన 'లూసిఫర్' ఆధారంగా మెగాస్టార్ చిరంజీవి తన 150వ చిత్రంగా 'ఖైదీ నెంబర్ 150' టైటిల్ తో తెలుగులో చిత్రాన్ని నిర్మించారు. సహజంగా ప్రేక్షకులను గాలిలో విహరింపజేసే కథ, కథనాలతో – సెక్స్, హింస దృశ్యాలతో నేల విడిచి సాము చేసే ఇతర భాషా చిత్రాలకు కొంత భిన్నంగా ఉంటాయి మళయాళ చిత్రాలు. ఒకప్పుడు సెక్సీ చిత్రాలు పెచ్చరిల్లినా అభిరుచిగల మళయాళ డైరెక్టర్లు సమస్యల ఆధారంగా సినిమాలు తీయటం కొనసాగించారు. కొన్ని దశాబ్దాల పాటు జాతీయ చలన చిత్ర అవార్డుల జాబితాలో బెంగాలీ లేదా మళయాళీ ప్రథమ స్థానంలో ఉండేవి.

మళయాళ సినీమా రంగంలో మమ్ముట్టి – మదన్‌లాల్ వెండితెరపై పోటీదారులైనా వ్యక్తిగత జీవితంలో మంచి మిత్రులు. ఈ మధ్య మమ్ముటి తీవ్రమైన అనారోగ్యానికి గురైనపుడు ఆయన త్వరగా కోలుకోవాలని మోహన్‌లాల్ ఆలయాల్లో పూజలు చేయించారు. మతోన్మాదులకు ఈ సున్నితత్వం, సుహృద్భావం మింగుడు పడలేదు. 'మమ్ముట్టి ముస్లిం అయినందున అల్లాకు పూజలు చేయాలి గాని హిందూ దేవుళ్లకు ఎందుకు, అని హిందువైన మోహన్‌లాల్‌పై విరుచుకుపడ్డారు. అసహనంతో సమాజం ఎంతగా కలుషితమైందో ఇంతకుమించి మరో ఉదాహరణ అక్కర్లేదు.

సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలను కళాత్మకంగా ఎత్తి చూపి ప్రజలను, సమాజాన్ని చైతన్య పరచటం కళారంగం – అది రంగస్థలం కాని, చలన చిత్రం, కార్టూన్, చిత్రలేఖనం ఏదైనా కానీ – గురుతర బాధ్యత. అయితే దేశంలో రాజకీయ మార్పులతో పెచ్చరిల్లిన అసహనం, ద్వేషం కళారంగాన్ని కూడా వదలలేదు. దానికి తాజా ఉదాహరణ మోహన్‌లాల్ ఎంపురాన్ సినీమా. ఆ సినిమాలో గోద్రా అనంతర మతకలహాల దృశ్యాలున్నాయని, చిత్ర నిర్మాతలు ''హిందూ వ్యతిరేక రాజకీయ ఎజండా''ను జనంలోకి తీసుకెళ్లటానికి ప్రయత్నించారంటూ ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక 'ఆర్గనైజర్' రెండు వ్యాసాలు ప్రచురించింది. ఎంపూరన్‌ను 'సినీమా ముసుగులోని ''కలత కలిగించే, విచ్ఛిన్నకర గాథ'' అని అభివర్ణించింది. కాగా ఆ సినీమా చూసిన ముఖ్యమంత్రి పినరయి విజయన్, ప్రతిపక్ష నాయకుడు సతీశన్ సినీమాను సమర్థించారు. సినీమాలు తీసేందుకు, చూసేందుకు, వాటితో ఏకీభవించే లేక విభేదించే హక్కును కాపాడటానికి సమైక్య వైఖరిని కోరారు విజయన్. ఒక కళాత్మక కృషిని మతోన్మాద శక్తులు పాడుచేయటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు సతీశన్. తాను ఆ సినీమా చూడబోనన్నారు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖరన్. ఇదిలా ఉండగా, తమంతటతాముగా ప్రతిస్పందించిన చిత్ర బృందం – ఎవరినీ నొప్పించటం తమ ఉద్దేశం కాదని, అందువల్ల అటువంటి కథనాలను తొలగించాలని తాము సమష్టిగా నిర్ణయించామని కథానాయకుడు మోహన్‌లాల్ ప్రకటించారు.

ఇదిలావుండగా, తమిళనాడు – కేరళ మధ్య చాలాకాలంగా వివాదంగా ఉన్న మల్లపెరియార్ డ్యాంపై రైతుల ఆందోళనకు సంబంధించి కొన్ని దృశ్యాలు ఈ సినిమాలో ఉన్నాయట. ఈ ఆనకట్ట పురాతనమైనది అయినందున దాని స్థానంలో కొత్త ఆనకట్ట కట్టాలని కేరళ, మరమ్మత్తులతో తమ రైతుల ప్రయోజనాలు కాపాడాలని తమిళనాడు ఘర్షణ పడుతున్నాయి. తమిళనాడు వైఖరికి వ్యతిరేకంగా ఉన్న 12 దృశ్యాలను తొలగించకపోతే తాము ఆ సినీమా ప్రదర్శన శాలలను ముట్టడిస్తామని, మోహన్‌లాల్ ఆస్తులను ధ్వంసం చేస్తామని రైతుల పేరుతో కొందరు హెచ్చరిక చేశారు.

ఈ ఘటనలు ఏం చెబుతున్నాయి? కళాకారులారా 'చెడు చూడకండి, చెడు వినకండి, చెడు మాట్లాడకండి' అన్నట్లుగా లేదు. అందువల్ల కళాకారులు సృజనాత్మకతకు తిలోదకాలిచ్చి యువతను వాస్తవాలకు దూరంగా ఊహాలోకంలో విహరింపజేసే కథనాలతో కాలక్షేపం చేయండి, కాసులు సంపాదించుకోండి అంటోంది డెమొక్రసీలో విచ్చలవిడిగా తయారైన మాబోక్రసీ!

## పరిగెత్తే ఫీజులు, తల్లడిల్లే రోజులు

# కార్పొరేట్ల ఇష్టారాజ్యం, పట్టించుకోని అధికార యంత్రాంగం



కసిరెడ్డి మణికంఠ రెడ్డి
ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు
7569548477

ప్రైవేట్ స్కూళ్లల్లో, కళాశాలల్లో పెరుగెత్తే ఫీజులు, ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు తల్లడిల్లే రోజులు నేడు సమాజంలో పరిస్థితి. ప్రస్తుత విద్యాసంవత్సరం ముగియకముందే వచ్చే 2025–26 విద్యాసంవత్సర అడ్మిషన్లు ప్రారంభం చేశారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల వారు. విద్యను వ్యాపారంగా చేసి ఆఫర్ల పేరుతో ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే 30 నుండి 50% రాయితీ ఉంటది, భవిష్యత్‌లో ఎలాంటి అదనపు ఫీజు ఛార్జీలు ఉండవంటూ విద్యార్థిని, విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రలోభపెడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి మూడు నెలల ముందే కార్పొరేట్ పాఠశాలలు, ఇంటర్ కళాశాలల వారు ముందస్తు ప్రవేశాలకు తెరలేపాయి. ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్ష రాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ విద్యార్థులకు సీటు రిజర్వు చేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు తీసుకుంటున్నా, అడ్మిషన్లు ప్రారంభం అని ప్రచారాలు చేస్తున్నా అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, ప్రధాన పట్టణాలతోపాటు పలు ప్రాంతాల్లో పిఆర్‌ఓల ను నియమించుకున్నాయి. వీరు పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రుల్లో భ్రమలు కల్పించి వారి పిల్లలకు ఇంటర్‌లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ముందస్తు ప్రవేశాలకు మాత్రమే ఫీజులో రాయితీ ఉంటుందని నమ్మబలుకుతూ కనీసం 60 శాతం ఫీజును ముందే తీసేసుకుంటున్నారు. ఆ మాత్రమైనా చెల్లించకపోతే ఐడీ నెంబర్ రాదని భయపెడు తున్నారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థలు అడ్మిషన్లు అయిపోయాయి అని బోర్డులు కూడా పెట్టాయి

**భారీగా ఫీజుల వసూళ్లు..**

అక్షరభ్రమలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. ప్రస్తుత సంవత్సర ఉన్న ఫీజుల కంటే వచ్చే విద్యా సంవత్సరం ఫీజులు ఒక్కో పాఠశాల, కళాశాల వారు 15 నుండి 20% పెంచారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు.

పాఠశాలల్లో ఎల్కేజీ, యుకెజి లకే లక్ష రూపాయల పైన ఫీజు, అడ్మిషన్ ఫీజు 20 వేలు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు, యూనిఫామ్స్, ఇతర స్టేషనరీ వస్తువుల పేర లక్ష వరకు దండుకుంటున్నారు,

ఇంటర్‌లో కార్పొరేట్ కళాశాలలు వివిధ బ్రాంచీల పేరుతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇంటర్ కళాశాలలు సైతం నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజులు, యూనిఫామ్ ఫీజులు, వారే కళాశాలలో పుస్తకాలు అమ్మడం వంటి దోపిడి చేస్తున్నారు.

ఎంపిసి, బైపిసి(ఐఐటి,నీట్) పేరుతో ఏడాదికి డే స్కాలర్ విద్యార్థి కే రూ.90 వేల నుంచి రూ.లక్షన్నర వరకు ఫీజులు నిర్ణయించారు. ఇదే గ్రూప్ విద్యార్థులు ప్రత్యేక క్యాంపస్ హాస్టల్ అని చదువు కోదలిస్తే ఒక్క సంవత్సరానికే రూ.2,50,000 నుండి 3లక్షల వరకు ఖర్చవుతుంది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని కొన్ని కళాశాలల్లో రెండు సంవత్సరాల ప్యాకేజ్ పేరుతో 6 లక్షల రూపాయలు వసూలు చేస్తున్న వైనం. సిఇసి, ఎంఇసి, హెచ్ఇసి (గ్రూప్ సివిల్స్ పౌండేషన్ పేరుతో కొత్త కోర్సును పరిచయం చేస్తూ సుమారు రూ.1.65 లక్షల నుంచి రూ.2లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. సిఇసి, ఎంఇసి గ్రూప్స్ సిఏ, ఇతర పేర్లు జోడించి రూ.2.లక్షలపై డిమాండ్ చేస్తున్నారు.

**నిబంధనలకు పాతర...**

అడ్మిషన్ల కోసం విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక పాఠశాలల్లో, ఇంటర్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేశాక ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలు తీసుకోవాలి. అంతవరకు ఎలాంటి ప్రచారాలు చేయకూడదు. అడ్మిషన్లు తీసుకోవద్దు. పిఆర్వోల ద్వారా అడ్మిషన్లు చేసుకోకూడదు. కానీ పాఠశాలల వారు, ఇంటర్ కళాశాలల వారు నిబంధనలను తుంగలో తొక్కి అడ్డగోలు ప్రచారానికి తెరలేపుతున్నాయి. తోక పేర్లతో, అడ్మిషన్లు ప్రారంభమంటూ, అనుమతి లేని ప్రాంతాల్లో విద్యా సంస్థల నిర్వహణ పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నా అధికారులు వాటివైపు కన్నెత్తి చూడరు, వాటిపై చర్యలు తీసుకోలేని స్థితిలో ఉన్నారు.

**మళ్ళీ తిరిగొస్తే డబ్బులు గోవిందా...**

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ముందస్తు ప్రవేశాలు తీసుకున్న విద్యార్థుల్లో కనీసం 30 శాతం మంది తీరా పరిసరాలకు అలవాటు పడలేక అనారోగ్యం పాలవడంతో తిరిగొచ్చే సందర్భాలు ఉంటాయి. ఏ కారణంతో మానేసినా ఫీజు తిరిగి తెచ్చుకునేందుకు చుక్కలు చూడాల్సిందే.

అప్పటికి అసలు పాఠాలే ప్రారంభం కావు కానీ కొంత ట్యూషన్ ఫీజు, కొంత హాస్టల్ ఫీజు తగ్గించి మిగతా డబ్బులు ఇస్తామని, అవి కూడా వాయిదా పద్ధతిలో ఇస్తామని చెపుతారు, ఇక అడ్మిషన్ ఫీజు మొత్తానికే మర్చిపోవాల్సిందే.

**అడ్మిషన్ల కోసం తాయిలాలు**

విద్యార్థులు చదువుతున్న పాఠశాల నిర్వాహకులకు భారీ తాయిలాలు ముట్టచెప్పేలా ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నారు. వందకు పైగా పదో తరగతి విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల నిర్వాహకులకు ముడుపులు, లేదా ఆ స్థాయి బహుమతులు అందించేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్న ఆ పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలలో చదివే విద్యార్థులను తాము చెప్పే కళాశాలల్లో చేరేలా వారి తల్లితండ్రులను కౌన్సిలింగ్ చేస్తున్నారు. చేరాక ఏదైనా సమస్య వస్తే వారు మాకు ఏం తెల్వదని చేతులు ఎత్తేస్తున్నారు. దీంతో కార్పొరేట్ విద్యాసంస్థల బాధితులుగా విద్యార్థులు తల్లిదండ్రులు మారుతున్నారు. కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న విద్య దోపిడీని అరికట్టాలి. ఫీజులను నియంత్రణ చేస్తామని పాలకు లు చట్ట సభల్లో మాట్లాడటమే తప్ప ఫీజు నియంత్రణ చట్టాలు అమలు చేయించడంలో విఫలం అవుతున్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్న నేపథ్యంలో ఫీజు నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. విద్యాశాఖ, ఇంటర్ బోర్డు అధికారులు పాఠశాలలను, కళాశాలలను తనిఖీ చేసి వారి సౌకర్యాలు, వసూలు చేస్తున్న ఫీజుల వివరాలు తెలుసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తు అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను, కళాశాలలను సీజ్ చేయాలి. నిత్యం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై అధికారుల పర్యవేక్షణ ఉంటే వారు నిబంధనలు పాటిస్తరు కానీ అధికారులు చూసీచూడనట్లు వత్తాసుగా వ్యవహరించడం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారం, అడ్మిషన్లు నిర్వహిస్తు, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారులు ఇప్పటికైనా ఉక్కు పాదం మోపాలి.




# మన నిర్లక్ష్యం అంధత్వానికి దారితీయకూడదు

పంచేంద్రియాల్లోకి నేత్రాలు ప్రధానమైనవి మనకు తెలుసు. చూపు మందగిస్తే బతుకు చీకటిమయం అవుతుంది. చూపు కలిగిన వారికి దృష్టి ప్రాధాన్యం పెద్దగా అర్థం కాదు. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల ప్రజలు దృష్టి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 10 మిలియన్లకు పైగా భారతీయులు కూడా ఉండడం విచారకరం. రాజస్థాన్, ఎంపి రాష్ట్రాల్లో అంధత్వ సమస్య ఎక్కువగా ఉన్నది. అంధత్వ నివారణకు తగు జాగ్రత్తలు పాటించడంతో పాటు నేత్ర సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 01–07 ఏప్రిల్ వరకు దేశవ్యాప్తంగా అంధత్వ నివారణ వారోత్సవాలు (ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ వీక్) నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అంధత్వ నివారణ, అంధ పాఠశాలల నిర్వహణ, హక్కుల పరిరక్షణ, నేత్రదాన ఉద్యమాలు, అంధులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కల్పన లాంటి చర్యలు తీసుకోవడం నేటి ప్రభుత్వాల, పౌర సమాజ కనీస బాధ్యత అని తెలపడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.




**రైట్ టు సైట్ మన నినాదం కావాలి:**

నేత్ర ఆరోగ్య ప్రాధాన్యతను గుర్తించిన పౌర సమా జం ప్రతి ఏట 08, అక్టోబర్ రోజున ప్రపంచ దృష్టి దినం, మార్చి 07 నుంచి 13 వరకు ప్రపంచ గ్లకోమా వా రం, అక్టోబర్ నెలను అంధత్వ అవగాహన మాసంగా పాటించడం జరుగుతున్నది. అంధత్వం మూడు రకాలు గా కనిపిస్తుంది. వీటిలో ట్రకోమా, కాటరాక్ట్, విటమిన్ ఎ లోపం కారణాలతో అంధత్వ సమస్య ఉత్పన్నం అవుతున్నది. డబ్ల్యూహెచ్ఒ చేపట్టిన రైట్ టు సైట్ (దృష్టి హక్కు) నినాదంతో అంధత్వ నివారణ చర్యలు కొనసాగుతున్నాయి. విటమిన్ ఎ లోపం కారణంగా వచ్చే అంధత్వం నివారించదగినదని ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించాలి. నేత్ర ఆరోగ్య పరిరక్షణ, నేత్ర రుగ్మతల చికి త్స, దృష్టి దోషం ఉన్న మేధావుల విజయగాథలు, నేత్ర ఆరోగ్య పరిరక్షణ పరిశోధనలు, స్వచ్ఛంద సంస్థల సహకారం లాంటి అంశాల్లో శ్రద్ధ వహించడం వల్ల సత్ఫలితా లు కనిపిస్తాయని తెలుసుకోవాలి. గ్లకోమా, కంటి శుక్లాలు, కండ్లకలకలకు వైద్యం సకాలంలో అందితే అంధత్వం రాకుండా కాపాడుకోవచ్చు.

**అంధత్వ కారణాలు, నివారణ చర్యలు:**

కంప్యూటర్, ల్యాబ్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్ లాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను గంటల తరబడి వాడడం తో నేత్ర సమస్యలు ఉత్పన్నమవుతాయి. అంధ త్వ సమస్యలు 80 శాతం వరకు నివారించదగినవే. వయస్సు 50 ఏండ్లు దాటిన వారికి నేత్ర సమస్యలు అధికంగా కనిపిస్తాయి. నేత్ర గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, కంటి గాయాలకు సత్వరమే చికిత్స తీసుకోవడం, తరుచుగా నేత్ర పరీక్షలు చేయించుకోవడం, విటమిన్ ఎ కలిగిన పోషకాహారం తీసుకోవడం, కాటరాక్ట్ చికిత్సలు చేయించుకోవడం, నేత్రాలను కళ్ల అద్దాలతో పరిరక్షించుకోవడం, నేత్ర శుభ్రతను పాటించడం, ముందస్తు లాంటి చర్యలు, పొగాకు వంటి దురలవాట్ల కు దూరంగా ఉండడం లాంటి చర్యలు అంధత్వాలను నివారిస్తాయి. విధిగా మరణానంతరం నేత్ర దానం చేయడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. మనం మరణించిన తర్వాత కూడా నేత్ర దానంతో మరో జన్మకు అర్థాన్ని, దృష్టిని ఇవ్వవచ్చు. కంటి చూపు లేని జీవితం చీకటిమయం. చూపును పరిరక్షించుకోవడం మన చేతుల్లోనే ఉన్నది. తగు జాగ్రత్తలు పాటిస్తే జీవితం రంగుల హరివిల్లు అవుతుంది.

# చిలిపి సరదాలు... మనసులు నొప్పించరాదు

తాజా సమాచారం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు తాను ఇటీవల తీసుకున్న నిర్ణయాలన్నింటినీ వెనక్కి తీసుకున్నారనే వార్త ప్రపంచ మానవాళిని ఆనంద డోలికల్లో ముంచేస్తున్నది. అదే విధంగా ప్రపంచ ప్రజలు స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెంది నేటి నుంచి వాడడం మానేశారనే వార్త కూడా సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నది. ఈ వార్తలను మీరు నమ్మడం లేదు కదా! మీరు నమ్మినట్లైతే మీరు పప్పులో కాలేసినట్లే, ఏప్రిల్ ఫూల్ అయినట్లే. నేటి డిజిటల్ మార్కెట్‌లో వినియోగదారుడు నిత్యం ఫూల్ అవుతూనే ఉన్నాడు. ఒకటి కొంటే వంద ఉచితం అంటూ ఊదరగొట్టడం, అందమైన అబద్ధాల ప్రకటనల తో మోసాలు చేయడం, మా రుద్రాక్షలు కొంటే మీకు అదృష్ట దేవత అంటువ్యాధి వలె సోకుతుందంటూ పలు విధాలుగా మనం వినియోగదారులుగా నిత్యం సత్యంగా ఫూల్ అవుతూనే ఉన్నాం.

**చిలిపి సరదాల నెలవు ఆల్ ఫూల్స్ డే :** అనాదిగా ప్రపంచ దేశాలు 01 ఏప్రిల్ రోజున ఏప్రిల్ ఫూల్స్ డే లేదా ఆల్ ఫూల్స్ డే నిర్వహించుకోవడం చూస్తేనే ఉన్నాం. ఆత్మీయులను సరదాగా ఆట పట్టించడం, క్షణ కాలంపాటు అబద్ధాలతో సహచరులు లేదా బంధువులను ఆశ్చర్యచకితులను లేదా ఫూల్ చేయడం, లేని దానిని ఉన్నట్లు లేదా ఉన్న దానిని లేనట్లుగా భ్రమింపజేయడం, జోక్స్ వేసుకొని నవ్వుకోవడం, చిలిపిగా ఒకరినొకరు మోసం చేసుకోవడం, అబద్ధపు వార్తలను సామాజిక మాద్యమాల్లో పోస్ట్ చేయడం లాంటి పలు ప్రవర్తనలతో ఏప్రిల్ ఫూల్ అంటూ సంతోషంగా గడపడం ఆల్ ఫూల్స్ డేకు మాత్రమే సొంతం.

హానికరం కాని, మరొకరి మనసు నొప్పించని జోక్స్, అవమానకరం కాని అవాస్త వ సమాచారాలు, ఆట పట్టించే సందర్భాలతో కొనసాగుతున్న ఆల్ ఫూల్స్ డే ప్రపంచ మానవాళిని సంతోష సాగరంలో ముంచేయడంతో పాటు మానసిక సాంత్వన చేకూర్చడం జరుగుతున్నది. నేటి ఏప్రిల్ ఫూల్ డే సరదాగా గడపాలని, మనవల్ల మరొకరి మనసు నొచ్చుకోకూడదని అర్థం చేసుకుంటూ ఆనందంగా ఆల్ ఫూల్స్ డేను జరుపుకుందాం. దైనందిన వేగవంతమైన జీవన విధానంలోంచి కొంత సమయాన్ని కేటాయించి ఏప్రిల్ ఫూల్ అంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ ఈ రోజైనా ఉల్లాసం గా గడుపుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# మహాత్ముల మార్గమే స్ఫూర్తి

1827, ఏప్రిల్ 11వ తేదీన జన్మించిన జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు తన జీవితాన్ని ధార బోసిన సామాజిక విప్లవ కారుడు... అంతే కాకుండా, మహిళల్లో విద్యావ్యాప్తి చేయ డానికి స్వయంగా తన భార్య సావిత్రి బాయ్‌కి చదువు నేర్పి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మార్చి ఆనాడే అనేకమంది బాలికలను, మహిళలను విద్యా వంతులుగా చేయడానికి కృషి చేసాడు. కనీస మానవ హక్కులు లేకుండా జీవిస్తు న్న శూద్రులు, అతి శూద్రులకు పాఠశాల లు, వసతులు ఏర్పాటుచేసి, విద్యాబుద్ధులు నేర్పిన విద్యాదాత జ్యోతిరావు పూలే.

1891, ఏప్రిల్లో 14వ తేదీన జన్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో రకాల సామాజిక వివక్షతలు, కులపరమైన అవమానాలు ఎదుర్కొని, తన మేధస్సు ద్వారా దేశానికే తలమానికంగా నిలిచిన రాజ్యాంగం రచించి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు అండదండలు అందించిన మహోన్నతుడు. ప్రాథమిక హక్కులు పొందుపరచటం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సమన్యాయం అందించిన దార్శనికుడు... ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ ధోరణితో పెత్తనం చెలాయిస్తున్న నేటి కేంద్ర పాలకులను అంబేద్కర్ స్ఫూర్తితో ప్రశ్నించాలి. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా, లౌకిక ప్రజాస్వామ్య విధానాన్ని తుంగలో తొక్కుతున్న నేటి నేతలను ప్రజాస్వామ్య, అభ్యుదయ భావాలు కలిగిన వారు అందరూ ప్రశ్నించాలి. సమసమాజ నిర్మాణానికి అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి.

1908, ఏప్రిల్ 5వ తేదీన జన్మించిన బాబు జగజ్జీవన్ రామ్ జీవితం మన అందరం ఆదర్శంగా తీసుకోవాలి. నిమ్న వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు. అగ్రకులాల అహం భావాన్ని ధిక్కరించిన ధీరోదాత్తుడు. అంచంచలమైన ఆత్మవిశ్వాసంతో, అంచెలంచెలుగా ఎదిగి భారత ఉప ప్రధానిగా ఉన్నత స్థానానికి చేరుకుని, పదవులను బాధ్యతలు స్వీకరించి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగజ్జీవన్ రామ్...

ఈ ఏప్రిల్ నెలలో యాదృచ్ఛికంగా జన్మించిన ఈ ముగ్గురు మహాత్ముల జీవితాలు భారత సమాజంలో అనేక మార్పులకు నాంది పలికాయి. భారతదేశంలో నేటికీ కొనసాగుతున్న కుల, మత, ప్రాంతీయ, భాష, లింగ వివక్షతలపై పూలే అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని సమసమాజం స్థాపనకు కృషి చేయడమే మనం అందరం వారికి అర్పించే ఘన నివాళి.

# అటు ఆకలి కేకలు.. ఇటు ఆహారం వృథా!



మేకిరి దామోదర్
9573666650

మానవ మనుగడకు శక్తి, సంపద కావాలి అందుకే కోటి విద్యలు కూటి కోసమే అంటారు. తిండి కలిగితె కండ కలదోయి కండగలవాడే మనిషోయి అన్నారు గురుజాడ. ఆధునిక కాలంలో సమాజం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, ప్రపంచ(దేశ)వ్యాప్తంగా పట్టెడు అన్నంకోసం ఆకలి కేకలు ఒకవైపు సంపద కేంద్రీకృతంతో ఇంకోవైపు మానవ అసమ సమాజ పరిస్థితులను పరిశీలిద్దాం..

ఆకలికి కులం, మతం, దేశమంటూ కూడా ఉండదు. అంతేకాదు తినే ఆహార పదార్థాలను వ్యర్థం చేయడంలో కూడా ఇవేవీ అడ్డు రాలేదంటున్నది ఐక్యరాజ్యసమితి నివేదిక. ప్రపంచంలో 78 కోట్ల మంది ప్రజలు ఆకలితో అల్లాడుతుంటే ఆహార పదార్థాలలో ఐదో వంతు డ్రైనేజీలోకి పోతున్నాయి. ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్ 2024లో ఈ విషయాలు ప్రస్తావించింది. ప్రపంచంలో పారబోస్తున్న ఆహార పదార్థాలు1.05 మిలియన్ టన్నులు. ఇది మొత్తం ఆహార పదార్థాలలో 19శాతం. ఇంత ఆహార వ్యర్థం ఎక్కడి నుంచి అవుతున్నది అని ప్రశ్నించుకుంటే, ప్రధానంగా కుటుంబాలలోని వంటిళ్ళు కారణంగా చెప్తున్నది ఈ నివేదిక. స్టార్ హోటల్స్, రెస్టారెంట్లది తర్వాత స్థానం అంటున్నది. ఆహార పదార్థాలు వ్యర్థం చేయడంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య కూడా తేడా ఉన్నది. గ్రామీణ ప్రాంతాలలో తక్కువగాను, పట్టణ ప్రాంతాలలో ఎక్కువగాను ఈ వ్యర్థం జరుగుతున్నది. అంతేగాక ఆహార పదార్థాల రవాణాలో కూడా 13శాతం ఉపయోగపడకుండా పోతున్నది. ఇక భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుంటే మన దేశానిది రెండో స్థానం. 78 లక్షల టన్నుల ఆహార పదార్థాలు దేశంలో వ్యర్థంగా పోతున్నాయి. ప్రతి ఏటా తలసరి 55 కిలోల ఆహారం వృథా అవుతున్నది. ఈ వృథా దేశంలోనే ప్రజలందరి కడుపు నిండిన తర్వాత పరిస్థితి కాదు. దాదాపు 20 కోట్ల మంది ఆహారం లభించక పస్తులతో రోజులు వెల్లదీస్తున్నారు. ఆ నివేదిక ఇండియాను, చైనాను ఈ విషయంలో వేలెత్తి చూపిందో కానీ, అమెరికాలో ఈ దేశాల కంటే ఎక్కువగా ఏడాదికి తలసరి 73 కిలోల ఆహారం పాబోస్తున్నారు. ఆహారం ఎందువల్ల వ్యర్థం అవుతున్నదో కూడా ఈ వేదిక పరిశీలనగా చెప్పింది. అవసరానికి మించివండడం, రిఫ్రిజిరేటర్ లాంటి ఆహారం నిలువచేసే సదుపాయాలు లేకపోవడం వంటి వాటిని నివేదికలో పేర్కొంది. ఇటువంటి వ్యర్థాలను తగ్గించడానికి జీరో హంగర్ ఇండెక్స్, రిటైల్ వినియోగదారుల స్థాయిలో ఈ వ్యర్థాన్ని తగ్గించే ఎస్‌డీజీ 12.3 వంటి కార్యక్రమాలను యుఎన్‌ఓ తీసుకుంటున్నది. అంతేకాదు పంట పొలం నుంచి విఫణికి చేరేలోపే దేశంలో ఆహార పదార్థాలు భారీగా మట్టి పాలవుతున్నాయి. ఆహార వృథా వల్ల ఇండియా ఏడాదికి రూ.లక్షల కోట్ల దాకా నష్టపోతుంది.. అటు పేద (అభాగ్యు)ల ఆకలి కేకలు దౌర్భాగ్యం వెంటాడుతుంటే! ఇటు మానవ నిర్లక్ష్యంతో ఆహార వృథా కొనసాగుతోంది. దీన్ని కట్టడి చేయాల్సిన అవసరం ముమ్మాటికి మనపైనే ఉంది. మరోవైపు..





**సంపద సంపన్ను(కుబేరు)ల చేతిలో కేంద్రీకృతం అయిపోతుందో పరిశీలిద్దాం:** 2024లో నైట్ ఫ్రాంక్ అంతర్జాతీయ స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ నివేదిక మేరకు, 2023లో అధిక సంపద కలిగిన కుబేరులు, కోటీశ్వరులు సంఖ్య (హెన్ డబ్ల్యు ఐ) 80,686 మంది ఉంటే 2024లో ఈ సంఖ్య 85,698కు చేరింది. 2028 నాటికి ఈ సంఖ్య 93,7503 చేరొచ్చని అంచనా వేసింది. అధిక సంపద కలిగిన వ్యక్తుల సంఖ్యాపరంగా భారత్ 85,698తో నాలుగో స్థానంలో ఉండగా, అమెరికా 9,05, 413 మంది, చైనా 4,71, 634మందితో, జపాన్ 1,22,119మందితో మూడు స్థానాల్లో ఉన్నాయి. భారత్ 85.698 మందితో నాలుగు, జర్మనీ 69.796 మందితో ఐదో స్థానం, కెనడా 64,982 మందితో ఆరోస్థానం, బ్రిటన్ 55,667తో ఏడో స్థానంలో, ఫ్రాన్సు 51,254తో ఎనిమిదో స్థానంలో, ఆస్ట్రేలియా 42,789తో తొమ్మిదో స్థానంలో, హాంకాంగ్ 42.715మందితో పదో స్థానంలో ఉన్నాయి. ప్రపంచ వాటాగా గుర్తించింది.

10 మిలియన్ డాలర్ల (రూ. 87 కోట్లకు) మించి ఆస్తు లు కలిగి ఉన్నవారిని అధిక సంపద కలిగిన వ్యక్తులు, కోటీశ్వరులు గా నివేదిక పరిగణించింది. భారత్‌లోనూ కుబేరుల బిలియనీర్ కనీసం రూ,8700 కోట్ల సంపద కలిగి ఉన్న వ్యక్తులు సంఖ్య కూడా గత ఏడాది పెరిగింది.

ప్రస్తుతం 191 మంది కుబేర్లకు భారత్ నివాసంగా ఉంది. గత ఏడాది 26 మంది ఈ జాబితాలో చేరారు. 2019లో ఏడుగు రే జత చేరారు. దేశంలోని కుబేరులందరి మొత్తం సంపద 950 బిలియన్ డాలర్లు. సుమారు రూ82.65 లక్షల కోట్లుగా ఉండొచ్చని నివేదిక అంచనా వేసింది. అంతేకాదు భారత్‌లో అధిక సంపద కలిగిన వ్యక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడానికి దోహదం చేస్తుందని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. అలాగే 2024లో ప్రపంచ వ్యాప్తంగా కోటీశ్వరుల సంఖ్య 4.4 శాతం పెరిగి, 23 లక్షలకు చేరింది. ప్రపంచవ్యాప్త కోటీశ్వరుల్లో దాదాపు 40 శాతం మంది అమెరికాలోనే ఉన్నారు. చైనాలో 20 శాతం మంది, జపాన్‌లో ఐదు శాతం మంది ఉన్నారు.ఇలా ప్రపంచంలో మరియు మన దేశంలో సామాజిక, ఆర్థిక,అసమానతలతో ఆకలి కేకలు మరోవైపు సంపన్నుల కుబేరుల సంఖ్య పెరుగుతూ సంపద కేంద్రీకృత మవవుతున్న తీరుతో ఆ రుగ్మతను కట్టడి చేయలేని పాలకుల విధానాలతో పేదరికంలో అభాగ్యుల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయి.

ఈ ఆర్థిక అసమానతలు, ఆకలికేకలు పెరిగిపోతున్నాయి. జరిగిన ఇన్నాళ్ల నిర్లక్ష్యాన్ని ఐక్యరాజ్య సమితి సుహృద్భావ వాతావరణాన్ని ఏర్పరిచి నివారించడానికి వెంటనే అంతర్జాతీయ స్థాయిలో పరిష్కారానికి పూనుకోవాలి. భారతదేశం కూడా ఏ అధ్యయనం, ఏ నివేదిక సూచీలు చూసిన అన్నింటిలో అధఃపాతాళానికి చేరిపోవడం చూస్తుంటే.. స్వతంత్ర భారతం ఆర్థిక, సామాజిక రాజకీయ, సమానత్వంను సాధించగలదా అనేది ప్రశ్నగానే మిగులుతోంది. ప్రస్తుత పరిస్థితుల తీవ్రత దృష్ట్యా దేశీయ, అంతర్జాతీయ స్థాయి పాలకులు విధానాలు మార్చుకొని సంపదను ఆకలి కేకలులేని సమ సమాజ స్థాపనకు పూనుకోవాలి.

# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలి

**న్యూఢిల్లీ :** దేశంలోని ప్రైవేటు, మైనారిటీయేతర విద్యాసంస్థల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు 15(5) అధికరణను అమలు చేసే విధంగా నూతన చట్టాన్ని తీసుకురావాలని విద్య, మహిళలు, చిన్నారులు, యువత, క్రీడల పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫార్సు చేసిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జై రామ్ రమేశ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. రాజ్యాంగంలోని 15(5) అధికరణ ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు, ఎస్‌సి, ఎస్‌టిలకు మైనారిటీ విద్యాసంస్థలు మినహా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తుంది. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో చట్టం తీసుకువస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. ఉన్నత విద్యా శాఖ పద్దులపై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇచ్చిన 364వ నివేదికలో నూతన చట్టం గురించి సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఆ కమిటీకి ఆయన చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

# ప్రార్థనలు చేస్తూనే 700 మంది సజీవ సమాధి



1700 పైగా మృతదేహాలు వెలికితీత

శిథిల్లాలోంచి బయటపడుతున్న సజీవులు

మయన్మార్‌లో ఓవైపు దీనస్థితి... మరోవైపు సైన్యం దాడులు

**యాంగాన్ :** మయన్మార్‌లో వస్తున్న ఆఫ్టర్ షాక్స్ (తదనంతరం ఆగని భూప్రకంపనలు) కారణంగా సహాయ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది. మయన్మార్, థాయ్‌లాండ్‌లలో సహాయచర్యలు సజీవుల కోసం ముమ్మర అన్వేషణ కొనసాగుతున్నాయి. మృతదేహాలు వీధుల్లో పడేసి ఉన్నాయి. వాటి నుండి దుర్వాసన వ్యాపిస్తోందని ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. బయట దేశాల నుండి ఆహారసహాయం కోసం సజీవులు ఎదురుచూస్తున్నారు. ఆదివారంనాడు కూడా వాయువ్య మాండలే ప్రాంతంలో రిచ్‌టర్ స్కేలుపై 5.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. అనేకదేశాలకు చెందిన సహాయబృందాలు శిథిలాలను వెలికితీస్తున్నాయి. భూకంపంలో 60 మసీదులు ధ్వంసమయ్యాయనీ, ఈ రమదాన్ సమయంలో 700 మంది భక్తులు భూకంపంవల్ల మరణించారని స్ప్రింగ్ రివల్యూషన్ మయన్మార్ ముస్లిం నెట్‌వర్క్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు తున్ కై చెప్పారు.

ఇప్పటివరకూ మయన్మార్‌లో 1700 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. 3,400 మంది గాయపడ్డారని, 300 మంది జాడ తెలియలేదని సైనిక ప్రభుత్వం సోమవారం నాడు ప్రకటించింది. ఐతే కృత్రిమ మేధస్సుద్వారా శాటిలైట్ విశ్లేషణ చేసినప్పుడు మాండలేలో 515 భవంతులు 80 నుండి 100 శాతం మేరకు ధ్వంసమైనట్లు తేలింది. మరో 1,524 భవంతులు 20 నుండి 80 శాతం మేరకు ధ్వంసమయ్యాయి. మరో 1,80,004 నిర్మాణాలు 20 శాతం మేరకు ధ్వంసమయ్యాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ సమాచారం ప్రకారం మూడు ఆసుపత్రులు పూర్తిగా ధ్వంసం కాగా, 22 ఆసుపత్రులు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. భారత్ సహా ఇతర దేశాల సహాయబృందాలు రెడ్‌క్రాస్ తదితర బృందాలతో శిథిలాలను వెలికితీసే పనిలో సహకరిస్తున్నాయి. చైనా 82 మందిని, హాంకాంగ్ 51మందిని, ఫిలిప్పైన్స్ 50 మందిని పంపింది. ఇండోనేసియా, ఐర్లాండ్, వియత్నాం, దక్షిణ కొరియా, రష్యా, న్యూజిలాండ్ దేశాలు కూడా సహాయ బృందాలను పంపుతున్నాయి. పది మిలియన్ పౌండ్లు ఆర్థిక సహాయం అందిస్తామని బ్రిటన్ విదేశాంగమంత్రి డేవిడ్ లమ్మీ చెప్పారు. ఉత్తర సగైంత్ ప్రాంతంలో కుప్పకూలి స్కూలు భవంతి నుండి నలుగురు వ్యక్తులను సజీవంగా బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా 36 గంటల తర్వాత ఒక వృద్ధురాలిని కూడా శిథిలాల నుండి సజీవంగా వెలికితీశారు. మాండలేలో కుప్పకూలిన ఒక అపార్ట్‌మెంట్ బిల్డింగు నుండి 29 మందిని రక్షించారు. గడచిన శుక్రవారం (మార్చి 28) 7.7 తీవ్రతతో మయన్మార్, థాయ్‌లాండ్‌లలో భూకంపం సంభవించింది. భూకంపం వచ్చిన ఆరు ప్రాంతాలలో మయన్మార్ ప్రభుత్వం నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. కాగా థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో మృతుల సంఖ్య 18కి పెరిగింది. నిర్మాణంలో ఉండగా భూకంపం వల్ల కుప్పకూలిన హైరైజ్ బిల్డింగ్ శిథిలాల్లో చిక్కుకున్న 79 మంది కార్మికులను వెలికితీసేందుకు ముమ్మర యత్నాలు జరుగుతున్నాయి. ఒకవైపు అత్యంత దీన పరిస్థితులు నెలకొన్నప్పటికీ మరోవైపు ప్రజాస్వామ్య అనుకూల పౌర దళాలపై సైన్యం గగనతల దాడులు కొనసాగిస్తోంది. సైన్యాన్ని అధికారం నుండి తొలగించాలని వారు ప్రయత్నం చేస్తున్నారు. ఆదివారంనాడు గ్రామాల్లో పౌర దళాలపై సైన్యం గగనతల దాడులు చేసిందని నేషనల్ యూనిటీ గవర్నమెంట్ (ఎన్‌యుజి) అంటే జుంటా సైన్యానికి వ్యతిరేకంగా ప్రజా దళాలు నడుపుతున్న సమాంతర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సతైంగ్ ప్రాంతంలో, షాన్ స్టేట్‌లో నేషనల్ లిబరేషన్ తాంగ్ ఆర్మీ నియంత్రణలో ఉన్న ప్రాంతాలలో మయన్మార్ సైన్యం గగనతల దాడులు చేస్తోంది. 2021లో సైనిక జుంటా బృందం అధికారం చేపట్టినప్పటినుండీ పౌర విముక్తి దళాలు తిరగబడటంతో అంతర్యుద్ధం కొనసాగుతోంది. ఈ అంతర్యుద్ధంవల్ల మౌలిక సదుపాయాల కొరత, ప్రభుత్వ అసమర్థత సహాయచర్యల్లో స్పష్టంగా గోచరిస్తున్నది.

**100 మి.డా.పైగా సహాయం కావాలి**

మయన్మార్‌లో కనీవినీ ఎరుగని రీతిలో భూకంప విలయం సంభవించిందని, ఈ పరిస్థితి నుండి ఆ దేశాన్ని కాపాడేందుకు 100 మిలియన్ డాలర్లు పైగా సహాయం కావాలని అంతర్జాతీయ స్వచ్ఛంధ సంస్థ రెడ్‌క్రాస్ ప్రకటించింది. ప్రపంచ దేశాలు సహాయం చెయ్యాలని కోరింది. ఆసుపత్రులన్నీ గాయపడిన వందలాదిమంది ప్రజలతో కిటకిటలాడుతున్నాయనీ, చికిత్స చేసేందుకు సిబ్బంది, రక్తం కూడా కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించింది. వేలాదిమంది ప్రజలు ఇళ్ళుకోల్పోయి ఆహారం లేక, ఆవాసం లేక, ఔషధాలు లేక అల్లాడుతున్నారనీ ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహారపథకం అధికార ప్రతినిధి ప్రకటించారు.



# ఔరంగజేబు సమాధిపై లేనిపోని రచ్చ



ఆర్‌ఎస్‌ఎస్ మాజీ నేత సురేశ్ జోషి

**నాగపూర్ :** ఔరంగజేబు సమాధి అంశాన్ని అనవసరంగా ప్రస్తావించి వార్తల్లోకి తెస్తున్నారని ఆర్‌ఎస్‌ఎస్ మాజీ ప్రధానాధిపతి సురేశ్ జోషి అన్నారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని మితవాద సంస్థలు చేస్తున్న డిమాండ్ల మధ్య వారి ప్రతినిధి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు సురేశ్ జోషి సోమవారంనాడు నాగపూర్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, అనవసరంగా ఈ అంశాన్ని లేవనెత్తుతున్నారన్నారు. ఎలాంటి మతవిశ్వాసాలు ఉన్నవారైనా ఆ సమాధి ప్రదేశాన్ని సందర్శించవచ్చుననీ అన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజినగర్‌లో ఔరంగజేబు సమాధి ఉంది. చరిత్రను కులం,మతం ప్రాతిపదికపై చూడకూడదని మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధిపతి రాజ్ థాక్రే ఆదివారంనాడు అన్నారు. ఔరంగజేబు సమాధి విషయంలో మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వాట్సాప్ ద్వారా చరిత్రకు సంబంధించిన సమాచారాన్ని ఎవరైనా పంపిస్తే దానిపై ఆధారపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని కూడా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మొఘల్ చక్రవర్తులు శివాజీ ఆలోచనాదృక్పథాన్ని నాశనం చేయాలని ప్రయత్నించారని, కానీ ఆ ప్రయత్నంలో వారు విఫలమయ్యారనీ, మహారాష్ట్రలోనే వారు మరణించారనీ థాక్రే అన్నారు. బిజాపూర్ జనరల్ అఫ్జల్‌ఖాన్‌ను ప్రతాప్‌గఢ్ కోట సమీపంలో సమాధిచేశారని, ఐతే ఛత్రపతి శివాజీ మహరాజ్ అనుమతి లేకుండా ఆ పని జరగదని థాక్రే అన్నారు. విశ్వహిందూ పరిషత్ నాయకత్వంలో నిరసన ప్రదర్శన సందర్భంగా పవిత్రమైన ఛాదర్‌ను కాల్చిబూడిద చేశారన్న వదంతులు రావడంతో మహారాష్ట్రలో ఈనెలారంభంలో హింస చెలరేగింది. రాజ్‌థాక్రే వ్యాఖ్యలను జోషి దృష్టికి తీసుకురాగా, ఔరంగజేబు విషయాన్ని అనవసరంగా ప్రస్తావిస్తున్నారని సమాధానం చెప్పారు. ''ఔరంగజేబు భారతదేశంలో మరణించాడు, అందువల్ల ఆయన సమాధి ఇక్కడ నిర్మించారు, ఆయనపై విశ్వాసం ఉన్నవారికి అది కొనసాగుతుంది'' అన్నారు.

''మనకు ఛత్రపతి శివాజీ ఒక ఆదర్శవంతుడు, ఆయన అఫ్జల్‌ఖాన్ సమాధి నిర్మించాడు, ఇది భారతదేశ ఉదారతకు, దయాళుత్వానికి చిహ్నం, ఇది భారత సర్వసమ్మేళనానికి చిహ్నం, ఆ సమాధి అలాగే ఉంటుంది, వారి మత విశ్వాసాలు కొనసాగుతాయి'' అని జోషి అన్నారు.ఈనెలారంభంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన అధికార ప్రతినిధి సునీల్ అంబేద్కర్ మాట్లాడుతూ, 17వ శతాబ్దం నాటి ఔరంగజేబు సమాధి ఇంకా ఉండటం అసంబద్ధమైన విషయమని విమర్శించారు. ఔరంగజేబు సమాధిని అక్కడి నుండి వేరే చోటకు తరలించాలా? మొఘల్ పాలకులకు ఈనాడు కాలం చెల్లింది కదా? అని ప్రశ్నించగా, ఆ సమాధి తరలింపు అసంబద్ధమైనదని జోషి అన్నారు.

## ప్రాణత్యాగానికైనా సిద్ధమే

ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ



**కోల్‌కతా :** బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మత సామరస్యాన్ని ఎవరూ దెబ్బ తీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని అన్నారు. బిజెపి 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారం నాడు జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు. కాషాయ పార్టీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండియన్‌నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బిజెపి చూస్తోందని, అలా తాము జరగనీయమని చెప్పారు. 'మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజం గురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బిజెపి చేతులు కలిపాయి. మేము ఒంటరి పోరాటం చేస్తున్నాం. అన్ని మతాల కోసం మేము ప్రాణత్యాగానికి కూడా సిద్ధం. మైనారిటీలను రక్షించడం మెజారిటీల కర్తవ్యం. మెజారిటీలతో కలిసి జీవించడం మైనారిటీల కర్తవ్యం'' అని మమత పేర్కొన్నారు.

# ఆఫ్‌షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి

ప్రధానికి లేఖ రాసిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ :** కేరళ, గుజరాత్, అండమాన్, నికోబార్ దీవుల తీరప్రాంతంలో ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇచ్చే టెండర్లను రద్దు చేయాలని కోరుతూ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వడం వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లితుందన్నారు. ఆఫ్‌షోర్ మైనిం గ్ ప్రభావాన్ని తీవ్రంగా అంచనా వేయకుండా ప్రైవేట్ ఆటగాళ్లకు అనుమతులివ్వడం ఆందోళనకరమన్నారు. 'కేరళ, గుజరాత్, అండమాన్, నికోబార్ తీరప్రాంతంలో ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రధానమంత్రికి రాసిన లేఖలో రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అఫ్‌షోర్ మైనింగ్ కోసం టెండర్లు వేసిన తీరుపై తీరప్రాంత ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారని రాహుల్ పేర్కొన్నారు. లక్షలాది మంది మత్స్యకారులు తమ జీవనోపాధి, జీవన విధానంపై మైనింగ్ ప్రభావం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని ఆయన అన్నారు. స్థానికుల అభిప్రాయాలు తీసుకోకుండా, పర్యావరణ పరిస్థితుల్ని పరిగణలోకి తీసుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వడాన్ని ఖండిస్తున్నట్లు రాహుల్ తన లేఖలో తెలిపారు. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ చేశారు. ఆఫ్‌షోర్ ఏరియాస్ మినరల్ సవరణ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ నేత తెలిపారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో మెరైన్ లైఫ్‌కు ప్రమాదం ఏర్పడుతుందని, కోరల్ రీఫ్స్ డ్యామేజ్ జరుగుతుందని, మత్స్య సంపద కూడా తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. 13 ప్రదేశాల్లో ఆఫ్ షోర్ మైనింగ్ కోసం ఖనిజ మంత్రిత్వశాఖ టెం డర్లు ఆహ్వానించింది. ఆ సమయంలో తీవ్ర నిరసనలు జరిగినట్లు రాహుల్ తన లేఖలో తెలిపారు. 13 బ్లాక్‌లలో ముఖ్యమైన చేపల పెంపకానికి ఆవాసమైన కొల్లం తీరంలో నిర్మాణ ఇసుకను తవ్వడానికి మూడు బ్లాక్‌లు, సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు ఉన్నాయని గాంధీ అన్నారు. కేరళ విశ్వవిద్యాలయం అక్వాటిక్ బయాలజీ, ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్ ) నిర్వహించిన సర్వేలో ముఖ్యంగా కొల్లంలో ఆఫ్‌షోర్ మైనింగ్ చేపల పెంపకంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని కనుగొన్నట్లు ఆయన పేర్కొన్నారు. కేరళలో 11 లక్షలకు పైగా ప్రజలు చేపల వృత్తిపై ఆధారపడుతున్నారని పేర్కొంటూ, ఇది వారి సంప్రదాయ వృత్తి అని, వారి జీవన విధానంతో దగ్గరి సంబంధం కలిగి ఉందని ఆయన అన్నారు. 'ఆఫ్‌షోర్ మైనింగ్ కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా శాస్త్రీయ అంచనా లేకుండా కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఆందోళనకరం' అని ఆయన ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో, ఆఫ్‌షోర్ మైనింగ్ బ్లాక్‌ల కోసం జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా డిమాండ్ చేస్తున్నానన్నారు. అంతేకాకుండా, ఆఫ్‌షోర్ మైనింగ్ వల్ల కలిగే పర్యావరణ, సామాజిక ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయడానికి కఠినమైన శాస్త్రీయ అధ్యయనాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే ఏదైనా ప్రధాన నిర్ణయం తీసుకునే ముందు అన్ని స్థానికుల, ముఖ్యంగా మన మత్స్యకారులను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 'వారి జీవితాలు మన మహాసముద్రాల విధితో ముడిపడి ఉన్నాయి. అందరికీ స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి మనం సమష్టిగా పని చేద్దాం' అని రాహుల్ మార్చి 25న రాసిన లేఖలో ప్రధానమంత్రికి తెలిపారు.

## మోదీ రిటైర్‌మెంట్?

అందుకే ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి : సంజయ్‌రౌత్




**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీపై శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంపై మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని, ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ఆర్‌ఎస్‌ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు తదుపరి బిజెపి చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన మోహన్ భగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నాను' అని సంజయ్ రౌత్ అన్నారు.

**2029లోనూ మోదీనే దేశ ప్రధాని: దేవేంద్ర ఫడణవీస్**

ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పూర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్ చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆర్‌ఎస్‌ఎస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్ ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు.

# కర్ణాటక రంజాన్ వేడుకల్లో పలుచోట్ల వక్ఫ్ సవరణ బిల్లుపై శాంతియుత నిరసన



**బెంగళూరు :** కర్ణాటకలోని కొన్ని కొన్ని ప్రాంతాలలో రంజాన్ ప్రార్థనలు, పర్వదిన వేడుకల సందర్భంగా సోమవారంనాడు వక్ఫ్ సవరణ బిల్లు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. కర్ణాటక మంత్రి రహీమ్ ఖాన్ కూడా ప్రజలతోపాటు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింల ఆలోచనలకు భిన్నంగా వక్ఫ్ సవరణ బిల్లు తలపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేతులకు నల్ల బ్యాండ్స్ ధరించి శాంతియుత పద్ధతులలో నిరసన తెలియజేశారు. తెలిసిన సమాచారం ప్రకారం బీదర్, మాండ్య, బెలగావి తదితర ప్రాంతాలలో రంజాన్ ప్రార్థనల సందర్భంగా చేతులకు నల్లబ్యాండ్స్ ధరించి భక్తులు ప్రార్థనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆ విధంగా తమ నిరసన తెలియజేశారు. క్రీడలు,యువజన శాఖా మంత్రి ఖాన్ బీదర్‌లో రంజాన్ ప్రార్థనలు చేసిన సందర్భంగా తన చేతికి నల్ల బ్యాండ్ ధరించి నిరసన తెలియజేశారు. ఆయన తన అనుచరులతో కలిసి నల్లబ్యాండ్లు చేతికి ధరించి మసీదుకు వెళ్ళారు. వక్ఫ్ సవరణను వ్యతిరేకిస్తూ శాంతియుత పద్ధతులలో నిరసన తెలియజేశారు. మాండ్య పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు నహీమ్ కూడా చేతికి నల్లబ్యాండ్ ధరించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన అనుచరులు కూడా చేతులకు నల్లబ్యాండ్లు ధరించారు. పాత్రికేయులతో నహీమ్ మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తాము మౌనంగా, శాంతియుత పద్ధతులలో నిరసన తెలియజేశామన్నారు. బెలగావి ఓ సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలు కూడా చేతికి నల్ల బ్యాండ్స్ ధరించి నిరసన తెలియజేశారు. నిషేధిత ఉగ్రవాద సంస్థ పిఎఫ్‌ఐకి అక్రమంగా నిధులు సరఫరా చేశారన్న ఆరోపణలపై లెక్కలు చూపించని సొమ్ము కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈనెలారంభంలో ముస్లిం సంఘ నాయకుడు ఎం.కె.ఫైజీని అరెస్టు చేశారు. ఫైజీని విడుదల చేయాలని కోరుతూ కిత్తూరులో సోషల్ డెమొక్రటిక్‌పార్టీకి చెందిన ముస్లింలు నిరసన తెలియజేశారు. దీంతోపాటు వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కూడా వారు డిమాండ్ చేశారు. పిఎఫ్‌ఐకి, ఈ సోషల్ డెమొక్రటిక్ పార్టీకి మధ్య సంస్థాగతమైన సంబంధాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చెబుతున్నది. 2009లో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియాను స్థాపించారు. దీనికి ఢిల్లీలో కేంద్రకార్యాలయం ఉంది. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అనే ఉగ్రవాద సంస్థకు ఇది రాజకీయ విభాగంగా పనిచేస్తున్నది. 2022లో ఈ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు నివేదికను ఆమోదించింది. సంయుక్త పార్లమెంటరీ కమిటీ దీనిని పరిశీలించి కొన్ని సిఫార్సులు చేసింది. ఈ బిల్లును మైనారిటీ వ్యవహారాలశాఖామంత్రి కిరెణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత 2024 ఆగస్టునెలలో సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు ఈ బిల్లును పంపారు. మెజారిటీ ఓటుతో పార్లమెంటరీ కమిటీ తన నివేదికను ఆమోదించింది. ప్రతిపక్షాలకు చెందిన 11 మంది ఎంపీలు ఈ బిల్లును జెపిసిలో వ్యతిరేకించారు. జెపిసికి పంపిన వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశాలలో తిరిగి ప్రవేశపెడతామని మార్చి 28వ తేదీన కేంద్ర హోంశాఖామంత్రి అమిత్ షా ఒక ప్రకటన చేశారు.

**తిరిగి పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లు**

వక్ఫ్ సవరణ బిల్లును తిరిగి పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరెణ్ రిజిజు సోమవారంనాడు ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. ఈ సవరణ బిల్లులో ఉన్న అంశాలు సమాజంలో ప్రజలమధ్య అశాంతిని సృష్టించి వారిని తప్పుతోవ పట్టించే విధంగా ఉన్నాయన్న కొన్ని రాజకీయపార్టీలు, సంస్థలు విమర్శలు చేసిన పూర్వరంగంలో రిజిజు ఈ ప్రకటన చేశారు. రంజాన్ సెలవు దినం తర్వాత పార్లమెంటు మంగళవారంనాడు సమావేశమవుతుంది. ఈ సమావేశం ప్రారంభం కాగానే వక్ఫ్ బిల్లును తిరిగి పార్లమెంటులో ఎప్పుడు ప్రవేశపెట్టాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాజకీయపార్టీలతో సభలో సంప్రదంపులు చేసిన తర్వాత ఈ బిల్లును ఎప్పుడు పునఃప్రవేశపెట్టేదీ నిర్ణయిస్తామన్నారు. వీలైనంత త్వరగానే ఈ బిల్లును తిరిగి సభలో ప్రవేశపెడతామన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ నాలుగోతేదీతో ముగుస్తాయి. ఈ బిల్లును లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఆమోదించాల్సి ఉంది. అప్పుడే ఈ బిల్లు చట్టరూపం ధరిస్తుంది. వీలైతే బుధవారంనాడు ఏప్రిల్ రెండో తేదీన ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింమత ప్రయోజనాలకు వ్యతిరేకమైనదని విమర్శిస్తున్నాయి. అనేక ముస్లిం సంఘాలు, సంస్థలు కూడా ఈబిల్లుకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిపాయి. రిజిజు పాత్రికేయులతో మాట్లాడుతూ, కొన్ని రాజకీయపార్టీలు, సంస్థలు ముస్లిం సమాజాన్ని తప్పుతోవ పట్టించే విధంగా ఉద్రిక్తలు రెచ్చగొడుతున్నాయని, అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. రంజాన్ సందర్భంగా చేతులకు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేయడం ద్వారా ముస్లింలకు వీధుల్లోకి రప్పించి రెచ్చగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రతిపక్షాలపై ఆయన విమర్శలు చేశారు. మసీదులు వంటి ముస్లింల ఆస్తులను ప్రభుత్వం ఎత్తుకుపోయేందుకు ప్రయత్నం చేస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రిజిజు విమర్శించారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కూడా దేశంలో ఇదేవిధమైన ప్రచారం చేశారని, ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఒక్కముస్లిం కూడా తన పౌరసత్వాన్ని కోల్పోలేదని అన్నారు. ఈ బిల్లును శ్రద్ధగా అధ్యయనం చేయాలనీ, ప్రభుత్వంతో చర్చించాలని ప్రతిపక్షాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రార్థనా స్థలాల చట్టంపై నేడు సుప్రీంకోర్టులో విచారణ

**న్యూఢిల్లీ :** ప్రార్థనాస్థలాల (ప్రత్యేక నిబంధనల) చట్టం–1991 చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నిర్ణీత ప్రకారం మంగళవారం నాడు విచారణ చేపడుతుంది. 1947 ఆగస్టు 15వ తేదీ నాటికి దేశంలో ఉన్న మత ప్రార్థనా స్థలాల ప్రతిపత్తిని యథాతథంగా కొనసాగించాలన్న 34 ఏళ్ళ నాటి ఈ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం నిర్ణీత ప్రకారం ఈ పిటిషన్‌పై వాదనలు వింటుంది. 1947 ఆగస్టు 15వ తేదీ నాటికి దేశంలో ఉన్న మతపరమైన ప్రార్థనాప్రదేశాలను 1991 చట్టం ప్రకారం యథాతథంగా కొనసాగించాలి. వాటిల్లో మార్పులను, మతపరమైన నిర్వహణలో మార్పులను ఈ చట్టం నిషేధిస్తున్నది. ఐతే అయోధ్యలో ఉన్న రామజన్మభూమి–బాబ్రీ మసీదు అంశానికి ఈ చట్టపరిధి నుండి మినహాయింపు లభించింది. మతపరంగా ఉన్న నిజమైన ప్రార్థనా ప్రదేశాల పవిత్రతను పునరుద్ధరించాలని కోరుతూ తగిన ఉత్తర్వులు జారీ చేసేందుకు అనుమతి ఇచ్చేలా మార్గదర్శకాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును పిటిషనర్ కోరారు. ఈ చట్టంలోని సెక్షన్ 42ను పిటిషనర్ సవాలు చేశారు. ప్రార్థనాస్థలాలకున్న మతపరమైన మార్పులను నిషేధించడాన్ని సవాలు చేశారు. ఈ విషయంలో తాజా కేసులు నమోదైన విషయాన్ని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ప్రియాంకాగాంధీ కాన్వాయ్‌ను అడ్డుకున్న యూట్యూబర్ అరెస్టు

**త్రిసూర్ (కేరళ) :** లోక్‌సభ సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా వాహనాల కాన్వాయ్‌ను అడ్డుకున్నాడన్న ఆరోపణలపై ఒక యూట్యూబర్‌ను పోలీసులు సోమవారంనాడు అరెస్టు చేశారు. తర్వాత అతడిని స్టేషన్ బెయిలుపై విడుదల చేశారు. అతడి కారును స్వాధీనం చేసుకున్నారు. మల్లాపురం జిల్లాలో ఉదయం నుండి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న పియాంకాగాంధీ వందూర్ నుండి కోచి విమానాశ్రయానికి వెళుతుండగా శనివారం రాత్రి 9.30 గంటల సమయంలో ఎలనాడులోని మన్నుత్తి బైపాస్ జంక్షన్‌లో యూట్యూబర్ ప్రియాంకా కాన్వాయ్‌ను అడ్డుకున్నాడు. నిందితుడు ఉద్దేశపూర్వకంగా తన కారును కాన్వాయ్ ఎదురుగా ఆపేశాడు. కాన్వాయ్ లో అన్నిటికంటే ముందుగా వస్తున్న వాహనం పెద్దగా శబ్దంచేస్తూ రావడంతో ఆగ్రహించిన నిందితుడు తన కారును రోడ్డుకు అడ్డంగా ఆపేశాడు. అతడిని సబ్‌ఇన్‌స్పెక్టర్ పక్కకు తప్పించేందుకు ప్రయత్నించగా పోలీసులతో ఘర్షణకు దిగాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## విద్యార్థుల ఆత్మహత్యలపై సుప్రీం టాస్క్‌ఫోర్స్
# ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు అరికట్టి, వారి మానసిక ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు ఒక నివేదిక సమర్పించాలని కోరుతూ సుప్రీంకోర్టు నియమించిన జాతీయ కర్తవ్య నిర్వహణా బృందం (నేషనల్ టాస్క్‌ఫోర్స్) తన విధి నిర్వహణ ప్రారంభించింది. నాలుగు నెలలలో ఈ బృందం ప్రాథమిక నివేదిక సమర్పించాలి. ఎనిమిది నెలల గడువులో తుది నివేదికను సమర్పించాలి. నివేదిక తయారు చేసేందుకు బృందం సభ్యులు ప్రజలను, విద్యాసంస్థలను సంప్రదిస్తారు. మానసిక ఆరోగ్య వృత్తి నిపుణులతో, విద్యార్థులతో, తల్లితండ్రులతో చర్చిస్తారు. ఒక వెబ్‌సైటును కూడా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తుంది. ప్రజలనుండి సలహాలు, సూచనలు తీసుకోవడానికి ఒక సోషల్ మీడియా వేదికను కూడా ప్రారంభిస్తుంది. జస్టిస్ జె.బి.పార్థీవాలా సారథ్యానగల ధర్మాసనం మార్చి 24వ తేదీన మైలురాయిగా పేర్కొనదగిన ఒక తీర్పు ఇచ్చింది. ఉన్నత విద్యాసంస్థలలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థుల కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వీటికి కారణాలు అన్వేషించి ఆత్మహత్యలను అరికట్టేందుకు, అలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక జాతీయ కర్తవ్య నిర్వహణా బృందం (ఎన్‌టిఎఫ్)ను ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు చెప్పింది. దేశంలోని ఐఐటి ఢిల్లీలో చదువుకుంటున్న ఇద్దరు విద్యార్థులు 2023లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. ఆ మేరకు పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.



సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర భట్, నాయకత్వాన ఈ ఎన్‌టిఎఫ్‌ను సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. ఈ బృందంలో డా.ఆలోక్ సరిన్, ప్రొఫెసర్ మేరీ ఇ.జాన్, అర్మన్ అలీ, ప్రొఫెసర్ రాజేంద్ర కచ్రూ, డా.ఆక్సాషేక్, డా.సీమా మెహ్రోత్రా, ప్రొఫెసర్ విర్గినియస్ గ్జాగ్జా, డా.నిధి సభర్వాల్, కుమారి అపర్ణాభట్‌లు ఈ ఎన్‌టిఎఫ్‌లో సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ కీలక శాఖలకు చెందిన అధికారులు ఈ కమిటీలో ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉన్నారు. వీరిలో కేంద్ర ఉన్నత విద్యామంత్రిత్వశాఖ, మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖలకు చెందినవారు కూడా సభ్యులుగా ఉన్నారు. మార్చి 29వ తేదీన ఈ జాతీయ టాస్క్‌ఫోర్స్ మొదటి సమావేశం నిర్వహించింది. తన నివేదికను తయారు చేసేందుకు అనుసరించాల్సిన ప్రాథమిక విధానాన్ని రూపొందించుకుంది. ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణాత్మక సిఫార్సులతో ఒక నివేదిక తయారుచేయాలని సమావేశం నిర్ణయించింది. ప్రస్తుత విధానాలను, చెల్లుబాటులో ఉన్న సంబంధిత చట్టాలను సమీక్షించాలని ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులు భావించారు. ఉన్నత విద్యాసంస్థలలో ఆత్మహత్యలకు మూలకారణాలు అన్వేషించేందుకు ఒక ప్రణాళిక రూపొందించుకుంది. ఇందుకు సంబంధించిన అన్ని వర్గాలను, సంస్థలను, సంబంధిత ముఖ్యులను, బాధిత కుటుంబాలను, విద్యార్థులను కలిసి అభిప్రాయ సేకరణ చేయాలని నిర్ణయించింది.

## దేశంలో 1,316 మంది
# ఐఎఎస్‌ల కొరత

**న్యూఢిల్లీ :** నిర్ణీత కాల పరిమితిలోగా తమ ఆస్తుల వివరాలను ఫైల్ చేయడంలో విఫలమైన ఐఎఎస్ అధికారులకు పెనాల్టీ విధింపు, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం సూచించింది. సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, న్యాయ, చట్ట శాఖల డిమాండ్‌లపై పార్లమెంటరీ స్థాయీ సంఘం 145వ నివేదికను పార్లమెంట్‌కు మార్చి 27న సమర్పించింది. 2024లో 91, అంతకుముందు సంవత్సరంలో 73 మంది ఐఎఎస్ అధికారులు తమ స్థిరాస్తుల వివరాలను ఫైల్ చేయాలన్నది అందులో పేర్కొంది. కొన్ని పోస్టులకు విజిలెన్స్ క్లియరెన్స్ తప్పనిసరి అని, అలా 15 మంది ఐఎఎస్ అధికారులకు 2023లో, 12 మందికి 2022లో, 14 మంది 2021లో ఆస్తుల వివరాలు ఫైల్ చేయనందుకు వారికి క్లియరెన్స్ లభించలేదు. ఐఎఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఫైల్ చేసే విధంగా చూసేందుకు కేంద్రీకృత పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.

**చంద్రమౌళి కమిటీ సిఫార్సులు అమలు చేయాలి:** దేశంలో 1,316 ఐఎఎస్ అధికారుల కొరత ఉందని, పెరుగుతున్న పరిపాలన యంత్రాంగం డిమాండ్‌కు అనుగుణంగా నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం కోరింది. మొత్తం ఐఎఎస్ అధికారుల సంఖ్య 6,858 కాగా (అందులో 4,781 మంది ప్రత్యక్ష, 2,077 మంది పదోన్నతి ద్వారా నియామకం), 5,542 మంది (3,987 ప్రత్యక నియుక్తులు, 1,555 పదోన్నతి) ఉన్నారు. ప్రస్తుతం 1,316 ఐఎఎస్ అధికారుల కొరత కారణంగా వివిధ స్థాయిల్లో పరిపాలన సామర్థ్యం, పాలనలో తీవ్రమైన ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఐఎఎస్ అధికారుల ప్రత్యక్ష నియామకం గురించి




ఏర్పాటు చేసిన చంద్రమౌళి కమిటీ నివేదికను అధ్యయనం చేసి. సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని స్థాయీ సంఘం సూచించింది. ఖాళీలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాల ఆన్‌లైన్ పోర్టల్‌లను ట్రాక్ చేయాలని సూచించింది. అలాగే పదోన్నతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల వినతులను ఆన్‌లైన్‌లో పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అందులో ఆటోమెటిక్ రిమైండర్‌లు ఉండేలా చూడాలని సూచించింది.

రాష్ట్రాలు ఎప్పటికప్పుడు పదోన్నతుల జాబితాను ఎలక్ట్రానిక్ రూపంలో ఉంచాలని, అనేక ఆటోమెటిక్ రిమైండర్‌ల తరువాత కూడా పంపకపోతే పెనాల్టీ విధించాలని చంద్రమౌళి కమిటీ సిఫార్సు చేసింది.

**ఈశాన్య రాష్ట్రాల నిధులు ఖర్చు చేయాలి :** ఈశాన్య రాష్ట్రాలలోని కింది స్థాయి న్యాయవ్యవస్థ (సబ్ ఆర్డినేట్)లో మౌలిక వసతుల కల్పనకు కేటాయించిన నిధులను ఖర్చుచేయకపోతే అపరాధ రుసుము విధించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫార్సు చేసింది. సకాలంలో నిధుల వినియోగించే రాష్ట్రాలకు ప్రోత్సాహకం కూడా ఇవ్వాలని సూచించింది. ఈ మేరకు లా, సిబ్బంది విభాగ స్థాయీ సంఘం నివేదికను పార్లమెంటు ఎదుట ఉంచింది.

## టిపిసిసి అధ్యక్షుడికి
# 'కరాటే బ్లాక్ బెల్ట్ డాన్-7' ప్రదానం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** టిపిసిసి అధ్యక్షులు, ఎంఎల్‌సి బి.మహేష్‌కుమార్‌గౌడ్ 'కరాటే బ్లాక్ బెల్ట్ డాన్ 7' దక్కించుకున్నారు. ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సోమవారం వైడబ్ల్యూసిలో మూడు గంటలపాటు నిర్వహించిన పరీక్షల్లో మహేష్‌కుమార్ నెగ్గారు. దీంతో ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మహేష్‌కుమార్‌గౌడ్‌కు 'కరాటే బ్లాక్ బెల్ట్ డాన్ 7' సర్టిఫికెట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి సమాజంలో తల్లిదండ్రులు పిల్లలను ఒక కంప్యూటర్ కిడ్స్‌ల తయారు చేస్తూ మానసిక వత్తిడికి గురి చేస్తున్నారని.. క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని శారీరక ఆరోగ్యానికి క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తను ఎంత బిజీగా ఉన్నా కరాటేకు తప్పకుండా సమయం కేటాయిస్తానని కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా, జాతీయ ఉపాధ్యక్షులుగా కరాటే పోటీల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నానని అన్నారు.కరాటే బ్లాక్ బెల్ట్ డాన్ 7 సర్టిఫికెట్ తీసుకోవడం గర్వంగా, సంతోషంగా ఉందని అన్నారు. తాను కరాటే పోటీలలో పలు దేశాలలో పర్యటించానని ఆస్ట్రేలియా, జపాన్, సింగపూర్ తదితర దేశాలలో ప్రతి ఇంటిలో ఒక క్రీడాకారుడు తప్పకుండా ఉంటారని అన్నారు. భవిష్యత్‌లో 2027లో ఆసియా కరాటే పోటీలు కూడా ఇక్కడే చేస్తామని తెలిపారు.




## రూ.700 కోట్ల మేర రాయితీలు కోల్పోయిన ఆర్‌టిసి

ఆర్‌టిసిబోర్డు మాజీ డైరెక్టర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన బడ్జెట్‌లో 2024–25, 26 సంవత్సరాలుకు సంబంధించి విద్యార్థులు, జర్నలిస్టులు, ఎన్‌జిజిఒలకు సంబంధించిన బస్సు పాస్ రాయితీల రియంబర్స్‌మెంట్‌కు నిధులు కేటాయించకపోవడం బాధాకరమని ఆర్‌టిసి బోర్డు మాజీ డైరెక్టర్, ఎఐటియుసి సీనియర్ నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు అన్నారు. దీంతో ఆర్‌టిసి రూ.700 కోట్ల మేర రాయితీలు కోల్పోయే ప్రమాదం ఉందని నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు.ఆర్‌టిసి నుంచి వినియోగించుకుంటున్న సేవలకు ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బులను చెల్లించకపోవడం శోచనీయమన్నారు. అలాగే మహాలక్ష్మి స్కీంకు రూ.5400 కోట్లకుగాను కేవలం రూ.4305 కేటాయింపు చేశారని దీనిపై ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. కొత్త బస్సుల కొనుగోలుకై నిధులు కేటాయించలేదన్నారు. ఐదున్నర ఏళ్ల నుంచి బస్సు టికెట్ల రేటు పెంచకపోయినా ఆర్‌టిసికి కార్మికులు రూ.800కోట్ల లాభాలు తెచ్చిపెట్టారన్నారు.

ఆర్‌టిసికి ప్రభుత్వం పడ్డ బాకీని మేడేలోపు చెల్లించాలని కోరారు. అలాగే పదవీ విరమణ చేసిన కార్మికులకు బకాయిలను చెల్లించాలన్నారు. ఇపిఎస్95 పెన్షనర్లకు సిబిటి సభ్యులు న్యాయం చేయడంలేదన్నారు. వీరి కనీస పెన్షన్ రూ.1000 మాత్రమే ఇస్తున్నారన్నారు. పది లక్షల కోట్ల రార్పస్ ఫండ్‌లో సాలీన వ్యయం రూ.15వేల కోట్లు మాత్రమే నన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్‌పై ఫీ రాయితీ
# గడువు ముగిసింది!

**హైదరాబాద్ :** లే అవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ప్రకటించిన రాయితీ గడువు పొడిగించాలని విజ్ఞప్తులు పెరుగుతున్నాయి. అయితే రాయితీ కొనసాగిస్తారా లేదా అన్న అంశంపై రైపు నిర్ణయం తీసుకోనున్నట్లుగా సమాచారం. అలాగే 25 శాతం రాయితీ గడువులో మార్పులు జరగనున్నట్లుగా అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఎల్‌ఆర్‌ఎస్ రిజిస్ట్రేషన్లు జరగనట్లుగా తెలిసింది. కాగా, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సర్కారు ప్రకటించిన 25% రాయితీ గడువు సోమవారంతో ముగిసింది. ఆ తర్వాత స్థలాల క్రమబద్ధీకరణ(ఎల్‌ఆర్‌ఎస్) కొనసాగనున్నప్పటికీ రాయితీ మాత్రం వర్తించదు. దరఖాస్తుదారులు మాత్రం దీన్ని మరికొంతకాలం పొడిగించాలని కోరుతున్నారు. పలు కారణాల వల్ల ఫీజు చెల్లింపులో ఇబ్బందులు తలెత్తాయని, టెక్నికల్ సమస్యలు కూడా తోడవడంతో తాము లబ్ధి పొందలేకపోయామని చెబుతున్నారు. అయితే రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాయితీ గడువు పొడిగించే ప్రసక్తే లేదని గతంలో చెప్పిన నేపథ్యంలో సర్కారు నిర్ణయంపై దరఖాస్తుదారుల్లో ఉత్కంఠ నెలకొంది.

**20 లక్షల్లో 5 లక్షల మందే చెల్లింపు! :** లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్)లో భాగంగా సర్కారు 25% రాయితీతో కూడిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్(ఒటిఎస్) ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ వద్ద ఉన్న దరఖాస్తులను పరిశీలించినటువంటి ప్రభుత్వం మొత్తం 20,00,493 మందికి ఫీజు చెల్లించాలంటూ డిమాండు నోటీసును జారీ చేసింది. అంటే వీరంతా రాయితీ పోను మిగతా ఫీజును చెల్లించి తమ స్థలాలు క్రమబద్ధీకరణ చేసుకోవచ్చు. అయితే శనివారం సాయంత్రం వరకు దాదాపు 4 లక్షల మంది మాత్రమే ఫీజును చెల్లించారు. చివరి రోజైన సోమవారం మరో లక్ష మంది వరకు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించవచ్చని అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ ఇంకా 15 లక్షల దరఖాస్తులు మిగిలిపోతాయి. వాస్తవానికి మార్చి మొదటి వారంలోనే ఒటిఎస్‌ను (వన్‌టైమ్ సెటిల్‌మెంట్) అందుబాటులోకి తెచ్చినప్పటికీ మొదట్లో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లింపునకు పలు ఆటంకాలు ఎదురుకావడం, ఒక్కోసారి పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో పాటు ఫీజు చెల్లించిన తర్వాత కూడా ప్రొసీడింగ్‌లు రాకపోవడం లాంటివి ఇబ్బందిపెట్టాయి.

**మరో నెలరోజులు పొడిగించండి :** అయితే ఆ సమస్యలను అధికారులు పరిష్కరించారు. గత 7 రోజులుగా అంతా సాఫీగా సాగుతోంది. అందుకే ఇప్పటి వరకు పూర్తయిన ఫీజు చెల్లింపుల్లో సగం గత వారం రోజుల్లోనే జరిగాయి. ఆదివారం ఉగాది పర్వదినం కాగా సోమవారం రంజాన్. సెలవు రోజులైనప్పటికీ ఫీజు చెల్లించవచ్చని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కానీ, పండగ రోజుల్లో డబ్బులు సర్దుబాటు చేసుకోవడం కష్టమని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మరో నెల రోజులైనా ఒటిఎస్‌ను (వన్ టైం సెటిల్‌మెంట్) పొడిగించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## హెచ్‌సియు విద్యార్థుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థి సంఘాలు కొనసాగిస్తున్న పోరాటాలపై ప్రభుత్వం దమనకాండను ప్రయోగించడం అప్రజాస్వామ్యమని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడం అక్రమమన్నారు. 400 ఎకరాలను వేలం వేయడం ద్వారా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరుస్తూ వేల కోట్ల రూపాయలను దండుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తీవ్రంగా విమర్శించారు. హెచ్సీయూ భూముల జోలికి వెళ్లడం అంటే ప్రభుత్వం పతనాన్ని కోరుకోవడమే అవుతుందని తెలిపారు. విద్యార్థులను అవమానకరంగా వేధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీలో శాంతియుత వాతావరణం కల్పించాలని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

## ఉగ్రవాదులకోసం
# జమ్ముకశ్మీరులో ముమ్మర గాలింపు

**జమ్మూ :** ఉగ్రవాదులకోసం జమ్ముకశ్మీరు కథువా ప్రాంతాన్ని భద్రతా దళాలు జల్లెడపడుతున్నాయి. కథువాజిల్లాలో ఇటీవల జరిగిన ఒక ఎదురుకాల్పుల ఘటనలో తప్పించుకుపోయిన ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పందంగా సంచరిస్తున్నారన్న సమాచారం రావడంతో భద్రతాదళాలు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. రాత్రంతా జల్లెడపట్టాయి. గగనతలమార్గంలో గస్తీ నిర్వహించి వారి జాడకనిపెట్టేందుకు ముమ్మర గాలింపు చేశాయి. ఈ గాలింపు ఇంకా కొనసాగుతున్నదని అధికారులు సోమవారం ప్రకటించారు. గడచిన గురువారంనాడు జిల్లాలోని సన్యాల్ ప్రాంతంలోని అడవిలో ఎక్కడో మారుమూల జరిగిన కాల్పుల ఘటనలో డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌తోపాటు నలుగురు పోలీసులు, మరో ముగ్గురు ఇతరులు ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. ప్రశ్నించడంకోసం భద్రతా దళాలు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నాయి. అంతర్జాతీయ సరిహద్దు సాంబ సెక్టర్‌లో భారీ ఎత్తున గాలింపు ప్రారంభించాయి. రుయిా గ్రామంలోని ఒక ఇంట్లోకి ఆదివారం రాత్రి ముగ్గురు అనుమానిత ఉగ్రవాదులు ప్రవేశించారు. ఈ ఇట్లు కాల్పులు జరిగిన ప్రదేశానికి చాలా కి.మీ దూరంలో ఉంది. ఆ ఇంట్లోంచి ఆ ముగ్గురూ ఆహారాన్ని దొంగిలించి తీసుకుపోయారు. బహుముఖ వలయాలుగా ఏర్పడిన భద్రతా దళాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. గగనతల గస్తీతోపాటు వాసనచూసి ఎవరినైనా పసిగట్టగల కుక్కలను కూడా రంగంలోకి దింపారు. ఈ గస్తీకి సైనికులు, పోలీసులు, ఎన్ఎస్‌జి, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్ దళాలు కూడా తోడై గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. జైషే మహ్మద్ ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో ముసుగులో పనిచేస్తున్నందున దానిపైన కూడా సిబ్బంది దృష్టిపెట్టారు.

''వాళ్ళు వచ్చి మంచినీళ్ళు అడిగారు, ఇచ్చిన తర్వాత బలవంతంగా వాళ్ళు వంటింట్లోకి ప్రవేశించి ఆహారం ఎత్తుకుపోయారు'' అని ఒక వృద్ధ మహిళ పాత్రికేయులకు చెప్పారు. వారు వెళ్ళిపోయేముందుగా రెండు 500 నోట్లను కూడా ఆమెకు ఇచ్చారు. కానీ ఆమె తీసుకోవడానికి తిరస్కరించారు. ఉగ్రవాదులకు సహకరిస్తున్నాడన్న ఆరోపణలపై జైలులో ఉన్న లతీఫ్ అనే వ్యక్తి కుటుంబంలోని మహిళే ఈమె కూడా. ఆమె కుటుంబంలో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. లతీఫ్ ఇంట్లో మకాం వేసిన, గాయపడిన ఉగ్రవాదులలో ఒకడైన అబుతలాగా పోలీసులు భావిస్తున్నారు.

# 'కూల్' దోపిడీ..




ప్రజాపక్షం/ఖమ్మంరూరల్

ఖమ్మం జిల్లాకు కూత వేటుదూరంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీలో అడ్డగోలు వ్యవహారం సాగుతుంది. కూల్ డ్రింక్స్ అమ్మకాల్లో ఏజెన్సీలు, హోల్‌సెల్ డీలర్లు, వ్యాపా రులు ఎండకాలన్ని క్యాష్ చేసుకుంటూ దోపిడీకి తెరలేపారు. కూల్‌డ్రింక్స్ విక్రయాల మాటున కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. అమ్మకాల్లో డీలర్లు చేస్తున్న మాయాజలంతో వ్యాపారులు ఎమ్మార్పీకి మంగళం పెట్టారు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా.. వేసవి ఉండగానే నోట్లు కూడగట్టుకోవాలని చూస్తున్నారు. హోల్‌సెల్ వ్యాపా రులంతా సిండికేట్‌గా ఏర్పడి నిబంధనలకు తూట్లు పోడుస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యాపా రులు కొనుగోలు దారుల నుంచి అధిక ధరలు వసూళ్లు చేస్తూ చల్లని దోపిడీకి ప్పాలడుతున్నారు. ఇదేంటని అడిగితే... కూలింగ్‌కు అదనపు ఖర్చువుతొందని వ్యాపారులు దబాయిస్తున్నారు. అంతేకాకుండా డీలర్లు తమను రూ.5కు పైన ఎక్కువగా అమ్ముకోవాలని తెలుపుతున్నట్లు పేర్కొంటున్నారు.

### ఒక్కటై దోచేస్తున్నారు...

హోల్‌సెల్ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి వ్యాపారులను కలుపుకొని ఒక్కటై దోచేస్తున్నారు. సీసా, బాటిల్‌పై కూల్‌డ్రింక్ మోతాదును బట్టి ఎమ్మార్పీ ఉంటుంది. రూ.20 ఉందనుకోండి..హోల్ సెల్ డీలర్లు..వ్యాపారులకు అమ్మకాలను బట్టి రూ.16,17,18కి విక్రయిస్తారు. వాటిని వ్యాపారులు షాపుల్లో ఎమ్మార్పీ ధర రూ.20కి కూలింగ్ పెట్టి కొనుగోలు దారులకు అమ్ముతుంటారు. కానీ ఎండల తీవ్రత పెరగడంతో హోల్‌సెల్ వ్యాపారులు వైన్‌షాపుల్లా సిండికేట్ అయ్యి...వ్యాపారులకు ఎమ్మార్పీకి విక్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు కూలింగ్ పేరిట రూ.5పైనే కొనుగోలు దారుల నుంచి అదనంగా తీసుకుంటున్నారు. కొనుగోలు దారులు రేట్లపై ప్రశ్నిస్తే వ్యాపారులు దురుసుగా ప్రవర్తిస్తూ కూలింగ్ రేటు ఎవరిస్తారంటూ దబాయిస్తున్నారు.

ఎలాగో ఎండవేడిలో మా దగ్గరే కొనుగోలు చేసుకుంటారులే అన్న ధీమాను కనబరుస్తు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..

వేసవితాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు చల్లగా ఉండే కూల్‌డ్రింక్స్‌పై ఆశక్తిని చూపిస్తుంటారు. దీనిని అదును చేసుకున్న వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. రహదారులు, కూడళ్లతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో బ్రాండెడ్ డ్రింక్స్ మాటున స్థానిక కల్తీ బ్రాండ్లను సైతం వ్యాపారులు విక్రయిస్తున్నట్లు తెలిసింది. వీటిపై రూ.10నుంచి20 వరకు లాభం పొందుతనట్లు వినికిడి. ఇందులో గడువు ముగిసినవి కూడా విక్రయాలు జరుపుతున్నరంటే అతిశయెక్తి కాదు. సూపర్ మార్కెట్లలోనూ గడువు ముగిసిన వాటినే వినియోగదారులకు అంటగడుతున్నట్లు తెలిసింది. గడువును పరిశీలించిన వారు వద్దు అంటే ఇతర బాటిల్స్‌ను ఇస్తున్నట్లు తెలిసింది. అధికారుల ఉదాసీన వైఖరితోనే ప్రజలకు శాపంల మారిన ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.

### పట్టించుకోని అధికారులు...

కూల్‌డ్రింక్ అమ్మకాల మాటున్న జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలపై అధికారులు పర్యవేక్షణ గాలికొదిలేసి..మామూళుగా తీసుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏజెన్సీలు,హోల్‌సెల్ డీలర్లు, షాపులను తూనికొలతల, ఆహార నియంత్రణ, వాణిజ్య పన్నులశాఖల అధికారులు తనిఖీలు చేయాల్సి ఉంది. అదనపు దోపిడీ, గడువు ముగిసన శీతల పానీయల విక్రయాలు జరగకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సి ఉన్నప్పటికీ చల్లని మాముళ్ల మత్తులో పట్టించుకోవడం లేదు. కోట్లల్లో సాగుతున్న వ్యాపారంలో చోటు చేసుకుంటున్న దోపిడీలో దా డులో చేయకుండా మిన్నకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఏజెన్సీలు, హోల్‌సెల్ డీలర్లు, షాపుల వ్యా పారులు తము అమ్మిందే రేటు అన్నతీరును అక్రమ దోపిడీకి పాల్పడుతున్నట్లు వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటే తప్ప ఈ ఆగడాలు ఆగేలా?కనిపంచడం లేదు. ఈ వ్యహారాలపై ఖమ్మంరూరల్ తహశీల్దార్ రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డిని ప్రజాపక్షం వివరణ కోరగా... పరిశీలన జరిపి, సబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపటేల్లా చూస్తాం అన్నారు.

# గ్రానైట్ క్వారీలో అక్రమ బ్లాస్టింగ్



- భయాందోళనలలో ప్రజలు
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?
- క్వారీ ఎదుట గ్రామస్తుల నిరసన

ప్రజాపక్షం/కొత్తపల్లి

అక్రమంగా అనుమతులు లేకుండా చేస్తున్న పేలుళ్లతో పల్లెలు దద్దరిల్లుతున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా చేసే బ్లాస్టింగ్‌లతో వచ్చే శబ్దాలతో పల్లె జనం ఉలిక్కిపడుతున్నారు. పేలుళ్లతో బండ రాళ్లు ఎగిరిపడుతుండడంతో గ్రానైట్ పరిసర గ్రామాల ప్రజలకు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. ఓ వైపు పంట పొలా ల్లో రాళ్లు పడడంతో తీవ్రంగా నష్టం వాటిల్లుతుండగా పొలం పనులకు వచ్చే కూలీలు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృ తి సంపదను కొల్లగొట్టి గుట్టలను గుల్ల చేసిన మాఫి యా ఇప్పుడు మిగులు రాళ్ల కోసం క్రషర్లు ఏర్పాటు చే సుకుని ఇష్టానుసారంగా బ్లాస్టింగ్‌లకు తెగబడుతున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరం లో ఉన్న కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్ గ్రామ శివారులో ఉన్న క్రషర్ యాజమాన్యం అనుమతులు లేకుండా అక్రమ బ్లాస్టింగ్‌లకు పాల్పడుతుండడంతో పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలు నిత్యం భయాందోళనలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని జీవిస్తున్నారు. ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రానైట్ క్వారీ ఎదుట నిరసనకు దిగారు. అక్రమ బ్లాస్టింగ్‌లపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అక్రమ స్టోన్ క్రషర్లలో జరుగుతున్న బ్లాస్టింగ్‌లు కలకలం రేపుతున్నాయి. కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్‌లోని వెంకటేశ్వర స్టోన్ క్రషర్స్ నిర్వాహకులు గత కొంతకాలంగా అక్రమ బ్లాస్టింగ్‌లకు పాల్పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. బ్లాస్టింగ్లపై క్రషర్ యాజమాన్యాన్ని ప్రశ్నించినా పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. బ్లాస్టింగ్‌లతో ప్రమాదాలు సంభవిస్తుండగా పేలుళ్ల దాటికి పశువులు బెదిరిపోతుండగా ఎగిరిపడుతున్న రాళ్లతో పలువురు గాయపడిన ఘటనలు ఉన్నాయని చెబుతున్నారు. అయినా క్రషర్స్ యాజమాన్యం ఇవేమీ పట్టించుకోకుండా బ్లాస్టింగ్‌లు కొనసాగిస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. పచ్చని పంట పొలాలు సైతం పేలుళ్ల దాటికి రాళ్లు ఎగిసిపడి ద్వంసం అవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్ యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లతో అధికారులు బ్లాస్టింగులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో యధేచ్ఛగా బ్లాస్టింగులు జరుగుతుంటే నిఘా వ్యవస్త నిద్రపోతుందా అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థానికులు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పలు సంధర్భాల్లో పేలుడు పధార్థాల రవాణాపై నిఘా పెంచి అరికడుతున్నామని హడావుడి చేసే అధికారులకు జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో జరుగుతున్నా అక్రమ బ్లాస్టింగ్‌లతో శబ్దాలు వినపడడం లేదా అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ క్రషర్ల నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుని గ్రామస్తు ల ప్రాణాలను, పం ట పొలాలను కాపాడుతూ ప్రమాదాల ను నివారించాలని కోరుతున్నారు.



## సొంత నిధులతో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన కార్పొరేటర్

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** వేసవి కాలంలో దాహార్తిని తీర్చే దిశగా కార్పొరేటర్ స్వయంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయటం హర్షణీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత గౌతంనగర్, సాయినగర్ చౌరాస్తా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో తాను సొంత నిధులతో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తానన్నారు.



## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**ప్రజాపక్షం/పరిగి:** పరిగి నియోజకవర్గంలోని దోమ, పూడుర్, కుల్కచర్ల, చౌడపూర్ మండల కేంద్రలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. పరిగిలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. దోమ మండల కేంద్రంలో ప్రజా సేవకులు భాస్కర్ గౌడ్ రూ.50వేలతో బోరు వెయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట ప్రజలు సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయిలు రవికుమార్, సుభాన్, మైనారిటీ సోదరులు జహంగీర్, రహుప్, తదితరులు పాల్గొన్నారు.





## దొంగతనాన్ని ఛేదించిన అల్వాల్ పోలీసులు

**ప్రజాపక్షం/అల్వాల్ :** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి శ్రీలక్ష్మి నగర్ కాలనీలో ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును అల్వాల్ పోలీసులు ఛేదించారు. సోమవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ లో మేడ్చల్ జోన్ ఎసిపి రాములు చోరీకి పాల్పడ్డ కౌశిక్ రవితేజలను అరెస్టు చేసిన అల్వాల్ పోలీసులు నిందితుల నుండి రూ.9లక్షల విలువైన 12.3తులాల బంగారంతో పాటు ద్విచక్ర వాహనం. ఒక సుత్తి స్వాధీనం చేసుకున్నట్లు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్మత్‌పేట్ కు చెందిన కౌశిక్ ఎల్బీనగర్‌కు చెందిన రవితేజలు తొమ్మిదవ తరగతి వరకు కలిసి చదువుకున్న ట్లు కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో చదువు మానేసి ఒకరు బట్టల షాపులో సేల్స్‌మెన్‌గా, మరొకరు స్వీపర్‌గా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 27న కౌశిక్ రవితేజలు ఓ ఫంక్షన్ లో కేటరింగ్ పనికి వెళ్లారని, పని ముగించుకొని మద్యం సేవించి దొంగతనం చేయాలని నిర్ణయించుకుని ద్విచక్ర వాహనంపై తిరుగుతూ తాళంవేసి ఉన్న ఇళ్లను గుర్తించి శ్రీలక్ష్మి నగర్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో తాళాలు పగలగొట్టి అల్మారాలో ఉన్న విలువైన బంగారు ఆభరణాలను అపహరించుకుని పారిపోయినట్లు ఎసిపి వెల్లడించారు. సిఐ రాహుల్ దేవ్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో దాదాపు 100 సిసి కెమెరాలు పరిశీలించి నిందితుల ఆచూకీ కనుగొని కానాజీగూడలో వారిని పట్టుకున్నట్లు పేట్ బషీర్ బాద్ ఎసిపి రాములు తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద వ్యాపార సముదాయాలలో సిసి కెమెరాలను పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ప్రత్యేక రైలులో ఢిల్లీకి బిసి సంఘం నాయకులు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో పెంచిన బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ అన్నారు. ఢిల్లీలో నిర్వహించనున్న బిసి పోరుగర్జన మహా ధర్నాకు చర్లపల్లి టర్మినల్ నుండి ప్రత్యేక రైలులో 18 బోగిలలో వేలాదిమంది ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన జెండా ఊపి రైలును ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగనణ చేపట్టాలని, తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేష న్ బిల్లును అమోదించిన సందర్భంగా కేంద్రప్రభుత్వం పార్లమెంటులో బిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి అమోదింపచేయాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ బిల్లును మోదీ అమోదిస్తే ఢిల్లీలో బహిరంగంగా అభినందనలు తెలియజేస్తామని, లేనిఎడల ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లా బోధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలి

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని బీఆర్‌ఎస్ పార్టీ నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్ అన్నారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని మాజీ కో ఆప్ష న్ సభ్యులు సయ్యద్ గౌస్ గృహానికి వెళ్లి అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని చెప్పారు. అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో సర్వమత సామరస్యంతో ప్రజలు ఉంటారని తెలిపారు.

# త్వరలో వికారాబాద్‌కు ప్రపంచ ఖ్యాతి గుర్తింపు

* మే నెలలో ప్రపంచ సుందరి పోటీలు * స్వదేశీ అభియాన్ కింద అనంతగిరికి రూ.100కోట్లు మంజూరు

**ప్రజాపక్షం/వికారాబాద్‌ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోనికి ఆరు కిలోమీటరు దూరంలో అందమైన అనంతగిరి కొండలు తెలంగాణ ఊటీగా పేరుంది. అనంతగిరి గాలి, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు సానుకూలమని వైద్యులు సూచింస్తుంటారు. వికారాబాద్ ప్రపంచ ఖ్యాంతి పొందేందుకు రాబోయే రోజుల్లో అందమైన అడుగులు పడనన్నాయి. తెలంగాణ రాష్ట ప్రభుత్వం మే నెలలో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ వచ్చిసందడి చేసే అవకాశం ఉంది. హైదరాబాద్‌లోని వేదికలపైన కాకుండా యాదాద్రి , వికారాబాద్, లక్నవరం తదితర గ్రామీణ వాతావరణమున్న ప్రాంతాల్లోనూ అందాల పోటీలకు వివిధ రూపాల్లో వేదికలుగా చేయాలని రాష్ట ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జిల్లా కేంద్రమైన వికారాబాద్‌కు రోడ్లు , రైలు రవాణా సౌకర్యాలు ఉన్నాయి. ఈ పోటీలను అట్టహాసంగా, పకడ్బందీగా నిర్వహించి ప్రపంచంలోనే తెలంగాణ రాష్టానికి పేరుతేచ్చే విధంగా రాష్ట



ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. వికారాబాద్ సమీపంలోని కోట్‌పల్లి ప్రాజెక్టు బోటింగ్ సౌకర్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రాజధాని హైదరాబాద్ నుంచి 70కి.మి దూరంలో ఉంది. ఆధ్యాత్మికంగా అనంతపద్మనాభస్వామి గుడి విశేషమైనదిగా నిలిచింది. మూసీ నది ఈ కొండల్లోనే పుట్టింది అని చరిత్ర తెలుపుతుంది. ఈ ప్రాంతం సినిమా, ధారావాహికల చిత్రీకరణలకు ఆలవాలంగా నిలుస్తోంది. అనంతగిరి స్వదేశీ అభియాన్ కింద అభివృద్ధికి రూ.100కోట్లు మంజూరయ్యాని తెలిపారు. వికారాబాద్ రైల్వే సౌకర్యంతో ముంబయి, సికింద్రాబాద్, గుంటూర్, ఔరంగాబాద్, బెంగళూరు, తిరుపతి, నాందేడ్ తదితర ప్రధాన పట్టణాలతో అనుబంధం ఉంది. సుదరీమణులను వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి చూపించనున్నారు.

పర్యాటకంగా అభివృద్ధి అయ్యేలా ప్రాముఖ్యాన్ని వివరించనున్నారు. అనంతగిరి కొండలు అందరినీ కనువిందు చేస్తాయి. ప్రకృతి కి దగ్గరగా ఉండే ఈ ప్రాంతం పర్యాటకులను ఆకట్టుకునేలా ఉంటుంది. రాజధానికి దగ్గర ఉండటం రాష్ట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఇద్దరూ ఈ జిల్లాకు చెందిన వారే కావడంతో అందాల పోటీలకు వికారాబాద్ చక్కని వేదికగా తీర్చి దిద్దుతారని, సుమారు 140 దేశాల నుంచి అందాల భామలు వికారాబాద్ జిలాల్లో సందడి చేసే అవకాశం ఉంది అని ప్రజలు భావిస్తున్నారు



## రంజాన్ వేడుకల్లో స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అలంపల్లి ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ ప్రసాద్‌కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ జరుపుకోవడం గొప్పవిషయం అన్నారు. మంచిని స్వీకరించి చెడుకు దూరంగా ఉండాలని సుచించారు. ప్రజస్వామ్యంలో అందరు సమానమనే భావన కలిగి ఉండాలని, రాంజాన్ మత సామరస్యానికి గొప్పనిదర్శనం అని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, రమేష్, హాజీఫాష్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి వ్యక్తికీ దానగుణం ఉండాలి

**ప్రజాపక్షం/బోడుప్పల్ :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధల తో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక ఈదుల్ ఫితర్ ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్ద మొహమ్మద్ షఫీ రంజాన్ సందేశం లో భాగంగా ప్రతి వ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం ఒకరికొకరు అలాయ్ బలయ్ చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ, షఫీ, ఉరూజ్, ఫిరోజ్, అబ్బాస్, నిజాం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.





**ఘట్‌కేసర్‌లో:** మున్సిపల్ పరిధిలోని ఈద్గాల వద్దకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బిసి కమిషన్ బాల లక్ష్మీ, మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్‌లు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని సోదరభావాన్ని పంచుకున్నారు. అనంతరం మైనార్టీ నాయకులు ఖాయ్యూం నివాసం లో ఇఫ్తార్ విందుకు ఉపాధ్యక్షుడు కోరుబోతు నగారాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, కదుపోల్ల మల్లేష్, ఉల్లి ఆంజనేయులు యాదవ్, ఎసిసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**మల్కాజిగిరిలో:** రంజాన్ పండగను ముస్లింలు మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఘనంగా నిర్వహించుకొన్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు వ్యక్తం చేసుకొన్నారు. కులమత తారతమ్య భేదం లేకుండా పండుగలను జరుపుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం మల్కాజిగిరి మసీదులో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కల్సి మసీదులో ప్రార్థనలు చేసి వచ్చిన ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాల పర్వదినాలను పరస్పరం గౌరవించుకొంటూ విభేదాలకు తావివ్వకుండా సంతోషంగా జరుపుకోవటం మన దేశ ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా కాప్రా డివిజన్‌లోని సాయిబాబానగర్‌లోని ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు సేమియా పాకెట్లు, పాలు, పండ్లు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో హైమద్, ఫరీద్, ఎండి అలీ, సయ్యద్, మబ్బు, గఫూర్, లక్ష్మి కాంతరెడ్డి,ఉమేష్ సింగ్ పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరులో రంజాన్ వేడుకలను ముస్లీంలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు మండుటెండను సైతం లెక్క చేయకుండా ఉపవాస దీక్షలు చేసి ముస్లీంలు సోమవారం పవిత్రమైన రంజాన్ పండగను వైభవంగా జరుపుకున్నారు. తాండూరు పట్టణ శివారులోని ఖాంజాపూర్, శెనిగేష్‌పూర్ ఈద్గ మైదానాన్ని ముస్లీం సోదరులు భారిగా తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలకు పెద్దలతో పాట చిన్నారులు సైతం రావడంతో ఎండ డిమి నుండి కాపాడుకునెందుకుగాను మున్సిపల్ అధికారులు ప్రత్యేక షామియాలను ఏర్పాటు చేశారు. ఈద్గా మైదానంలో ముస్లీం సోదరులతో ఎంఎల్‌ఏ, మనోర్ రెడ్డి, ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ వేడుకలను పురష్కరించుకుని ఏర్పాటు చేసిన వేదిక నుండి ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లీం సోదరులు ఒరినోకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముభారక్ అంటూ



ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక రంజాన్ వేడుకలన్నారు. ఈద్గాల అభివృద్ధి మరిన్ని నిధులు ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవిందర్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్‌రెడ్డి,మాజీ బిసి కమీషన్ మెంబర్‌లు శుభప్రద్ పటేల్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కరణం పురుషోత్తమ్‌రావు, మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మైనార్టీ నాయకులు, సోసైటి చైర్మన్‌లు సురేందర్‌రెడ్డి, ఎ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లొంక నర్సిములు,ఈద్గ కమిటి సభ్యులు, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## 'రంజాన్'తో కొత్త వెలుగులు రావాలి

### మాజీ ఎమ్మెల్యే ఆనంద్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలోని రంజాన్ సందర్భంగా అలంపల్లి ఆలం ఫాహి దర్గా వద్ద ముస్లిం సోదరులను మాజీ ఎమ్మెల్యే అనంద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజా న్ పండుగ జిల్లాలోని అందరి జీవితాలలో కొత్త వెలుగులను నింపి, కుటుంబంలో శాంతి ని తీసుకురావాలని మన సారా కోరుకుంటూ న్న అని అన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వికారాబాద్ మండల మైనార్టీ అధ్యక్షులు గాయజ్ గృహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను కలిసి ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా మీకుటుంబానికి అల్లా ఎల్లప్పుడూ తోడుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు గోపాల్ , మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కమల్‌రెడ్డి, అశోక్, మహేందర్‌రెడ్డి, రామస్వామి, రాంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# కులమతాలకు అతీతంగా పండుగలు నిర్వహణ

## మేడ్చల్ జిల్లాలో ఘనంగా రంజాబ్ వేడుకలు

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రంజాన్ పర్వదిన వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో నెలవంక కనిపించగానే రంజాన్ పండుగను జరుపుకుంటారు. నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల్లో రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలను ధరించి ఈద్గాలలో, మసీదులలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు ఆలంగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటు శుభాకాంక్షలను తెలుపుకున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట్‌లలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డి, రాష్ట్ర



కాంగ్రెస్ నేత కొలను శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర మాసం రంజాన్ మాసమని, నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు జరుపుకుంటారని అన్నారు. పండుగలను కలిసిమెలిసి జరుపుకోవాలని, కులమతాలకు అతీతంగా పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని వారు ప్రార్థించారు. కార్యక్రమంలో సయ్యద్ స లీమ్, ఖాన్, అంజద్, కొలను జీవన్ రెడ్డి పాల్గొన్నా రు.



**శామీర్‌పేటలో :** ఉమ్మడి శామీర్‌పేట మండలంలో రంజాన్ పండగను ముస్లీం సోదరు లు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం ముస్లిం మత పెద్దలు మసీదుల్లో, దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ ముజుబుద్దీన్ నివాసంలో రంజాన్ పండగ సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహ యాదవ్, జిల్లా ఆర్‌టిఏ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు విందులో పాల్గొన్నారు. అనంతరం ముజుబుద్దీన్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, తూంకుంట కమిషనర్ వెంకటగోపాల్, బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, శామీర్‌పేట అధ్యక్షుడు శంకర్‌గౌడ్, మాజి సర్పంచ్‌లు కమఠం కృష్ణారెడ్డి, కిషోర్‌యాదవ్, జిల్లా నాయకుడు మహేందర్‌యాదవ్, మురళీగౌడ్, విష్ణుగౌడ్, తదితరులు పాల్గొన్నా రు.

**కొడంగల్‌లో :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఈద్గ వద్దకు ముస్లీంలు భారీ ర్యాలీతో అక్కడి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రేమ, దయ సహనం సంతోషాల కలయిక అయినటువంటి పవిత్ర రంజాన్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ ఆర్.గురునాథ్‌రెడ్డి నెల రోజుల పాటు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి అల్లా దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని కొరుతు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ పట్నం నరేందర్‌రెడ్డి పట్టణంలోని బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌసర్ నివాసంలో తన కుటుంబ సభ్యులతో ఆత్మీక కలయికతో అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అల్లా అందరికీ శాంతి శ్రేయస్సును ప్రసాదించాలని ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మండల పరిధిలోని పెద్దనందిగామ, హస్నాబాద్, రుద్రారం, రావుల పల్లి తదితర గ్రామాలలో పండుగను ఘనంగా నిర్వహించారు.





**కుత్బుల్లాపూర్‌లో :** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ యండి. అమీర్ సుల్తాన్ మీర్జా సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విందు లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ అధ్యక్షులు పండరి రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మరావు, కొలను జీవం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృథాగా తాగునీరు : స్థానికుల ఆగ్రహం



**ప్రజాపక్షం/గండిపేట :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ పైపులైన్ సెక్రటరీ కాలనీ వాటర్ ట్యాంక్ దగ్గర పగుళ్లు ఏర్పడి వృథాగా తాగునీరు పోతుండడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పుప్పాల గూడ పైపులైన్ సెక్రెటరీ కాలనీ లోని వాటర్ ట్యాంక్ దగ్గర పగుళ్లు ఏర్పడి ఉదయం నుంచి తాగునీరు వృథాగా పారుతుందని వారు తెలిపారు. ఎండాకాలం నీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజానీకం తాగడానికి నీరు లేకపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్ల నుంచి నీటిని తెచ్చుకొని వాడుకుంటున్న పరిస్థితుల్లో సెక్రెటేరియట్ కాలనీలో తాగునీరు వృథాగా ఏరులై డ్రైనేజీలో పారుతున్న పట్టించుకోని అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జిహెచ్‌ఎంసిలో నేటి నుంచి ఎర్లీబర్డ్ పథకం

### ముందస్తు ఆస్తిపన్ను చెల్లిస్తే పన్నులో 5 శాతం రాయితీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపు(ఎర్లీబర్డ్) పథకాన్ని మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను చెల్లించవచ్చు. ఈ మేరకు జిహెచ్‌ఎంసి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించింది. ఎర్లీ బర్డ్ పథకం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీలోపు చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీబర్డ్ పథకం అమల్లో ఉంటుంది. కేవలం 202526 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీబర్డ్ పథకం వర్తిస్తుందని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీబర్డ్ స్కీం వర్తించదు.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో షాద్‌నగర్, కొత్తూరు మున్సిపల్ కమిషనర్లతోపాటు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో తాగునీటి సమస్య లేకుండా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు వృధా కాకుండా...ఎక్కడైనా లీకేజీలు ఉన్నా సత్వరమే వాటి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఫిర్యాదులకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డులో రిపేర్ అయిన వీధి దీపాల స్థానంలో మరమ్మత్తులు చేసి కొత్తవాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మున్సిపాలిటీలో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాన్ ట్యాక్సీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించేందుకు కృషి చేయాలని, అధికారులు విధుల పట్ల నాన్చుడు దోరణి అవలంభిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పన్నులు వసూలు చేసి మున్సిపల్ ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు

### గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**ప్రజాపక్షం/షాబాద్ :** కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యమని గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని దామర్ల పల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు దామర్లపల్లి మాజీ సర్పంచ్ బొకుల లింగం ఆధ్వర్యంలో మధుసుదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికులా పని చేసి పార్టీ బలోపేతం చేయాలని కోరారు. అందరూ కష్టపడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కేట్ కమిటి వైజ్ చైర్మెన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసిలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మహేందర్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, ఖాజా మియా, శ్రీనివాస్ గౌడ్, నాయకులు రవీందర్ యాదవ్,మాదవ రెడ్డి, చేవెళ్ల స్వామి పాల్గొన్నారు.

## 'బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి'

### గిరిజన శక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్ చౌహన్



**ప్రజాపక్షం /ఖైరతాబాద్ :** మంత్రివర్గ విస్తరణలో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని సిఎం రేవంత్‌రెడ్డిని గిరిజన శక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్ చౌహన్ కోరారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో వచ్చేందుకు రాష్ట్రంలో 30 లక్షల బంజారాల పాత్ర కీలకమన్నారు. మంత్రివర్గంలో అన్ని సామాజిక వర్గాలకు సముచిత గౌరవం ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. ఇదే విషయమై ఇటీవలే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, డికె శివకుమార్, పవన్ కేరానిని కలిసి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకొంటే నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో గిరిజన జెఏసి అధ్యక్షుడు అశోక్ రాథోడ్, చైర్మన్ రాజేశ్ నాయక్, ఆలిండియా ట్రైబల్ జెఏసి సురేశ్ నాయక్ , గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్, శివ నాయక్, ఎంబిసి సంక్షేమ సంఘం ఐతరాజు అభేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు కృషి

### ఘనంగా 'జై బాపు, జైభీమ్, జై సంవిధాన్' సమావేశం



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** భారత రాజ్యాంగ విలువలను కాపాడాలని, సామాజిక న్యాయం, సమానత్వం, మౌలిక హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ నేతలు త్రికాల మనోజ్, అనురాగ్, హేమంత్ సింగ్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ అధిష్టానం, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డా.కోట నీలిమ ఆదేశాల మేరకు రామ్‌గోపాల్‌పేట్ డివిజన్ ఆధ్వర్యంలో ''జై బాపు, జైభీమ్, జై సంవిధాన్' అభియాన్ సన్నాహక సమావేశం విశ్వకర్మ సంగంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరాన్ని నేతలు వివరించారు. సమావేశంలో కాంగ్రెస్ స్థానిక నేతలు పిల్లి మాణిక్య ప్రభు, అఖిల్, నాగరాజు, సునిత, యెల్లేశ్, రాజ్‌కుమార్, జై కృష్ణ, మహేశ్, విన్ను తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రత్యేక ప్రార్థనలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఈద్‌ఉల్‌ఫితర్(రంజాన్ పండుగ)ను పురస్కరించుకొని నగరంలో ప్రత్యేక ప్రార్థన శాంతియుతంగా జరిగాయి. చార్మినార్ మక్క మాజీద్, సెవెన్ టూంబ్స్ ప్రాంతాలలో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగర వ్యాప్తంగా ఉన్న, మాజిద్‌లు, ఈద్గా మైదానాలు ప్రార్థనలతో కిక్కిరిసిపోయాయి. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలు ప్రాంతాల్లో ఈద్గా మైదనాల వద్దకు ప్రజాప్రతినిధులు చేరుకొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనల కోసం పోలీసులు ప్రత్యేకంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మక్కమాజిద్, సెవెన్ టూంబ్స్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనల కోసం ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనల కోసం జిహెచ్‌ఎంసి పారిశుద్ధ్య నిర్వహణ, జలమండలి తాగునీటి సరఫరా, వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు చేశాయి.

### మత సామరస్యానికి తెలంగాణ ఆదర్శం

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

రంజాన్ పండుగ సందర్భంగా భోలక్ పూర్ డివిజన్ కార్పొరేటర్ గౌస్ మొయినుద్దీన్ ఆహ్వానం మేరకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కార్పొరేటర్ నివాసానికి వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ మేయర్‌ను సన్మానించి షీర్ కుర్మా అందించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ మత సామరస్యానికి తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్పొరేటర్ గౌస్ మొయినుద్దీన్, ఆయన కుటుంబ సభ్యులకు మేయర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## మొరాయించిన పంపులు..

### 5 గంటల్లో సరఫరా పునరుద్ధరణ

### రంజాన్ దృష్ట్యా పూర్తి మరమ్మతులు

### అధికారులను అభినందించిన

### ఎండి అశోక్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జలమండలి ఒ అండ్ ఎం డివిజన్ నంబర్ 8, పరిధిలోని అలియాబాద్ సెక్షన్‌లో సోమవారం ఉదయం 5.30 గంటలకు అలియాబాద్ రిజర్వాయర్ పరిసరాలలో విద్యుత్ కేబుల్ సమస్య ఏర్పడింది. దీనితో షార్ట్ సర్క్యూట్ కారణంగా 100 హెచ్‌పి పంపులు ఆగిపోయాయి. దీంతో డివిజన్1, డివిజన్8 పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. అధికారులు సమస్యను ఎం.డి. అశోక్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. రంజాన్ పండుగ దృష్ట్యా వెంటనే మరమ్మతులు చేసి సరఫరా పునరుద్ధరణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఓ అండ్ ఎం, ఎలక్ట్రికల్ వింగ్ అధికారులు సమన్వయంతో జలమండలి అధికారులు, సిబ్బంది స్థాయిలో 11.00 గంటలకు పూర్తి చేశారు. నీటి సరపరా పునరుద్ధరించారు. ప్రభావిత ప్రాంతాలలో మిస్రిగంజ్ సెక్షన్ ప్రాంతాలు షక్కర్‌గంజ్, రూప్లాల్ బజార్, ఫరీదియా మాజిద్, షాలిబండ మెయిన్ రోడ్, కాజీపుర తదితర ప్రాంతాల్లో దాదాపు 650 కనెక్షన్లకు నీటి సరఫరాను పునరుద్ధరణ జరిగింది. రికార్డు స్థాయిలో మరమ్మతులను అధికారులు పూర్తి చేశారు. 5 గంటల వ్యవధిలోనే పూర్తి చేసి, సరఫరా పునరుద్ధరించిన అధికారులు, సిబ్బందిని ఎం.డి. అశోక్ రెడ్డి అభినందించారు.

## పని తీరు పెంచారు.. ఫలితాలు రాబట్టారు!

### ఎస్‌టిఎఫ్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీముల దూకుడు

### గంజాయి, డ్రగ్స్ కేసులో శిక్షల పరంపర




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎక్సైజ్ శాఖలో అధికారులు, సిబ్బంది పనితీరు పెరగడంతో మంచి గతంలో కంటే మంచి ఫలితాలను రాబట్టారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం (ఎస్‌టిఎఫ్), ఎన్‌ఫోర్స్‌మెంట్ టీములు దూకుడు పెంచాయి. డ్రగ్స్, గంజాయి రవాణా, అమ్మకాలపై ముప్పేట దాడులు పెంచారు. మరో పక్క నమోదు చేసిన కేసుల్లో నిందితులకు శిక్షల పరంపర కొన సాగుతుంది. ఎక్సైజ్ అమ్మకాలకు విఘాతం కల్గిస్తున్న నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్, నాటుసారాపై గట్టి నిఘా పెంచడంతో అక్రమ తయారీ, అమ్మకం దార్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.నిత్యం ఎస్టీఎఫ్ ( స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్) లు జీహెచ్‌ఎంసీని జల్లెడ పడుతున్నారు. నిత్యం కేసుల పరంపర కొనసాగిస్తున్నారు.. ఒక వైపు గంజాయి, మరో వైపు ఎండిఎంఎ లాంటి డ్రగ్స్ పట్టుకుంటున్నారు. తెలంగాణలో కొన్ని జిల్లాలకే పరిమితమైన నాటాసారా తయారీ, అమ్మకాలు, రవాణపై ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక తనిఖీల కార్యక్రమాలను చేపట్టారు. సంవత్సరం నుంచి మూడు మార్లు నెల చొప్పున స్పెషల్ డ్రైవ్‌పై డైరెక్టర్ కమలాసన్ రెడ్డి అదేశించారు. ఈ మేరకు ఏప్రిల్ 20 నాటికి తెలంగాణలో ఎక్కడ కూడ నాటుసారా తయారీ, అమ్మకాలు, రవాణ అనవాళ్లు లేకుండా చేయాలనే అదేశాలతో 13 జిల్లాల్లో 25 ఎక్సైజ్ స్టేషన్లలో నిత్యం స్పెషల్ డ్రైవ్స్ జరుగుతన్నాయి. అవసరమైన చోట పోలీసుల సహకారం తీసుకుంటు నాటుసారాపై ఉక్కుపాదం మోపుతున్నారు.

**ఎస్‌టిఎఫ్ టీమ్ల పరితీరు బేష్..** మార్చి నెలలో ఎస్‌టిఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు విజృంభించాయి. ఎస్‌టిఎఫ్ ఎ,బి,రికార్డులు సృష్టిస్తున్నారు. నాలుగు ఎస్‌టిఎఫ్ టీమ్‌లు మార్చి నెలలో40 కేసుల్లో 85 మందిని అరెస్టు చేసి 20 వాహనాలను స్వాధీనం చేసుకొని 20 లీటర్ల నాటుసారా 312 కేజీల గంజాయిని పట్టుకున్నారు. 30 గ్రాముల ఎండిఎం డ్రగ్సోపాటు 35 గ్రాముల ఓజీ కుష్, 13.5 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు.

**శిక్షలు పడుతున్నాయి..** ఎస్‌టిఎఫ్, ఎక్సైజ్ పోలీసులు చేసిన కేసుల్లో ఫిబ్రవరి, మార్చి నెలల్లో పలు కేసుల్లో శిక్షలు పడుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే గంజాయి, ఆల్ఫోజోలం కేసుల్లో పదేళ్ల జైలు శిక్షలు, జరిమానాలు పడ్డాయి. ఇదే తీరులో మహబూబ్‌నగర్‌లో హాషీస్ అయిల్ రవాణలో ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష, జరిమానాలు పడడంతో నిందితుల్లో భయంతో పాటు ఎస్‌టిఎఫ్ టీమ్‌లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది.

### ఇది మంచి పరిణామం

### కమలాసన్‌రెడ్డి



స్టిఎఫ్ టీములు, ఎన్ ఫోర్స్‌మెంట్, డిటిఎస్ టీమ్‌ల పని తీరు మెరుగుపడిందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి పేర్కొన్నారు. నాటుసారాను అరికట్టడానికి ఎక్సైజ్ శాఖ సిబ్బంది బాగా పని చేస్తున్నారు. వారి పనితీరును గుర్తించి ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రోత్సహం కూడ అందిస్తున్నాం. దీంతో అన్ని టీమ్‌లు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది బాగా కష్టపడుతున్నారు. మంచి ఫలితాలు రాబడుతున్నారు.

## ఘనంగా రంజాన్

### అందరిని సమానంగా గౌరవించేదే ధర్మం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, అందరిని సమానంగా గౌరవించమని సర్వ ధర్మాలు చెబుతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం రంజాన్ సర్వదినం సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్దకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు భీశ్వ కిష్టయ్య, వై.అంజయ్య యాదవ్‌లు ముస్లింకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అన్ని మతాల గ్రంథాల సారాంశం ఒక్కటేనని, వాటి ధర్మాలు ఒక్కటేనన్నారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు చేసే ఉపవాస దీక్షలకు పవిత్రత ఉంటుందన్నారు. పేదలను అదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అన్నారు. అన్నివర్గాల ముస్లీంలు ఈద్గాల వద్దకు చేరుకొని రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలను రాజకీయ నాయకులు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, నందిగామ, ఫరూఖ్‌నగర్, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్ద ఇస్లాం గురువులు మాట్లాడారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, జమ్మద్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, ముబారక్, నెహ్రూనాయక్, లింగారెడ్డిగూడ అశోక్, శేఖర్, బస్వం, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

### ఉపవాస దీక్షలకు ప్రత్యేకత

### ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్షలకు పవిత్రత ఉంటుందని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఫరూఖ్‌నగర్‌లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని ఆచరించడం.. దాన ధర్మాలు చేస్తూ ముస్లిం ధర్మం ప్రకారం నడుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, నటరాజన్, సుధీర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చింటు ప్రతాప్‌రెడ్డి, అజాజ్ గౌస్, జానీ, బచ్చలి నర్సింలు, వి.నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

**కొందుర్గు:** కొందుర్గు మండలంలో సోమవారం పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్ద ప్రార్థనల అనంతరం వివిధ పార్టీల నాయకులు ముస్లీం సోదరులకు ఈద్ ముభారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ సయ్యద్ సాధిక్, షరీఫాబేగం జహంగీర్, శూకూర్, హస్నోద్దిన్, శర్పుద్దీన్, ఖాజపాష, అక్బర్, ఫయ్యిమోద్దిన్, అలీం, గౌస్, జాఫర్, మైమూద్ షరీఫ్, షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, రషీద్, ప్రభాకర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

**ఫరూఖ్‌నగర్:** సర్వ మత గ్రంథాల సారంశం ఒక్కటేనని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. సోమవారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని విఠ్యాల గ్రామంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బక్కని నర్సింలు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మొయినొద్దిన్‌తోపాటు ముస్లిం మతపెద్దలు ఉన్నారు.

**గండిపేట :** రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ లో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు నిర్వహించారు. సోమవారం రంజాన్ పర్వదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి బషీర్ ఉప్పల్ గూడ మామ్మ దియా మసీదులో ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, మైనారిటీ సోదరులను ఆత్మీయ ఆలిగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నూర్ ఫయాజ్, మక్బూల్, ఉస్మాన్, జానీ, అబ్దుల్లా, నాయకులు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**త:** కుల మతాలకు అతీతంగా రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ మధుసుదన్ రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్, హైతాబాద్‌లో ముస్లీం సోదరులతో కలిసి ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక పార్థనలు చేశారు. అనంతరం ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రంజాన్, ఉగాది పండగలు ఒకే సారి రావడం అందరూ కలిసి మెలిసి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కేట్ వైజ్ చైర్మెన్ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసిలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచులు శ్రీనివాస గౌడ్, రవీందర్ నాయక్, ఖాజమియా, చేవెళ్ల స్వామి, దండు రాహుల్ గుప్త, గౌరీశ్వర్, మహమ్మద్ బురాన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.











# యువతరంగం

ఫోకస్

## సిఏ ఫైనల్ ఎగ్జామ్స్ కూడా ఏడాదికి మూడుసార్లు

చార్టెడ్ అక్కౌంటెన్సీ (సిఏ) చదువుతున్న లేదా చదవాలని అనుకుంటున్న వారికి ఇది నిజంగా శుభవార్తే. సిఏలో ఇంటర్మీడియట్, ఫౌండేషన్ కోర్సులను ఒకప్పుడు సంవత్సరానికి రెండు పర్యాయాలు మాత్రమే నిర్వహించేవారు. అయితే, ఏటా మూడు పర్యాయాలు పరీక్షలు నిర్వహించాలని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఏఐ) నిర్ణయించింది. ఫైనల్ మాత్రం ఏడాదికి రెండు పర్యాయాలుగానే కొనసాగింది. అయితే, ఇకపై ఫైనల్ ఎగ్జామ్స్‌ను కూడా సంవత్సరానికి మూడు పర్యాయాలు నిర్వహించాలని తీర్మానించింది. ఈ ఏడాది నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్యం ఉన్నవారికి లభించేలా, విద్యార్థులకు ఎక్కువ అవకాశాలను అందించడానికి, సిఏ ఫైనల్ పరీక్షను సంవత్సరానికి మూడుసార్లు నిర్వహించాలని ఐసిఏఐ 26వ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అంటే, ఇప్పటి నుంచి సిఏ ఇంటర్మీడియట్, ఫౌండేషన్, ఫైనల్ ఎగ్జామ్స్ ఏటా మూడేసి పర్యాయాలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలు జనవరి, మే, సెప్టెంబర్ మాసాల్లో ఉంటాయి. అదే విధంగా, పోస్ట్ క్వాలిఫికేషన్ కోర్సు ఇన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్‌లో కూడా మార్పులు జరుగుతాయని ఐసిఏఐ తెలిపింది. గతంలో ఏడాదికి రెండుసార్లు (జూన్, డిసెంబర్ నెలల్లో) నిర్వహించే ఈ కోర్సు అసెస్మెంట్ టెస్ట్‌ని ఇకపై ఏడాదికి మూడుసార్లు (ఫిబ్రవరి, జూన్, అక్టోబర్) నిర్వహిస్తామని, ఇది సభ్యులకు ప్రాప్యతను, సౌలభ్యాన్ని మరింత పెంచుతుందని వివరించింది. దేశంలో ఉన్న అత్యంత కఠినమైన పరీక్షల్లో సిఏ ఫైనల్స్ ఒకటి. దీని కోసం విద్యార్థులు చాలా కష్టపడుతుంటారు. ఈ తరుణంలో సీఏ ఫైనల్స్‌ని మూడుసార్లు నిర్వహించాలన్న ఐసిఏఐ నిర్ణయం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది.



## కెల్విన్ డో

ఆటపాటలతో కాలం గడపాల్సిన వయసులోనే కెల్విన్ డో సైన్స్‌పై మక్కువ పెంచుకున్నాడు. ప్రయోగాల్లో లీనమయ్యాడు. 1996 అక్టోబర్ 26న జన్మించిన డో, కేవలం 12 సంవత్సరాల వయసులోనే సియెర్రా లియోన్‌లో తన సొంత రేడియో స్టేషన్‌ను ప్రారంభించాడు. ఆ కేంద్రం నుంచి సంగీతం వినిపించేవాడు. 'డిజె ఫోకస్' పేరుతో వార్తలు ప్రసారం చేసేవాడు. 'జిమిన్ ఇన్నోవేట్ సలోన్ ఐడియా' చాలెంజ్ ఫైనలిస్టుల్లో ఒకడిగా నిలిచాడు. పనికిరాని చెత్తగా పారవేసే లోహాలను సేకరించి జనరేటర్‌ను తయారు చేసి, యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. ట్రాన్సిస్టర్లు, బ్యాటరీలను కూడా అతను పాత వస్తువులతోనే తయారు చేసేవాడు. ఇలాంటి కొత్త ఆవిష్కరణలు, ప్రయోగాలకుగాను అతనికి అమెరికా వెళ్లేందుకు ఆహ్వానం లభించింది. బోస్టన్‌లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన మసచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి)లో నిర్వహించే 'విజిటింగ్ ప్రాక్టీషనర్స్ ప్రోగ్రామ్'లో పాల్గొన్న అత్యంత పిన్నవయస్కుడిగా రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించాడు.





'టెక్స్‌టీన్'లో స్పీకర్‌గా ఎంపికయ్యాడు. హార్వర్డ్ కళాశాల అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసాలు ఇచ్చాడు. కెనడాకు చెందిన హైస్పీడ్ సర్వీస్ ప్రొవైడర్ 'సియెర్రా వైఫై' కంపెనీతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకొని, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాడు. అప్పటికి అతని వయసు కేవలం 17 సంవత్సరాలు మాత్రమే. అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటర్, ఘనా అధ్యక్షుడు నానా అకుఫోఅడ్డోసహా ప్రపంచంలోని వివిధ నాయకులను కలిసే అవకాశం అతనికి లభించింది. ఆఫ్రికాలోని యువకులతో వివిధ వేదికలపై మాట్లాడే అవకాశాన్ని కూడా అందుకున్నాడు. 2016లో, యుద్ధ బాధితులకు, పేదలకు కెల్విన్ డో ఉచిత వైద్య చికిత్సలు అందించడంలో, శస్త్రచికిత్స సంరక్షణ కల్పించడంలో కీలక భూమిక పోషించాడు. ఈ లక్ష్యంతోనే అతను 'ఎమర్జెన్సీ అమెరికా' సంస్థలో గౌరవ బోర్డు సభ్యుడిగా బ్యాతలు స్వీకరించాడు. అనంతరం, 'కెడో టెక్' పేరుతో సొంత కంపెనీ ప్రారంభించాడు. వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులను తయారు చేసి, విక్రయిస్తున్నాడు. అతని విజయాలను 'రాడికల్ మీడియా' గుర్తించి, భద్రపరచింది. తన యూట్యూబ్ చానెల్‌లో అతని గురించి ప్రత్యేక కథనాలను ప్రసారం చేసింది. డో ఇప్పుడు ఆఫ్రికన్లకు మార్గదర్శకుడిగా కీర్తిప్రతిష్టలు సంపాదించి, యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడు. కేవలం 11 సంవత్సరాల వయసులోనే రేకు కప్పులో యాసిడ్, సోడా, మెటల్‌తో బ్యాటరీ తయారు చేసి, ఇరుగుపొరుగువారికి ఉచితంగా విద్యుత్‌ను అందించిన డో నుంచి ఎంతో మంది యువతీయువకులు స్ఫూర్తిని పొందుతున్నారు. సరికొత్త ఆవిష్కరణలతో ముందడుగు వేస్తున్నారు.

### యూత్ ఐకాన్స్

*ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..*

# యువతతోనే అభివృద్ధికి ఊతం

దేశం ఏదైనా, యువత ఊతంతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల మన దేశంలో అభివృద్ధి అనుకున్నంత సులభం కాదు. ప్రజల అవసరాలకు, ప్రభుత్వాలు కల్పించే సౌకర్యాలకు ఎక్కడా పొంతన ఉండదు. అత్యంత సంక్లిష్టమైన దశను ఎదుర్కొంటున్న భారత్ భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే, యువతే నడుం బిగించాలి. మన దేశ జనాభా 145 కోట్లు దాటింది. ప్రజల సగటు వయస్సు 28.4 ఏండ్లు మాత్రమే. అందుకే, మన దేశాన్ని యువ భారత్ అంటూ సగర్వంగా పిలుచుకుంటున్నాం. దేశ జనాభాలో 14 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 25 ఏండ్ల లోపు జనాభా 50 శాతం, 35 ఏండ్ల లోపు జనాభా 65 శాతంగా ఉంది. భారత్‌కు మాత్రమే స్వంతమైన యువశక్తిని క్రమ పద్ధతిలో పెంచి పోషిస్తే రేపటి భారత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని అంచనా. నేటి యువ భారతానికి నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్న యువత తక్షణ అవసరంగా మారింది. కరోనా విపత్తు అనంతరం భారత ఆర్థిక గమనం మందగించడంతో పాటు ధనికుల సంపద పెరగడం, పేదలు నిరుపేదలుగా మారడం జరుగుతూ అసమానతలు, ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్న వేళ, మన ఆర్థిక అనారోగ్యాలకు సరైన ఔషధ చికిత్సలు అవసరం. ప్రభుత్వాల నగదు బదిలీ సంక్షేమ పంపకాలు క్రమంగా పెరగడంతో పాటు మధ్య తరగతి, సంపన్న వర్గాలపై పన్నుల పోటు పెరగడం కూడా కొంత కలవరపెడుతున్నది. వేతకాలు తగ్గడం, ఉద్యోగ ఉపాధులు సన్నగిల్లడంతో పేదలు నలిగి పోతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వపరంగా కొంత చేయూతను, మరికొంత ప్రోత్సాహాన్ని యువత కోరుకుంటున్నది. యువ భారతంలో ఉద్యోగ, ఉపాధుల కొరతతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నదనేది నిజం. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్రైవేటు రంగాలకు అందించే ఆర్థిక వెసులుబాటు లేదా సబ్సిడీలను ఉద్యోగ ఉపాధుల కల్పనకు లింక్ చేయడం ఒక మంచి ప్రయత్నం అవుతుంది. కార్మిక వర్గ వేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగకపోవడం, ధనిక మధ్య తరగతి వర్గాలు 30 శాతం వరకు పన్నులు చెల్లించవలసి రావడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ఉత్పత్తి ఆధార సబ్సిడీల కల్పన సరైన పద్ధతిలో సాగితే మాన్యుఫాక్చరింగ్ రంగాలు ఊపిరి పీల్చుకుంటాయి. అదే విధంగా ఉద్యోగ కల్పన ఆధార సబ్సిడీలతో కూడా నిరుద్యోగానికి సమాధానాలు దొరుకుతాయని విశ్లేషిస్తున్నారు. దేశంలో పాటు భారతీయుల భవితను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టడం సముచితంగా ఉంటుంది. మహిళా శక్తికి ఊతం ఇవ్వడం ఉద్యోగాల కల్పన, పన్నుల్లో రాయితీలు మరింత పెరగాలి. అదే విధంగా నాణ్యమైన విద్యకు పెద్ద పీట వేయాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య బోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య వికాసానికి సమానంగా, సమతుల్యత పాటిస్తూ అధిక నిధులు కేటాయించాలి. పేదలకు నాణ్యమైన నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తేనే రేపటి యువభారతం అభివృద్ధిలో భాగస్వామి అవుతుంది. సేవా రంగాలు బలపడడం, నాణ్యమైన విద్య అందించడం సమాంతరంగా కొనసాగాలి. పేద వర్గాలకు ప్రైవేటు రంగంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలకు రాయితీలు లేదా ప్రోత్సాహకాలు అందించడం మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణలు లేదా రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడడం అత్యవసరం. కాగా, విద్యకు సంబంధించిన పట్టాలు ఉండడం మాత్రమే ఉద్యోగ నియామకాలకు అర్హత కాదని గ్రహించాలి. ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు అధిక పెట్టుబడులు ఇవ్వడం నేటి డిజిటల్ యుగంలో కనీస అవసరం అవుతున్నది. నాణ్యమైన విద్య అందిస్తూనే నైపుణ్య వికాస శిక్షణలు సమాంతరంగా ఏకకాలంలో కొనసాగాలి. నైపుణ్య శిక్షణకు అవసరమైన కేంద్రాలను ప్రభుత్వాలు నెలకొల్పడం, పేద వర్గాల యువతకు నైపుణ్య విద్య అందించడం జరగాలి. ఉద్యోగ కల్పన ఆధార విద్యా సంస్థల స్థాపనకు ఊతం ఇవ్వాలి. మెడికల్ కాలేజీల్లో నర్సింగ్ కాలేజీలు, ఫార్మసిస్టులు/మెడికల్ టెక్నీషియన్లకు శిక్షణ కేంద్రాలు కొనసాగితే వైద్యరంగాల్లో ఉద్యోగ నియామకాలు పెరుగుతాయి. ప్లంబర్లు, ఎలక్ట్రిఫికేషన్, కార్పెంటరీ లాంటి రంగాల్లో యువతకు తగు శిక్షణ కేంద్రాల ద్వారా అవసర నైపుణ్య విద్యను కల్పించాలి. ఇలాంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, దేశ యువత పురోగవృద్ధికి, తద్వారా దేశాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి.



## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు : లక్ష్మణ్



**ప్రజాపక్షం//కొహెడ :** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందజేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరం కోసం ఏప్రిల్ 3న సిద్దిపేట పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం కొహెడ మండలంలోని నారాయణపురం గ్రామంలో గంగాధర తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కార్మికుడికి పెండ్లి, డెలివరీ కేసులకు ఇస్తున్న రూ.30 వేల ఆర్థిక సాయాన్ని ఒక లక్షకు పెంచాలన్నారు. సహజ మరణానికి రూ.లక్ష 30వేల నుండి రూ.5 లక్షలకు పెంచాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఆరువేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. లేబర్ కార్డును 60 సంవత్సరాల నుండి 75 సంవత్సరాల వరకు వయస్సు పొడిగించాలని, లేబర్ కార్డు రెన్యువల్ ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాలకు పెంచాలని, రెన్యువల్, నూతన కార్డుల దరఖాస్తుల విషయంలో సాంకేతిక లోపాలను సరిచేసి వెంటనే కార్డులు మంజూరు చేసి తంబు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్, గంగాధరి తిరుపతి, బొల్లి శంకర్, బొల్లి రాజేశం, వేముగంటి ప్రకాష్, బోయిని భూమయ్య, లెంకల పోశయ్య, నాంపల్లి రాజమల్లు, నర్సయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రోత్సాహం అవసరం

### క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాలపై యువత దృష్టి సారించాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** యువత చెడు అలవాట్లకు గురికాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి విద్య, ఉద్యోగాలలో అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. రెండు రోజులుగా మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సోమవారం ఆయన సందర్శించారు. ఎంసిఎ, డిసిఎ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌ను తిలకించారు. క్రీడల ముగింపు కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోకుండా క్రీడా, సాంస్కృతిక రంగాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. క్రీడల నిర్వహణ వంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలో నిరుపేదలైన క్రీడాకారులు క్రీడా పరికరాలకు ఖర్చులు పెట్టలేక ఆటల్లో పాల్గొనలేక పోతున్నారని, ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో దేశం అగ్రగామిగా ఉండాలంటే గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించడంతోనే సాధ్యమవుతుందన్నారు. క్రీడలు మానసిన ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడల్లో రాణిస్తే సమాజంలో గౌరవం పెరుగుతుందని, మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. మానుకోట క్రీడలకు పెట్టింది పేరని, ఈ ప్రాంతంలోని క్రీడాకారులు భవిష్యత్‌లో క్రీడల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు బి.విజయసారథి, పంజాల రమేష్, మెతుకు కుమార్, తోట వినయ చిత్‌రెడ్డి, ధర్మచరణ్‌రెడ్డి, అనిర్వేశ్, ప్రణయ్‌గౌడ శశిధర్,శివ, బాబి, జస్వంత్, బన్ను, క్రీడాభిమానులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, లింగ్యానాయక్, జలగం ప్రవీణ్, కూరాలకు పాల్ తదితరులు పాల్గొన్నారు.



### తోట లక్ష్మికి నివాళులు

సిపిఐ హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి తల్లి తోట లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు తాళ్ళపూసపల్లి వెళ్లి తోట లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట లక్ష్మినారాయణను పరామర్శించారు. ఆయన వెంట బి.విజయసారథి, పంజాల రమేష్, ఎఐఎసెఫ్ నేత స్టాలిన్ ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి నిబంధన తొలగించి, దరఖాస్తు చేయడానికి గడువును పెంచాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భాంగా వెంకట్రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ఇబిసి నిరుద్యోగులైన యువతకు రూ. ఒక లక్ష నుండి నాలుగు లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసి ఉపాధి కల్పించే సంకల్పంతో ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం స్వాగతించదగినదన్నారు. కానీ ఇందులో పెట్టిన నిబంధనలు నిరుద్యోగ యువతకు గుదిబండగా మారాయన్నారు. గత పదేళ్లుగా లక్షలాది మంది అర్హత కలిగిన పేదవారు రేషన్ కార్డుల కోసం అనేకసార్లు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన గత ప్రభుత్వం కానీ, ఈనాటి ప్రభుత్వం గానీ ఇంతవరకు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదన్నారు. అలాంటప్పుడు రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తులు ఎలా పెడతారని ఆయన ప్రశ్నించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన తొలగించాలన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన నివాసం, ఆదాయం , కులము ధృవీకరణ సర్టిఫికెట్ల కోసం మీ సేవా కేంద్రాలలో అప్లై చేసి తిరిగి తిరిగి ఇబ్బందుల పాలవుతున్నారని వారికి యుద్ధప్రాతిపదికన అందించే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వెంకట్రాములు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేందుకు రాజీవ్ యువ వికాసం పథకం నిబంధనలలో మార్పులు చేర్పులు చేసి గడువును ఏప్రిల్ 20 వరకు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రైతుల వద్ద కొనుగోలు చేసిన వడ్ల వివరాలు బహిర్గతపర్చాలి : సిపిఐ




**ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కోటగిరి సహకార సంఘం ద్వారా రైతుల వద్ద కొనుగోలు చేసిన వడ్లను ఏ రైస్‌మిల్లుకు కేటాయించారో అధికారులు బహిర్గతపర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఆయన ఆట్లాడారు. మండల సహకార సంఘం ద్వారా ఖరీఫ్ సీజన్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం కొనుగోలు చేసిన వడ్లను ఏ రైతు వద్ద తీసుకొని ఏ రైస్‌మిల్‌కు కేటాయించారో ట్రాక్ షీట్‌లను సంబంధిత అధికారులు బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు. కోటగిరి సహకార సంఘం అధ్యక్షుడు రైతుల వద్ద వడ్లను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆదేశానుసారం బోనస్‌ను రైతులకు కేటాయించాల్సి ఉండగా వారి పేర్లను మార్చి వ్యక్తిగతంగా కొద్దిమంది ఖాతాలో వేసుకోవటం క్షమించరానిదన్నారు. అవినీతికి పాల్పడ్డ సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దును సస్పెండ్ చేసి, బోనస్ డబ్బులు ప్రభుత్వానికి అప్పజెప్పాలని కోరారు. దీనిపై విజిలెన్స్ అధికారులతో విచారణ నిర్వహించి దోషులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి ఓమయ్య, నాయకులు హన్మాండ్లు, సురేష్, రాధాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చర్యలు

### సిపిఐ నాయకుల డిమాండ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ డిమాండ్ చేశారు. జిఎం కార్యాలయ మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నా, హెచ్‌కెఆర్ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం గర్హనీయమని ఆయన ఆరోపించారు. ఆదివారం రాత్రి జిఎం కార్యాలయం మూలమలుపు వద్ద బూడిద ట్యాంకర్ బోల్తా పడగా, రాకపోకలకు అంతరాయం ఏర్పడినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సోమవారం సిపిఐ నాయకులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, గౌతమ్ గోవర్ధన్‌తో కలిసి కనకరాజ్ మాట్లాడుతూ బసంత్ నగర్ వద్ద టోల్ గేట్ వసూలు చేస్తున్న అధికారులు, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా గంగానగర్ నుంచి రామగుండం వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మడికొండ ఓదమ్మ, నగర కార్యవర్గ సభ్యులు టి. రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు అండగా ఎఐటియుసి

### సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** కార్మిక హక్కుల రక్షణకు, వారి సంక్షేమానికి ఎఐటియుసి అండగా ఉంటుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ట్రాన్స్‌ఫోర్ట్ ట్యాంకర్ డ్రైవర్లు, వర్కర్లను తొలగించడంతో ఎఐటియుసి జరిపిన చర్చలతో 14 మంది కార్మికులను తిరిగి విధుల్లో తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం మండలంలోని ఇమాంపేట హెచ్‌పిసిఎల్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కార్మికులు, యాజమాన్యం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండి సంస్థలను సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. కార్మికులు హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని ఆయన సూచించారు. గత జనవరిలో చేసుకున్న జీతభత్యాల అగ్రిమెంట్‌ను యదావిధిగా హెచ్‌పిసిఎల్ యాజమాన్యం అమలు చేయాలన్నారు. కార్మికులకు వ్యక్తి గత భద్రతతో పాటు డ్యూటీ సేఫ్టీని ప్రవేశ పెట్టాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. కార్మికుల హక్కుల రక్షణకు, వారి సంక్షేమానికి ఎఐటియుసి నిరంతరం అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో హెచ్‌పి సిఎల్ యాజమాన్యం కీలక పాత్ర పోషించాలని, వారి హక్కులకు భంగం కలగించకుండా శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులకు యాజమాన్యం 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడల శ్రీనివాస్, జిల్లా గౌరవ సహాదారులు చామల అశోక్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, సహాయ కార్యదర్శి గుగులోతు రాజారాం నాయక్, త్రిపుర సుధాకర్ రెడ్డి, రేమిడాల రాజు, కోశాధికారి ఎస్ రాఘవరెడ్డి, సిపిఐ, ఎఐటియుసి నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు, తాళ్లూరు రామారావు, ఖమ్మంపాటి రాము, రేగట్టి లింగయ్య, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు దేశగాని హేమలత, అయితరాజు లింగయ్య, దికొండ శ్రీనివాస్, పెంద్రకృష్ణ, వాడపల్లి వెంకన్న, గోపి, నవీన్, లింగయ్య, రామలింగం తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం REGIONAL NEWS

మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

ప్రజాపక్షం/జడ్చర్ల : రంజాన్ పర్వదినం సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ 7వ వార్డు భూరెడ్డి పల్లి ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి, నాయకులు కోనేటి నరసింహులు, వెంకటేష్, కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ప్రజాపక్షం/మక్తల్: కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి రంజాన్ పండుగ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ అమరచింత మండల కేంద్రంలో రాజవళి దర్గా వద్ద మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి, బికెఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, టిపిసిసి గీతా సంఘం అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్, అనంతరం జామియా మసీదులో నూతన ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆయూబ్ ఖాన్, మహేందర్ రెడ్డి, అరుణ్‌కుమార్, శ్యామ్, విష్ణు, హన్మంతు నాయక్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే కూచుకుల్ల



ప్రజాపక్షం/బిజినేపల్లి: మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన మాజీ సర్పంచు రామచందర్‌నను ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆదివారం సాయంత్రం పాలెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సర్పంచును పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.

## జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం



ప్రజాపక్షం/వెల్దండ : జ్ఞానసమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముందుకు సాగుతున్నారని జంగిలి నిరంజన్, సీనియర్స్ దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో భీమ్‌దీక్ష ముగింపుసభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అక్షరంపైన, ఆర్థికంపైన పెత్తనం జాతులకు భయనిర్మూలన జరిగితేనే ఆత్మగౌరవం లభిస్తుందని వారు పేర్కొన్నారు. మార్చి 15న నేలకొండపల్లిలో ప్రారంభమైన భీమ్‌దీక్ష ఏప్రిల్ 13న తలకొండపల్లిలో ముగుస్తుందని అన్నారు. భీమ్ దీక్ష ముగింపు సభకు ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని మహనీయులు కలలుగన్న ఆశయాలను సాధించుకునేందుకు సమయాత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సేవనాయకులు రామస్వామి, రాజు, వెంకటయ్య, ప్రభాకర్, నాగయ్య, శ్రీను, భాస్కర్, కిరణ్, పలుగ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ పేకాటరాయుళ్లు



ప్రజాపక్షం/నర్వ : నర్వ గ్రామ శివారులోని సోమవారం మధ్యాహ్నం బోయపాటి నర్సిములు పొలం దగ్గర పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ఐ నర్వ, సిబ్బందితో వెళ్లి రైడ్ చేశారు. పారిపోవడానికి ప్రయత్నించిన వ్యక్తులను పట్టుకున్నారు. 1.జయప్రకాశరెడ్డి, 2.చంద్ర య్య, 3.ఖాజానగౌడ్, 4.నర్సిములు,5.బోయ లక్ష్మయ్య, 6.రాజారెడ్డిలను పట్టుకొని, నాలుగు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు పేకముక్కలు, 1080 రూపాయలు పట్టుకొని సీజ్ చేసి, ఆ వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కుర్మయ్య తెలిపారు.

## కొత్తపల్లి ప్రీమియర్ లీగ్ ప్రారంభం



ప్రజాపక్షం/ఉట్కూర్ : ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఉగాది పర్వదినం గ్రామంలోని కొత్తపల్లి ప్రీమియర్ లీగ్ భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షులు టి.రామాంజనేయులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ప్రతి ఒక్కరు క్రీడలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ లీగ్‌లో విరాజ్ 11 జట్టు విన్నర్‌గా గెలుపొందింది. రన్నర్‌గా ఛత్రపతి శివాజీ టీమ్ గెలుపొందింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, డి.శ్రీధర్, ఆర్. నర్సిములు, డి.బాల్, నర్సిములు, యం.రాజు, పి.రాజయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు శ్రమిస్తున్నాం

### ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్వేయర్‌బెల్టు పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులతో ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఆర్మీ, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24గంటలపాటు శ్రమిస్తున్నారని వివరించారు. సహాయక బృందాలు, నిపుణుల సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారిసేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టన్నెల్‌లో కన్వేయర్ బెల్టును 13630మీటర్లనుండి 13730 వరకు(వందమీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్ లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊటనీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థ్యంగల పంపులద్వారా బయటికి పంపించేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్‌బాడీస్ దేవసహాయం, ఆర్మీ అధికారులు వికాస్‌సింగ్, విజయ్‌కుమార్, ఎస్‌డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతిచంద్ర, సింగరేణిమైన్స్ రెస్క్యూ అధికారి, జేపీకంపెని ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడు సన్నబియ్యం తినాలనేదే లక్ష్యం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ప్రజాపక్షం/కల్వకుర్తి : శ్రీమంతులు తినే సన్నబియ్యాన్ని ప్రతిపేద కుటుంబం సన్నబియ్యమే తినాలనే ఆలోచనతో ఈపథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీనగర్‌కాలనీలో ఉన్న రేషన్‌దుకాణంలో తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద రేషన్‌కార్డు లబ్దిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేశామని తెలిపారు. 200యూనిట్లకు ఉచితవిద్యుత్ రాష్ట్రమంతటా ఉచితబస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడి రెండులక్షల రుణమాఫీ వంటి గ్యారంటీలను అమలుచేసిన కొంతమంది నాయకులు పనికట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. వారు ఎన్ని అబద్దాలు ప్రచారం చేసిన మేము చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజి సింగ్, మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనిలా సంజీవ్‌కుమార్, డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి, మాజీసర్పంచ్ జిల్లెలరాములు, కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, షాన్‌వాజ్ ఖాన్‌రాం, పర్వతాలు, ఎస్సి సెల్ తాలుకా అధ్యక్షులు శేఖర్ పాల్గొన్నారు.

# అధికంగా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకున్నాం

ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా : రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు, చేసుకనే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్షరూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ. లక్ష నుంచి రూ.2లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వరిస్తుంది అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షి ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన విరాలను అధికారులను తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ కలీల్, శామిమ్ సుల్తానా ఉర్దూ గ్రేడ్ టు అధికారి తదితరులు పాల్గొన్నారు.




# నిందితులు ఎవరైనా వదిలేది లేదు

### సామూహిక అత్యాచార ఘటనపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

ప్రజాపక్షం/జడ్చర్ల : ఊర్కోండ మండలంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటనలో నిందితులు ఎవరైనా వదిలేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరానని వెల్లడించారు. ఊర్కొండలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఆరుగురు యువకులు ఒక వివాహిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో ఫోన్లో మాట్లాడిన అనిరుద్ రెడ్డి పవిత్ర ప్రదేశంలో ఈ దురాగతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అత్యాచారానికి పాల్పడ్డ వారు బిఆర్ఎస్‌కి చెందిన వారని తన దృష్టికి వచ్చిందని అయితే ఈ సంఘటనకు పాల్పడింది ఎవరైనాప్పటికీ తాను రాజకీయాలు చేయదలుచుకోలేదని బాధిత యువతికి అండగా ఉంటానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంఘటన నేపథ్యంలో ఊర్కోండ పోలీసులతో కూడా మాట్లాడి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి రాత్రి పూట బస చేసే భక్తులకు రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలోని యువతులు కూడా జరిగిన సంఘటన పట్ల భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



ప్రజాపక్షం/బిజినేపల్లి: ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్ష అనంతరం ఆదివారం సాయంత్రం చంద్రుడి దర్శనం కావడంతో జరుపుకునే పవిత్రదినం ఈద్ ఉల్ పితర్ రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని బిజినేపల్లి, పాలెం, గంగారం, మంగనూర్, ఖానాపూర్, వడ్డేమాన్, వట్టెం, గౌరారం తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదినం పురస్కరించుకొని సోమవారం ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒక్కరిని ఒక్కరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాల్ రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మంగి విజయ్, చీర్లం బాలస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, డీసీసీ ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు, ముక్తార్, పాలెం మాజీ సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ చికొంద్ర రాములు, జమకృష్ణలు ముస్లిం సోదరులను ఈద్గా వద్ద కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# పూలే విగ్రహావిష్కరణకు బిసిలంతా తరలాలి



ప్రజాపక్షం/బిజినేపల్లి: మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏప్రిల్ 9న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు ఆయా గ్రామాల నుంచి బీసీలంతా ఏకమై తరలి రావాలని బీసీ నాయకులు గంగనమోని కిరణ్ కోరారు. మండల కేంద్రంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, నాయినోళ్ళ బాల్ రాజు గౌడ్ తో కలిసి సోమవారం విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. మండల బీసీ కమిటీ నాయకులు, పూలే విగ్రహా ఆవిష్కరణ హాజరయ్యేలా గ్రామాల్లో ప్రచారం చేపట్టాలని సూచించారు. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు తమ జీవితాలనే త్యాగం చేసిన పుణ్యదంపతులని అలాంటి మహత్ముడు పూలే విగ్రహా ఆవిష్కరణను పండుగలా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. విగ్రహా ఆవిష్కరణకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, మేధావులు, ప్రొఫెసర్లు, రాజకీయ నాయకులు హాజరవ్వనున్నట్లు తెలిపారు. వారి వెంట విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర్కొండ రాఘుబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యక్షుడు తువక్కల అల్లోజి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, డీసీసీ ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు, నరేందర్ గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రాంచందర్, ఎమార్పీఫ్ జిల్లా నాయకుడు దశరథం, గంగనమోని రాములు, అనిల్ గౌడ్, బీసం గోపాల్, జి.వెంకటయ్య, సట్ల కృష్ణయ్య, చిన్నయ్య, సత్యనారాయణ ఉన్నారు.

# అల్లా దీవెనలతో అందరికీ సకల శుభాలు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి: అల్లా దీవెనలతో అందరికీ సకల శుభాలు కలగాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పండుగ ను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ పట్టనంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ధార్మిక చింతన కలయికనే రంజాన్ మాసం విశిష్టత అని, మనిషిలోని చెడు భావాన్ని, ఆ ధర్మాన్ని, ద్వేషాలను రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని ఆయన తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు. రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైన పండుగ అని మత సామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిథున్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యాక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిరాజ్ ఖాద్రి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సిజె బెనహర్, అవేజ్, ఏర్పుల నాగరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



**పండుగలు సోదరభావానికి ప్రతీకలు**

పండుగలు సోదరభావానికి ప్రతీకలు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మయూరి నర్సరీ దగ్గర గల అహిలే అద్దిస్ ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్రమైన ఈ రంజాన్ మాసంలో మీరు చేసిన ప్రార్థనలు సఫలం కావాలని, ఈ మహబూబ్‌నగర్ అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఇసా ఆమోది, నియమతుల్లా, సైఫ్ జియాయుద్దిన్, షయకత్ హుస్సేన్, నూర్ మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయొద్దు

ప్రజాపక్షం/మక్తల్: హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడాన్ని నిన్న విద్యార్థులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నామని తెలంగాణ ఉద్యమ నాయకుడు రామలింగం అన్నారు. ప్రశాంతంగా ఉన్న యూనివర్సిటీలను ఆగం చేయొద్దని బంగారం లాంటి భూములను వేలం వెయ్యొద్దని ఒక వైపు విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించడంతో పోలీసులు అధికారులు మరోలా వాదించడంతో యునివర్సిటీ ప్రాంగణం దద్దరిల్లింది. దాదాపు 3 గంటలపాటు పోలీసులకు విద్యార్థులకు మధ్య పరస్పర వాగ్వివాదాలు తోపులాటతో యూనివర్సిటీ ప్రాంగణం అట్టుడికి పోయిందని రామలింగం ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంపస్‌లో 400 ఎకరాల అటవీ భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయించింది దీన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ వేలం వేయాలనుకున్న భూముల్లో చెట్లను ఎక్స్వేటర్ తో తొలగించేందుకు ఆదివారం అధికారులు వచ్చారు. అయితే విద్యార్థులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని పనులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు విద్యార్థులకు తోపులాట జరిగింది. దీంట్లో పలువురు విద్యార్థిని తోపులాట జరిగింది. దీంట్లో పలువురు విద్యార్థిని విద్యార్థులు గాయపడ్డారు. విద్యార్థులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నాం రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క వేలం వేయాలని ఆలోచనలు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆమరణ దీక్ష సైతం వెళ్లే ఆలోచనతో ఉన్నారని వారు అన్నారు.

రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందా లేక ప్రజాపాలన నడుస్తుందా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి ఆలోచించాలని వారు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థనున పక్షాలన చేస్తామంటే ఇలా భూముల అమ్ముకోవడమేనా అని వారు అన్నారు.

## తాగునీటి సరఫరాపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి



ప్రజాపక్షం/హైదరాబాద్ : వేసవికాలం ప్రారంభమైన మార్చి నెలలోనే నగర శివారు ప్రాంతాలలో తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడిందని టిడిపి సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా అన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి, నీటి విపత్తును నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే భూగర్భ జలాలు అడుగట్టిపోయాయని, మరింత దిగజారిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జల మండలి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకులను అధికార పార్టీ నాయకులకు, వారి అనుచరులకు కేటాయిస్తూ అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రాంతాన్ని బట్టి ఒక్కో ట్యాంక్‌కు రూ. 500, నుండి రూ.5 వేల వరకు వసూలు చేస్తూ, ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు.

## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాపక్షం/మాగనూరు: నెల రోజుల పాటు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి ముస్లిం సోదరులకు మాగనూరు మండల కేంద్రం ఈద్గా వద్ద రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, చక్రపాణి రెడ్డి, నరసింహారెడ్డి, ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్, బి.రాహుల్, ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## సైబర్ మోసాలపై అవగాహన తప్పనిసరి



ప్రజాపక్షం/సూర్యాపేట: సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలగి ఉండాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు రావడం, ఉచితంగా బహుమతులు, మన ప్రమేయం లేకుండా ఏదైన వస్తుందంటే దాని వెనుకల సైబర్ మోసగాళ్లు ఉంటారని వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ బ్యాంకు ఉద్యోగి తమకు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడగరని, మెసెజ్‌లు,బ్లూ లింకులను అనుసరించవద్దన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్, ఎటిఎం, ఓటిపి, పాన్ నెంబర్ వంటివి ఇతరులకు చెప్పవద్దన్నారు. తమరు అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారు తప్పిస్తామని డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఎసిబి, కస్టమ్స్, సిఐడి, సిబిఐ, పోలీసు అధికారులమంటూ తమకు ఎవరైన ఫోన్ చేస్తే భయపడవద్దని, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి పలువురి శుభాకాంక్షలు

ప్రజాపక్షం/మునుగోడు: నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన మండలంలోని ఎలగలగూడం గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యాని సోమవారం ఆయన స్వగ్రామంలో మండలంలోని కాంగ్రెస్,బిఆర్ఎస్ తోపాటు వివిధ పార్టీల నాయకులు మాజీ జడ్పిటిసి,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,యువజన సంఘం నాయకులు ప్రత్యేకంగా సన్మానించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన ప్రాంతం నుండి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీగా ఎన్నికైన సత్యాన్ని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు కర్నాటి స్వామి యాదవ్, మేడి యాదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచులు బూడిద లింగయ్య యాదవ్ జాల వెంకన్న, పంతంగి స్వామి, జాజుల సత్యనారాయణ, జెనిగల సైదులు,జక్కల శ్రీను, తాటికొండ సైదులు, నడింపల్లి యాదయ్య, జిట్టగోని యాదయ్య, పందుల భాస్కర్,కుంభం చెన్నారెడ్డి, మక్కెన అప్పారావు, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకుడు మందుల సైదులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తికి చలివేంద్రాలు



ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎండా కాలం ప్రారంభమైన నేపథ్యంలో మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని ఆయన అన్నారు. అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని హజ్ కమిటి మెంబర్, మండల కోఆప్షన్ సభ్యులు షర్ఫోద్దిన్ నివాసానికి వెళ్ళి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి యాదగిరి, మాజీ ఎంపిటిసి నరేష్, మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్‌రెడ్డి, మాజీ ఎంపిపి వేణుగోపాల్‌యాదవ్, డా. వెంకన్న, రాజారత్నం, యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు యాదగిరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ బాలునాయక్



ప్రజాపక్షం/దేవరకొండ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం దేవరకొండ పట్టణంలోని ఈద్గా ఆవరణలో ముస్లీం, మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన ఎంఎల్ఏ బాలునాయక్ ముస్లీం, మైనార్టీ సోదరలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్న పిల్లల నుండి మొదలుకొని వృద్దుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీక గా నిలుస్తుందని అన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే పండుగ రంజాన్ అని, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవేందర్, వెంకటయ్య, రహత్‌అలి, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, యూనుస్, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్, ఈద్గా కమిటి అధ్యక్షులు అజీమొద్దీన్, కార్యదర్శి ఇలియాజ్ పటేల్, ఉపాధ్యక్షులు ఖదీర్, సబీర్, బాబా, జాన్‌యాదవ్, గోవింద్, బిక్కు, రుక్మారెడ్డి, వెంకటేష్‌గౌడ్, హరికృష్ణ, వెంకటయ్య, సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా తుల్జా భవాని వేడుకలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మండల పరిధిలోని జంకుతండా గ్రామపంచాయతీలోని మాలోతుతండా, జంకుతండాలో ఉగాది వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి కుటుంబసభ్యులు తుల్జాభవాని, మెరమ్మయాడి దేవతులకు నైవేద్యం సమర్పించారు. దీంతో గత రెండు రోజుల నుంచి పండుగ వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్ నాయక్, గోవర్ధన్, దేవూజా, గణేష్, బిక్కు, భీమ్లా, శ్రీరాములు, పాండు, దాస్య, జబ్బార్, రవీందర్, శంకర్, మంగా, బాల, రమేష్, నాగు, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బయలుదేరిన బిసి నాయకులు

ప్రజాపక్షం/మునుగోడు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలనే డిమాండుతో ఢిల్లీలో ఏప్రిల్ 2 న చేపట్టబోయే ధర్నాకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ నుండి ఢిల్లీకి బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరారు. సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ సోషల్ కన్వీనర్ సురేగి నరసింహ, చెరుకుపల్లి వెంకటయ్య,భాసరాజు యాదగిరి, గోసుకొండ శంకర్,చెరుకు సైదులు,మాధగోని మల్లయ్య,చెరుకుశంకర్,గోసుకొండ మల్లేష్,బత్తుల నాగరాజు,నాతి రాము,కొండూరు మల్లికార్జున్, చికిలమెట్ల నరసింహ, గోస్కొండ కృష్ణయ్య, నాగరాజు వెళ్లారు.

# ఈద్గాలు,దర్గాల అభివృద్ధికి కృషి

నల్లగొండ మతసామరస్యానికి పెట్టింది పేరు

లతీఫ్ షాప్ గుట్ట నుంచి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే

మతం మీద ద్వేషంతో వక్ఫ్ బోర్డ్ చట్టాలను మార్చాలని చూస్తున్న కేంద్రం : మంత్రి



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : నల్లగొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంజాన్ పండు గ సందర్భంగా ఆయన సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరిపిన ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 40 రోజులుగా ముస్లింలంతా పవిత్ర రంజాన్ మాసంలో దీక్షలో ఉన్నారని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి ముస్లింలందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర పోరాటంలో ముస్లిం ల పాత్ర మరువలేనిదని అన్నారు. దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువలేనివని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలు బాగుండాలని, హిందూ, ముస్లింలు అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. పట్టణంలోని ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఈ దర్గాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గాకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు ,ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని తెలిపారు. పెద్దవారు, వృద్ధులు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు రూ.100 కోట్లతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని చెప్పారు. టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, రూ.500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ మాట్లాడు తూ జిల్లాలో హిందూ, ముస్లింలందరూ సోదర భావం తో ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఈద్గా కమిటీ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్,ఈద్గా గ్రేవ్ యార్డ్స్ వక్ఫ్ బోర్డు ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ ఆఫీస్ బేరర్లు డాక్టర్ ఎఎ ఖాన్,షరీఫ్ నేషనల్,ఎంఎజలీల్,బుర్హాన్ షరీఫ్,బాబు ఖాసిం పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ప్రజాపక్షం/చండూరు: నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజుసతీష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన చండూరులో మాట్లాడుతూ రైతుల చేతికి వరి ధాన్యం పంట వస్తున్నందున పిఏసిఎస్ ,ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రా లు వెంటనే ప్రారంభించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

## ప్రసాద్‌కు సన్మానం



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : పట్టణంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థాన ఆలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా దోసపాటి ప్రసాద్ ను నార్కట్‌పల్లి సిండికేట్ మెంబర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పసునూరి శ్రీనివాస్, దోసపాటి విష్ణుమూర్తి, అమరవాది రాము లు, బండారు రాంబాబు, పసునూరి చంద్రశేఖర్ , సారబ్ శ్రీనివాస్, దోసపాటి కోటయ్య, వేణు, రఘు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసాకి 22,356 దరఖాస్తులు



ప్రజాపక్షం/నల్లగొండ : జిల్లాలోని నిరుద్యోగ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ,ఓబిసి, ఇబిసి యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా ఏప్రిల్ 14 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారీలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలలో భాగంగా నల్లగొండ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 22,356 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు. నల్గొండ ,మిర్యాలగూడ ల నుండి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ పథకం అమలుకు నల్గొండ జిల్లాలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్: మండలంలోని బాలెంల గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి భిక్షపతి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శివరాత్రి రమణయ్య,శేఖర్, శ్రీనివాసులు ఇచ్చిన స్థలంలో ప్రభుత్వం ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ నిధులు రూ. 16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఆ నాడు మహాత్మగాంధీ చెప్పారని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఎంతో ఉపయోగకరమని అన్నారు. స్వంత గ్రామంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తాను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీని వేదికగా గ్రామాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ వైఎస్ ఎంపిపి రామసాని శ్రీనివాస్ నాయుడు, మాజీ కౌన్సిలర్లు వల్దాసు దేవేందర్, వెలుగు వెంకన్న, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## సేవాగుణం అలవర్చుకోవాలి

ప్రజాపక్షం/సూర్యాపేట: ప్రతి విద్యార్థి సేవాగుణం అలవర్చుకోవాలని ఎస్‌వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ అన్నారు. సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాల్లోని ప్రజలకు నీటి పొదుపు, పర్యావరణంపై అవగాహన కల్పించాలన్నారు. పరిశర ప్రాంతాల పరిశుభ్రత, అంటు వ్యాధుల నివారణకు, పర్యావరణ పరిరక్షణకు చెట్లను పెంచేలా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మధు, సృజన, విద్యార్థులు శ్రీవల్లి, భార్గవి, శేఖర్, దీపక్, భాను ప్రసాద్ పాల్గొన్నారు.




# సిఎం రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలి

మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



ప్రజాపక్షం/సూర్యాపేట: సిఎం రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి స్థాయికి వచ్చిన అదే భాష, అవే పదాలలతో పచ్చి అబద్దాలు.. అర్థం లేని ఆరోపణలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఆయన భాషతీరే ఆయనను బొందపెడుతుందన్నారు. సోమవారం బాషానాయక్ తండా సమీపంలోని ఈద్గాలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం గాంధీనగర్‌కు చెందిన మైనార్టీ నాయకులు రఫీ నివాసంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15నెలలు గడుస్తున్నా కెసిఆర్ మాట లేకుండా ఏ సభ సాగడం లేదన్నారు. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో రెండు పంటలకు సాగునీరు అందించామని నేడు కాళేశ్వరం కూలిందనే సాకు చూపుతు రైతులకు సాగునీరు ఇవ్వకపోవడంతో లక్షలాది ఎకరాల వరి పంట ఎండిపోయిందన్నారు. అదే కాళేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్‌కు అప్పగిస్తే మూడు రోజుల్లో చివరి భూములకు సాగునీరు అందిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో సంతోషంగా ఉన్న రైతులకు కాంగ్రెస్ పాలనలో మళ్ళి కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోవడంతో కడుపుమండి రైతులు, మహిళలు రేవంత్ రెడ్డికి శాపనార్థాలు పెడుతున్నారన్నారు. రైతులకు ఇస్తామన్న రైతు రుణమాఫీ, రైతుభరోసా, రైతు భీమా పథకాలు ఇవ్వకుండా రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గత వానా కాలంలో ఎంత పంట కొనుగోలు చేశారో చెప్పమంటే అధికారులు, ప్రభుత్వం చెప్పడం లేదని, మొదట దొడ్డురకంకు బోనస్ ఇస్తామని చెప్పి మాట మార్చి సన్నరకంకు బోనస్ ఇస్తామని ప్రకటించారని, ఇప్పటి వరకు ఎంత మంది రైతులకు బోనస్ ఇచ్చారో చెప్పమంటే సమాదానం లేదన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, వై వెంకటేశ్వర్‌లు, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, ఆకుల లవకుష, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, ఉప్పల ఆనంద్ ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: నెల రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ పండుగ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిం సోదరులు స్నానాలు అచరించి నూతన దుస్తులు ధరించి ఉదయం 9గంటల లోపే తమ సమీపంలోని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మత గురువు మహమద్ ప్రవక్త ప్రవచనాలను చదివి వినిపించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ సమీపంలోని ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపల్ కేంద్రాలతో పాటు ఆయా మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ముస్లిం సోదరులు తమ సమీపంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకున్నారు.

**మహమ్మద్ ప్రవర్తన ప్రవచనాలను ఆచరించాలి : వేణారెడ్డి**

మహమ్మద్ ప్రవర్త ప్రవచనాలను ప్రతి ముస్లిం సోదరులు ఆచరించినప్పుడే జీవితం సుఖసంతోషాలతో ఉంటుందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకోని పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ చిన్న జహీర్, కాంగ్రెస్ నాయకులు తన్వీనర్ హుస్సేన్, కమృద్దీన్, ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు జావేద్ బేగ్‌ల నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి సెమియాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, కక్కిరేణి శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, ధరావత్ వీరన్న నాయక్, తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, శ్రీను, పందిరి మల్లేష్, సాయి నేత పాల్గొన్నారు.

**వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన**

వక్ఫ్ బోర్డు చట్టాన్ని మార్చాలని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో తీర్మానం పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్దకు ప్రత్యేక ప్రార్ధనలు చేసేందుకు వచ్చిన ముస్లిం సోదరులు ఆల్ ఇండియా ముస్లిం సంఘం పిలుపుతో చేతులకు నల్ల రిబ్బన్‌లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు అంజద్ అలీ, బాషామీయాలు మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలకు భిన్నత్వంలో ఏకత్వంలా ఉన్న భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు.





## పురాతన బావిని కాపాడండి

ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి: పురాతన కట్టడమైన కొత్త బావిని ఆక్రమణదారుని నుంచి కాపాడి వేసిన మట్టిని తొలగించి యాదాస్థితిని కొనసాగించాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత కలెక్టర్ సంతోష్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పురాతన బావిని మాజీ చైర్మన్ ఆక్రమించుకుని, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. త్వరలోనే కొత్త బావిలోని మట్టిని తొలగిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని ఇలాంటి ఘనటలు చోటు చేసుకాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆమె తెలిపారు. ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవ్, మోహన్ రావు, మధుసూదన్ బాబు, డిటిడిపి నరసింహ, రాజశేఖర్ రెడ్డి, ఇంతియజ్ తదితరులు ఉన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే

పూలే జయంతిని జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/ ఎర్రవల్లి : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయలని బహుజన్ సమాజ్ పార్టీ ధరూర్ మండల నాయకులు దేవన్న అన్నారు. ఈ మేరకు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని పార్టీ ధరూర్ మండల నాయకులు దేవన్న ఆధ్వర్యంలో సోమవారం సోంపురం గ్రామంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధి జరగాలనే ఉద్దేశంలో హంటర్ కమిషన్ సంప్రదించి విద్య కోసం నిరంతరం కృషి చేసిన మహాపురుషుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. విద్యా ద్వారానే కుల నిర్మూలను జరుగుతుందని భావించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని న్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల కోరకు విద్యను నేర్పించాల్సిన అవసరం ఉందని భావించి. మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలను వచ్చే నెల 11 వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. బహుజర్ సమాజ్ పార్టీ నాయకుల కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలన్నారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో బోయ గోవిందు, కుర్వ రాఘవేంద్ర, రాముడు, నరసింహులు, చిన్న తిమ్మప్ప, వెంకటన్న, జకరయ్య, రవి, సంకటి శంకర్, ఎల్కూరు దావీదు పాల్గొన్నారు.

# క్రీడ




## ఆస్ట్రేలియాకు గుడ్ న్యూస్..

### డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడనున్న ఆ ఇద్దరు!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు మరో రెండు నెలల సమయమే ఉంది. రెండేళ్ల క్రితం విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా మరో మారు టెస్టు గదను ఒడిసిపట్టాలనే కసితో ఉంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీ సన్నద్ధతలో ఉన్న మాజీ ఛాంపియన్‌కు గుడ్ న్యూస్. లార్డ్స్‌లో జరిగే ఫైనల్ పోరుకు ఇద్దరు కీలక ఆటగాళ్లు అందుబాటులో ఉండే అవకాశముంది. పేస్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్, స్టార్ స్పిన్నర్ నాథన్ లియాన్‌లు త్వరలోనే జట్టుతో కలుస్తారని సమాచారం.
వెన్నుపాముకు సర్జరీ చేయించుకున్న గ్రీన్ తాను వేగంగా కోలుకుంటున్నాడు. ఈమధ్యే అతడు ఆస్పత్రి బెడ్ మీద నవ్వుతూ దిగిన ఫొటోను, ఆ తర్వాత ఫిట్‌గా మారిన ఫొటోను అభిమానులతో పంచుకున్నాడు. 'నేను ఫిట్‌గానే ఉన్నా. త్వరలోనే ఇంగ్లండ కౌంటీ క్లబ్.. గ్లౌకోసెస్టర్‌షైర్ తరపున మైదానంలో అడుగు పెట్టనున్నాను. ఒకవేళ వెస్టర్న్ ఆస్ట్రేలియా జట్టు షెఫీల్డ్ షీల్డ్ ఫైనల్ చేరితే.. ఆ మ్యాచ్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను' అని వెల్లడించాడు గ్రీన్.
తొడకండరాల గాయం నుంచి కోలుకుంటున్న నాథన్ లియన్ సైతం త్వరలోనే ఫామ్ చాటుకోనున్నాడు. అతడు కూడా స్వదేశంలో జరుగుతున్న షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో ఆడే అవకాశం ఉందని టాక్. అదే జరిగితే.. వీళ్లిద్దరూ డబ్ల్యూటీసీ ఫైనల్ కల్లా జట్టుతో కలిసే అవకాశముంది.
ఇంగ్లండ్‌లోని లార్డ్స్ మైదానంలో డబ్ల్యూటీసీ మూడో సీజన్ ఫైనల్ నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 11వ తేదీ నుంచి 15 వరకు జరిగే టైటిల్ పోరులో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. రెండేళ్ల క్రితం టీమిండియాకు షాకిచ్చి టెస్టు గదను సొంతం చేసుకున్న కంగారు జట్టు.. రెండోసారి కూడా విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు ఒక్కటంటే ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా గెలవని సఫారీలు.. ఈ అవకాశాన్ని జారవిడవకూడదని భావిస్తున్నారు.

## బోణీ కొట్టిన



## ముంబై ఇండియన్స్

### కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై 8 వికెట్ల తేడాతో విజయం

మాజీ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. ఐపీఎల్ 18వ సీజన్‌లో రెండు వరుస ఓటములకు గుడ్ బై చెబుతూ తొలి విజయం సాధించింది. సొంత మైదానమైన వాంఖడేలో గర్జించిన ముంబై కోల్‌కతా నైట్ రైడ ర్స్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. తొలుత అశ్వనీ కుమార్(424) సంచనల బౌలింగ్‌తో కోల్‌కతాను దెబ్బకొట్టగా.. స్వల్ప ఛేదనలో ముంబై ఇండియన్స్ ఆడుతూ పాడుతూ పూర్తి చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ(13) విఫలమైనా రియాన్ రికెల్టన్(62 : 41 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లు) అర్థ శతకంతో విజృంభించాడు. విల్ జాక్స్ ఔటయ్యాక.. రికెల్టన్ జతగా సూర్యకుమార్ యాదవ్(27నాటౌట్) లాంఛనం ముగించాడు. దాంతో.. పాండ్యా సేన విక్టరీతో రెండు పాయింట్లు సాధించింది. 117 పరుగుల ఛేదనలో ఓపెనర్ రియాన్ రికెల్టన్(62 నాటౌట్) ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడడంతో మరో 7 ఓవర్లు ఉండగానే జయకేతనం ఎగురవేసింది.
**రోహిత్ మళ్లీ..** కోల్‌కతాను తక్కువకే కట్టడి చేసిన ఆనందం ముంబైకి ఎంతో సేపు నిలవలేదు. అందుకు కారణం.. తొలి రెండు మ్యాచుల్లో విఫలమైన రోహిత్ శర్మ(13) వాంఖడేలోనూ నిరాశపరిచాడు. ఆండ్రూ రస్సెల్ వేసిన 6వ ఓవర్ రెండో బంతికి భారీ షాట్ ఆడగా.. హర్షిత్ రానా పరుగెడుతూ చక్కని క్యాచ్ అందుకున్నాడు. దాంతో, 46 వద్ద ముంబై తొలి వికెట్ పడింది. విల్ జాక్స్(11), ఓపెనర్ రియాన్ రికెల్టన్(62 నాటౌట్)లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు. ఇద్దరూ బౌండరీలతో విరుచుకు పడ్డారు. ఈ క్రమంలోనే రియాన్ తొలి అర్థ శతకం సాధించాడు. ఫిఫ్టీ తర్వాత మరింత దూకుడుగా ఆడిన అతడు.. లక్ష్యాన్ని కరిగించాడు.
రస్సెల్ బౌలింగ్‌లో విల్ జాక్స్(16) ఔటయ్యాక.. సూర్యకుమార్ యాదవ్(27 నాటౌట్) తన మర్క్ బ్యాటింగ్‌తో కోల్‌కతా బౌలర్లకు చుక్కలు చూపించాడు. రస్సెల్ వేసిన 13వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు బాదిన సూర్య.. ఐదో బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు.
**అశ్వనీ కుమార్ దెబ్బకొట్టాడు :** సొంత గడ్డపై ముంబై ఇండియన్స్ పంజా విసిరింది. పేసర్లు కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లను హడలెత్తించారు. దాంతో, కోల్‌కతా ఈ ఎడిషన్‌లోనే అత్యల్ప స్కోర్‌కు ఆలౌటైంది. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి వరుసగా వికెట్లు తీస్తూ కేకేఆర్‌పై ఒత్తిడి పెంచారు ముంబై బౌలర్లు. ట్రెంట్ బౌల్ట్ తన తొలి ఓవర్లోనే డేంజరస్ సునీల్ నరైన్(0)ను బౌల్డ్ చేసి బ్రేకిచ్చాడు. ఆ తర్వాత దీపక్ చాహర్ ఓవర్లో ఓపెనర్ క్వింటన్ డికాక్(1) వెనుదిరిగాడు. అక్కడితో కోల్‌కతా కష్టాలు పెరుగుతూ పోయాయి.



## అందుకే, పెళ్లి నిర్ణయం తీసుకున్నా

– అదితీ రావ్ హైదరీ

అందాల తార అదితీ రావ్ హైదరీ మంచి నటి. అలాంటి నటి అవకాశాల్ని అందుకోలేపోయాను అని ఎమోషనల్ అవుతుంది. గతేడాది 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో సినీప్రియుల్ని ఆకర్షించింది ఈ బ్యూటీ. ఆ సిరీస్ లో అదితీ రావ్ హైదరీ నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. పైగా ప్రముఖ దర్శకనిర్మాత సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన సిరీస్ ఇది. అయితే, ఈ సిరీస్ తో 'అదితీ రావ్ హైదరీ' ఎన్నో ప్రశంసలు దక్కించుకున్నప్పటికీ.. అవకాశాల్ని మాత్రం అందుకోలేపోయింది.ఇదే విషయాన్ని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'హీరామండీ'లో నా నటనకు, డ్యాన్స్‌కు ఎంతో మంది ఫిదా అయ్యారు. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నాను. కానీ, ఆ సిరీస్ తర్వాత నేను ఆశించిన పాత్రలు, అవకాశాలు నాకు రాలేదు. ఆ సమయంలో మంచి కథల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఆ ఖాళీ సమయంలోనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాను'' అని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం అదితీ రావ్ హైదరీ చిరంజీవి – అనిల్ రావిపూడి సినిమాలో నటిస్తోంది.

# రీల్

## 'బన్నీ–అట్లీ' సినిమాపై క్రేజీ అప్ డేట్ !



'ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ' సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ?, ఎప్పుడు రిలీజ్ కాబోతుంది ? అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఈ సినిమా గురించి మరో క్రేజీ అప్ డేట్ వచ్చింది. ఈ సినిమాలో ఒక గెస్ట్ రోల్ ను అట్లీ డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్ ను అప్రోచ్ అవుతారట. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. మొత్తానికి ఈ సినిమా గురించి ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వకపోయినా, ఈ సినిమాకి సంబంధించి లీకుల రూపంలో చాలా రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. అయితే, ఈ సినిమా ఉందనే విషయాన్ని నిర్మాత రవిశంకర్ ఆ మధ్య పరోక్షంగా వెల్లడిస్తూ.. త్వరలోనే అట్లీతో బన్నీ సినిమా చేస్తారని, ఆ తర్వాత త్రివిక్రమ్ మూవీ ఉంటుందని.. ఆ 2 సినిమాలు పూర్తయిన తర్వాత పుష్ప3 వస్తుందని రవిశంకర్ చెప్పుకొచ్చారు. అన్నట్టు ఈ సినిమాలో అల్లు అర్జున్ లుక్ ఊహించని విధంగా ఉండబోతుందట. ప్రస్తుతం బన్నీ ఆ లుక్ కోసం కసరత్తులు చేస్తున్నారట. మొత్తానికి ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా బన్నీ – అట్లీ ప్రాజెక్టులోకి జీ స్టుడియోస్ కంపెనీ కూడా ఎంటర్ కాబోతుందట.




## 'జాక్' ట్రైలర్‌కు డేట్ ఫిక్స్..

స్టార్ బోయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'జాక్' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాను దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ తెరకెక్కిస్తుండగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ రూపొందింది. ఇక ఈ సినిమాను వేసవి కానుకగా ఏప్రిల్ 10న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. ఈ క్రమంలో ఈ చిత్ర ప్రమోషన్స్ వేగవంతం చేశారు చిత్ర యూనిట్. ఇప్పటికే ఈ సినిమా పోస్టర్స్, టీజర్, సాంగ్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇక ఇప్పుడు ఈ సినిమా నుంచి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. ఈ సినిమా ట్రైలర్‌ను ఏప్రిల్ 2న రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ తాజాగా ప్రకటించారు.



## నేను ఇంకా పూర్తిగా కోలుకోలేదు : రకుల్

రకుల్ ప్రీత్ సింగ్ ఆ మధ్య జిమ్‌లో వర్క్‌వుట్ చేస్తోన్న సమయంలో గాయపడిన విషయం తెలిసిందే. ఐతే, 6 నెలలు గడిచినప్పటికీ ఆ గాయం నుంచి ఇంకా తాను పూర్తిగా కోలుకోలేదని ఆమె చెప్పుకొచ్చింది. పైగా ఆ గాయం తనకు ఎన్నో విషయాలు నేర్పింది అంటూ ఈ బ్యూటీ చెబుతుంది. లాక్మే ఫ్యాషన్ వీక్‌లో పాల్గొన్న రకుల్ తన ఆరోగ్యం గురించి మాట్లాడుతూ.. 'జిమ్‌లో గాయం నాకో ఎదురుదెబ్బ. ఇప్పటికీ సరైన స్థితిలోకి రాలేదు. అప్పటికంటే కాస్త మెరుగు అయినప్పటికీ నేను ఇంకా పూర్తిగా కోలుకోలేదు' అని రకుల్ తెలిపింది. రకుల్ ఇంకా మాట్లాడుతూ.. 'నేటికీ నేను చాలా విషయాల్లో జాగ్రత్తలు పాటిస్తున్నాను. అన్నీ మనం అనుకున్నట్లే జరుగుతాయని అనుకున్నా ఒక్కోసారి కొన్ని విషయాల్లో ఆచితూచి అడుగులు వేయడం మంచిది. నిజానికి గాయాన్ని నేను మొదట నిర్లక్ష్యం చేశాను. చికిత్స తీసుకోవాలని నిర్ణయించుకునే సమయానికే దాని తీవ్రత ఎక్కువైంది. గాయం నుంచి కోలుకోవాలంటే చాలా రోజులు పడుతుందని వారం రోజులకు అర్థమైంది. ధైర్యంగా దాన్ని నుంచి కోలుకుంటున్నాను' అని రకుల్ చెప్పుకొచ్చింది.



## యువ స్కేటర్ గ్రీష్మ... 'బంగారు' తల్లి

విశాఖ నగరానికి చెందిన ఆర్టిస్టిక్ స్కేటర్ దొంతారా గ్రీష్మ తైవాన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించింది. ఈనెల 25 నుంచి 30 వరకు తైవాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్న గ్రీష్మ.. పెయిర్, పెయిర్ డ్యాన్స్, క్వార్టెట్‌లో పోటీ పడి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. అంతేకాదు.. మరో రెండు ఈవెంట్లలోనూ నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం 16 ఏళ్ల ఆర్టిస్టిక్ స్కేటర్.. విశాఖ వ్యాలీ స్కూల్‌లో ప్లస్ టు చదువుతోంది.

## విద్యా వ్యవస్థ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి

### ఇప్పటికే పలు సిఫార్సులతో విద్యా కమిషన్ నివేదిక



**ప్రజాపక్షం/హైదరాబాద్:** విద్యా వ్యవస్థ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి, పలు సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని ఇటీవల శాసనమండలిలో ముఖ్యమంత్రి రేవంత్‌డ్డి ప్రకటించిన నేపథ్యంలో విద్యాకమిషన్ సిఫార్సులు చర్చ నీయంశంగా మారింది. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం పైన పెద్దగా ఆర్థిక భారం పడని సిఫార్సులపైనే ప్రభుత్వం దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. విద్యా కమిషన్ పలు సిఫార్సులతో 21 పేజీలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. డ్రాప్‌అవుట్స్‌కు గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని, విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని, వాటి ప్రభావమే డ్రాప్‌అవుట్స్‌కు కారణమవుతున్నాయని ఆ నివేదికలో పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక, మధ్యమిక, ఉన్నత, రెసిడెన్షియల్, కెజిబివి,హాస్టల్స్, అంగన్‌వాడి కేంద్రాలు, విశ్వవిద్యాలయాలు ఇలా ప్రభుత్వ, ప్రైవేటుకు సంబఃధించిన మొత్తం 257 విద్యాసంస్థలను విద్యా కమిషన్ తనిఖీ చేసింది. విద్యా రంగానికి చెందిన సుమారు 16 విద్యారంగానికి చెందిన స్వచ్ఛంద సంస్థలతో చర్చించింది. అలాగే ప్రపంచ బ్యాంక్, యునిసెఫ్‌తో పాటు విద్యా నిపుణులతో కూడా విద్యారంగం పైన చర్చించి, వివిధ రాష్ట్రాలలో ఉన్న విద్యా విధానాన్ని కూడా అధ్యయనం చేసింది. సెకండరీ లేవల్‌లో రాష్ట్రంలో డ్రాప్ అవుట్స్ సంఖ్య 13.7 శాతం నమోదవ్వగా ,జాతీయ స్థాయిలో 12.6 శాతంగా నమోదైంది. ప్రధానంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేటుకు చెందిన ప్రి ప్రైమరీ స్కూల్స్‌కు పంపిస్తున్నట్టు ఆ నివేదికలో పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో చదివించాలని, అందుకు ప్రైవేటు పాఠశాలలకు ఆశ్రయిస్తున్నారని విద్యాకమిషన్ అభిప్రాయపడింది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత విద్య ఉండాలని కోరుకుంటున్నట్టు కమిషన్ తన సిఫార్సులలో పొందుపర్చింది.

**పబ్లిక్ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్ ఏర్పాటుకు సిఫార్సులు**

రాష్ట్రంలోని ప్రతి మండలంలో మూడు తెలంగాణ స్టేట్ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి మండలానికి నాలుగు చొప్పున తెలంగాణ ఫౌండేషన్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని విద్యా కమిషన్ సూచించింది. కాగా ఫౌండేషన్ స్కూల్స్‌లో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి, ఒకటి, రెండవ తరగతి వరకు బోధించాలని, ఒక్కో స్కూల్‌కు రూ.3.5 కోట్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.8848 కోట్ల ఖర్చుఅవుతందని ప్రతిపాదించింది. అలాగే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌కు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒక్కో పాఠశాలకు రూ. 12 కోట్ల చొప్పున మొత్తం రూ. 22,752 కోట్ల ఖర్చుఅవుతుంఅంచనా వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ స్కూల్స్, ఫౌండేషన్స్ స్కూల్ నిర్మాణానికి మొత్తంగా రూ. 31,600 కోట్లు ఖర్చు అవుతుందని విద్యా కమిషన్ అంచనా వేసింది. అయితే ప్రతి ఏటా మండల స్కూల్స్ నిర్వహణకు రూ.20లక్షలు, ఫౌండేషనల్ స్కూల్స్‌కు రూ.5లక్షల నిధులను కేటాయించాలని కూడా ప్రతిపాదించింది. కాగా ఈ పాఠశాలల నిర్మాణం ఒక్కో విద్యా సంవత్సరొ చొప్పున ఐదు దశలలో చేపట్టాలని తెలిపింది. నాణ్యమైన విద్య అందేలా నిరంతరం మండల, జిల్లా విద్యా శాఖ అధికారులు పర్యవేక్షించాలని, తనిఖీలు చేపట్టాలని సూచించింది. తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చాలా మంది విద్యార్థులు ప్రైవేటు విద్య సంస్థలపై మొగ్గుచూపుతున్నారని, ఇందుకు వారు పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతున్నారని తెలిపింది. అలాగే ప్రస్తుతం ఉన్న పాఠశాలను మూసివేయవద్దని కూడా సూచించింది.

## 'రాజీవ్ యువ వికాసం' దరఖాస్తుల స్వీకరణ గడువు 14 వరకు పెంపు

### సమీక్ష సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తుల స్వీకరణగడువును ఏప్రిల్ 5వ తేదీ నుంచి 14వతేదీ వరకు పొడిగించినట్టు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మట్లు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి హైదరాబాద్‌లోని ప్రజాభవన్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, అధికార యంత్రాంగంతో సోమవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ నుంచి గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువతకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క అధికార యంత్రాంగానికి సూచించారు. అన్ని మండల పరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు అందుబాటులో ఉండాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. అనంతరం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాజీవ్ వికాసంలో ఎంపికైన లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనకు మండల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలోనే సమావేశాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ప్రణాళిక విభాగం ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయి, ఎస్‌సి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి రికార్డు

(మొదటి పేజీ త రువాయి)

కమిషనర్ డాక్టర్ ఇలంబర్తి తీసుకున్న ప్రత్యేక చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ కల్పించేందుకు ప్రభుత్వానికి కమిషనర్ లేఖరాశారు. అందుకు అంగీకరించిన ప్రభుత్వం మార్చి 7వ తేదీన జి.ఓ 109 ద్వారా ఆస్తిపన్ను వడ్డీపై 90 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అప్పటి నుంచి ఆస్తిపన్ను బకాయి దారులను జిహెచ్‌ఎంసి క్షేత్ర స్థాయి సిబ్బంది సంప్రదింపులు జరపడం, మొండి బకాయిదారులకు రేడ్ నోటీసులు జారీ చేయడం లాంటి చర్యలు తీసుకున్నారు. ఆస్తిపన్ను వసూళ్లలో కమిషనర్ జోనల్ కమిషనర్లు, డిప్యూటి కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ కార్యాలయాల ఆస్తిపన్ను వసూళ్లకు కేంద్ర కార్యాలయం అధికారులు సంప్రదింపులు జరపడం లాంటి అంశాలు సత్ఫాలితాలు ఇచ్చాని అధికారులు అన్నారు. అలాగే ప్రతిరోజు సెల్‌కన్ఫారెన్స్‌ల ద్వారా ఎప్పటికప్పుడు కమిషనర్ పర్యవేక్షించారు. ట్యాక్స్ ఇన్స్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేకంగా లక్ష్యాలు నిర్ధేశించారు. సమిష్టి కృషితో ఆస్తిపన్ను వసూళ్లలో రూ.2 వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నామని కమిషనర్ ఇలంబర్తి చెప్పారు. ఆస్తిపన్ను లక్ష్యాన్ని సాధించిన అధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

## సామూహిక అత్యాచారం

(మొదటి పేజీ త రువాయి)

జరగడం దారుణమన్నారు. ఈసంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించడం జరిగిందన్నారు. అత్యాచారానికి పాల్పడటమేకాక ఆమెవద్దగల పుస్తెలతాడు, చెవులకమ్మలను దొంగిలించారని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈఘటనలో ఏడుగురు వ్యక్తులను గుర్తించామని వీరితోపాటు ఎవరైనా ఉన్నారా అనేకోణంలో దర్యాప్తులో విచారిస్తామన్నారు. సామూహిక అత్యాచారానికి పాల్పడవ్యక్తులపై గతంలో నేరచరిత్ర ఉందా అని విచారణ జరుపుతామన్నారు. ఎస్‌పితోపాటు కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్‌ఐ , సిబ్బంది ఉన్నారు.



## మళ్లీ అధ్యక్షుడినవుతా

(మొదటి పేజీ తరువాయి)

మార్ ఏ లాగో ప్రైవేటు క్లబ్‌లో ఆయన ఎన్‌బిసితో టెలిఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూ సోమవారంనాడు ప్రసారమైంది. ఇంతకు ముందు కూడా ఆయన ఈ విషయం చెప్పారు. కానీ జోక్ చేశానన్నారు. ఈసారిమాత్రం ఇంటర్వ్యూలో హోస్ట్ క్రిస్టెన్ వెల్కర్‌తో, తాను జోక్ చేయడంలేదన్నారు. ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ వచ్చేసారి అధ్యక్షుడుగా గెలిచి ఆ బాధ్యతలు మీకు తిరిగి అప్పగించే బలమైన మార్గం ఉందికదా అని హోస్ట్ వెల్కర్ అన్నప్పుడు, ''ఔను, అదికూడా ఒక మార్గమే, కానీ ఇతర మార్గాలు కూడా ఉన్నాయి'' అన్నారు ట్రంప్. అదేమిటో చెబుతారా? అని ప్రశ్నించినప్పుడు చెప్పనన్నారు. ఐతే దీనిపై జె.డి.వాన్స్ వెంటనే స్పందించలేదు. 2029లో తన రెండో విడత పదవీకాలంముగుస్తుందని, ఆ తర్వాత కూడా మళ్ళీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు తగిన మార్గాలున్నాయని అన్నారు.ఈ విషయాన్నే ఆ తర్వాత ఫ్లోరిడా నుండి వాషింగ్టన్‌కు వైమానికదళ విమానంలో ప్రయాణిస్తూ పాత్రికేయులకు వివరంగా చెప్పారు. ''మూడోసారి కూడా అధికారం చేపట్టాలని ప్రజలు నన్ను ఎప్పటినుండో అడుగుతున్నారు, అందుకు మార్గం ఏమిటా అని చూశాను, ఇప్పటికైనే వాస్తవానికి నేను మూడోసారి అధికారంలో ఉండేవాణ్ణి, కానీ 2020లో ఎన్నికల్లో రిగ్గింగ్, మోసాలు జరిగాయి'' అన్నారు. ఆనాడు జరిగిన ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ట్రంప్ ఓటమి చెందారు. ''ఐతే ఇప్పుడే నేను మూడోసారి పదవీ బాధ్యతలు చేపట్టే విషయం గురించి మాట్లాడతలచలేదు, ఎందుకంటే మనకు ఇంకా చాలా సమయం ఉంది'' అని ట్రంప్ అన్నారు. 1951లో అమెరికా రాజ్యాంగానికి 22వ సవరణను చేర్చారు. సవరణ ప్రకారం అమెరికాలో ఎవరైనా రెండుసార్లు మాత్రమే అధ్యక్ష బాధ్యతలు నిర్వహించాలి. సదరువ్యక్తి మూడోసారి అధ్యక్షబాధ్యతలు చేపట్టేందుకు అర్హుడు కాదు. ఈ సవరణకు ముందు ఫ్రాంక్లిన్ డి.రూజ్‌వెల్ట్ నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1932లో మొదటిసారి ఆయన అధ్యక్షుడయ్యారు. రెండోసారి 1940లో, మూడోసారి 1944లో అధ్యక్షుడుగా గెలిచారు. 1945లో అధ్యక్ష హోదాలోనే మరణించారు. ఆ తర్వాత ఈ సవరణ తీసుకువచ్చారు. కాగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలను డెమొక్రటిక్‌పార్టీ తరపు ప్రజాప్రతినిధి, ట్రంప్‌ను అభిశంసన చేసేందుకు న్యాయవాదిగా వ్యవహరించిన డేనియల్ గోల్డ్‌మెన్ తీవ్రంగా ఖండించారు. ఈ విధంగా మాట్లాడటంద్వారా ట్రంప్ మరోసారి ప్రజాస్వామ్యాన్ని నాశనంచేసి ప్రభుత్వాధికారాన్ని కైవసం చేసుకునేందుకు చాలా స్పష్టమైన కృషి చేస్తున్నారని తెలుస్తోందన గోల్డ్‌మెన్ అన్నారు. దేశ చట్టసభలో సభ్యులుగా ఉన్న రిపబ్లికన్లకు రాజ్యాంగంపై విశ్వాసం ఉంటే వారు ట్రంప్ మాటలను అధికారికంగా ప్రతిఘటించాలని సవాలు చేశారు.

## మావోయిస్టు హతం

(మొదటి పేజీ తరువాయి)

అలియాస్ సరస్వతిగా పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలంలో మృతదేహంతో పాటు పేలుడు పదార్థాలు, ల్యాప్‌టాప్, నక్సల్ సాహిత్యం, ఇన్సాస్ రైఫిల్‌తో సహ ఇతర వస్తువులు లభ్యమయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలను దంతెవాడ జిల్లా ఎస్‌పి గౌరవ్ రాయ్ వెల్లడించారు. జనగామ జిల్లా కడవెండి గ్రామానికి చెందిన రేణుక 35 సం. క్రితం నిషేదిక మావోయిస్టు పార్టీకి ఆకర్షితురాలై అడవి బాట పట్టారు. ఎల్ఎల్‌బి తిరుపతిలో చదివిన ఆమె న్యాయవాద వృత్తిని చేస్తూ మరో ప్రక్క మహిళా సంఘాల్లో చురుకుగా పనిచేసేవారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలిపిరి దాడి అనంతరం రేణుక అలియాస్ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లారు. పార్టీలోనే ఉంటూ ఆమె ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఆయన ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు అగ్రనేత శాఖమూరి అప్పారావు సహచరినిగా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలుగా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. 35 ఏళ్ల క్రితం పార్టీలోకి వెళ్లిన రేణుక తండ్రి సోమయ్య వృత్తిరిత్యా ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేశారు. రేణుకకు ఇద్దరు సోదరులున్నారు. వారిలో ఒకరు గుమ్మడివెల్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఓ స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్‌గా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మరో సోదరుడు గుమ్మడివెల్లి వెంకట కిషోర్ ప్రసాద్ అలియాస్ పూసండి ప్రస్తుతం దేశ రాజధానిఢిల్లీలో బిబిసిలో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్లు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసి అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయినట్లు తెలుస్తోంది.
**ఆ గ్రామం అంటేనే వణుకు:** మృతురాలు రేణుక స్వస్థలం కడవెండి గ్రామం అంటేనే భయం ఉన్నట్లుగా తెలుస్తోంది. రాజకార్లకు సైతం ఆ గ్రామం గుండెల్లో వణుగు పుట్టించిన గ్రామంగా పేరుంది. ఆ గ్రామానికి విప్లవాల ఖిల్లా అనిపేరు. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రేణుక తల్లిదండ్రులు గ్రామాని విడిచి పెట్టి హైదరాబాద్‌లోని నాగారంలో ఉన్నట్లు సమాచారం. ఆమె మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి ఛత్తీసఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ వెళుతున్నట్లు తెలుస్తోంది. ఆదర్శభావాలు గల కుటుంబంగా పేరుంది. రేణుక మేనమామ రవి సైతం అజ్ఞాతంలో ఉన్నట్లు తెలుస్తోంది.
**45 లక్షలరివార్డు :** రేణుక తలపై రూ.45 లక్షల రివార్డు ఉంది. ఆమె ఛత్తీస్‌ఘడ్ కేంద్రంగా స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కార్యకలాపాలు కొనసాగిస్తూ ఈమెపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డును ప్రకటించాయి.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com